గా అత్యధికంగా కొని చదవబడుతున్న ఏకైక తెలుగు మాస

ఏప్రిల్ '84 రు. 4





kiron/apco/84ul

ఉతుకులో ఎంతో జాగ్రత్త
అది సన్‌లైట్ సున్నితమైన తీరు





శుద్ధమైన సన్‌లైట్ మీ బట్టల్ని ఎంతో
సున్నితమైన తీరులో ఉతుకుతుంది అది కూడా
మీ చేతులకు హాని కల్గించకుండా సన్‌లైట్‌తో
మీ తెల్ల బట్టలూ రంగు బట్టలూ మరింత
కాంతివంతంగా మీరు గర్వించేలా తయారౌతాయి

బట్టలెంతో సురక్షితం,
అది సన్‌లైట్ ఉతుకులోని అద్భుతం

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

LINTAS SUN 7 1811 TL

స్థాపకుడు
వి వి.రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్
లీలావతి రాఘవయ్య

సంపుటి 22 ఏప్రిల్ 84 సంచిక 3

ఇదీ వరస...

ఈ నెల నవలానుబంధం

హోరు

డా॥ తల్లావఝ్ఝల పతంజలిశాస్త్రి

జ్యోతి పి.బి.నెం. 1824, హైదరాబాద్-20 ఫోన్ 61180

మీ పిల్లలకు విజ్ఞానం కలగాలంటే - చదివించండి...
చిల్డ్రన్స్ నాలెడ్జ్ బ్యాంక్ Vol. I, & II


బాలలు ఆలోచించనారంభించినప్పుడే వారిలో కుతూహలం పెరిగి తమ చుట్టూ ఉన్న సుందర ప్రపంచం గురించి "ఎందుకు ? ఏమిటి ? ఎలా ?" అన్న ప్రశ్నలు వారి మెదడును దొలిచివేస్తాయి. ఆ సమయంలో వారికి సమాధానం లభిస్తే వారికి ఉత్తేజం కలుగుతుంది. వారి మెదడు మరింత చురుకవుతుంది. దాంతో పిల్లలకు మానసికవికాసం కలుగుతుంది. ఆ మనోవికాసాన్ని కలిగించేదే—

చిల్డ్రన్స్ నాలెడ్జ్ బ్యాంక్ Vol. I & II

ఒక్కొక్కభాగంలో సుమారు 200 ప్రశ్నలు ఉన్నాయి. ఈ క్రింది భాషలలో కూడా లభ్యము—

ఇంగ్లీషు, హిందీ లలో Vol. I, II, III. IV

Price same



Big size
232 pages each
Price Rs. 20/- ea
Postage
4/-

ఉదాహరణకు కొన్ని ప్రశ్నల

• దెయ్యాలు నిజంగా ఉన్నాయా? • స్త్రీలకు గ
ఎందుకు ఉండదు? • కుక్కలకు పిచ్చి ఎందు
పడుతుంది? • అమెరికాకు ఆ పేరు ఎలా వచ్చి
ఊబి అంటే ఏమిటి? • హీలియం గ్యాస్ ఏమిటి
వైరస్ అంటె ఏమిటి? • యురేనియం ఏమిటి?
మనకు జ్వరం ఎందుకు వస్తుంది? • భూమి వం
ఎంత? • గాలికి బరువు ఉందా? • భూకంపనకు
కారణమేమిటి? • మృతసాగరం అంటే ఏమిటి?
విశ్వము ఎలా ఆవిర్భవించింది? • సూర్యునిలో
మచ్చలు ఏమిటి? • సూర్యునికి అంతం ఉందా?
ఇతర గ్రహాలమీద జీవరాశులు ఉన్నాయా? • వి
ద్యుత్తుని ఎలా కనుగొన్నారు? • రాకెట్‌ను ఎలా క
పెట్టారు? • టెలివిజన్ ఎలా పనిచేస్తుంది?

• అగ్ని అంటే ఏమిటి? • రేడియంను ఎలా కని
పెట్టారు? • చేపలు నీటిలో ఎలా శ్వాస పీలుస్తా
• సముద్రపు లోతును కొలవటం ఎలా? • పగటి
నక్షత్రాలు ఎందుకు కనపడవు? • నల్లపిల్లి అపశ
నమా? • వజ్రం అంటే ఏమిటి? • మనకు ఆక
ఎందుకు కలుగుతుంది? • కవలలు ఎలా పుడతా
• గ్రహాలన్నిటికీ ఉపగ్రహాలున్నాయా? • చదరం
ఆట భారతదేశంలోనే మొదలయిందా?

• గ్లేసియర్స్ అంటే ఏమిటి ? • అగ్ని పర్వతాలు ఎలా ఏర్పడుతాయి ?



From the makers of Rapidex English Speaking Course

భారతదేశంలోని పెద్ద బుక్ స్టాల్స్‌లోను, ఎ.హెచ్. వీలర్స్, హిగిన్‌బాదమ్స్, రైల్వే బుక్‌స్టాల్స్‌లోను దొరుకుతుంది. లేక వి.పి.పి. కొరకు రాయండి—

PUSTAK MAHAL
Khari Baoli, Delhi-110006
* 10-B, Netaji Subhash Marg, New Delhi-110002

Postage FREE on any 2 B

ఉగాది కానుక

ఉగాది సందర్భంగా పాఠకులకి, రచయితలకి, ఆర్టిస్టులకి, ప్రకటనదార్లకి, ఏజెంట్లకి, మా శుభాకాంక్షలు.. ఆంధ్ర, ఇతర రాష్ట్రాల్లోను విదేశాల్లోనూ వున్న మన తెలుగు వారందరికీ మా శుభాభినందనలు!...

ఉగాది కానుకగా పాఠకులు ఎన్నో ఉత్తరాలు వ్రాసి, ఎదురు చూసిన శ్రీ యండమూరి వీరేంద్రనాథ్ సీరియల్ రచన "రాక్షసుడు" ని పరిచయం చేస్తున్నాము. ఈ ఉగాదినుంచి పాఠకులకి సరికొత్తదనాన్ని ఇవ్వాలని జ్యోతి నిర్ణయించింది... ఆ ఉత్సాహంలోనే నూతనాంశాలని రూపొందిస్తున్నాము. అతి త్వరలోనే శ్రీ ఆరుద్ర పదబంధ ప్రహేళిక వచ్చేస్తోంది... గత సంచికనుంచీ ఉత్తరాల రూపంలో కథాగుచ్ఛం 'ఉత్తరాలు' కథలు ఆరంభించాము.

పాఠకలోకానికి మరో శుభవార్త అందించబోతున్నాము. వచ్చే సంచికలో శుభవార్తకోసం చూడండి మరి!...

మేము వెలువరించబోయే పక్షపత్రికకి స్వాగతం చెబుతూ వచ్చిన వందలాది పాఠకమిత్రుల ఉత్తరాలకి కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాం. పక్షపత్రిక ప్రకాశిక ముస్తాబులో వుంది...

నవరస నాట్యసీమలో భరతనాట్య గగన కుసుమం 'బాలసరస్వతి' రాలిపోవడం... భౌతికంగానే జరిగింది.. భారతసంస్కృతి హృదయంలో బాలసరస్వతి నిరంతరం నాట్యం చేస్తునే వుంటారు. ఆ నాట్యరాణికి జ్యోతి నమస్సుమాంజలి సమర్పిస్తోంది.


బాలల మనోవికాసానికి పనిగట్టుకు బతికిన ఔదార్యపురుషులు-పుణ్యపురుషుల్లాగే వేరుగా వుంటారు. వారే "అన్నయ్య" న్యాపతి రాఘవరావు గారు. పసి(డి) మనసుల కోసం నిరవధి కృషిచేసి పిల్లల తోటలోంచి ఆడుతూ పాడుతూ అలుపూ సొలుపూ తెలీకుండా ఎక్కడికో వెళ్ళిపోయారు! పసివాళ్ళ మనసు ఎదిగి పెరిగేలా పాటకట్టి, పద్యం అల్లి, కథచెప్పి, తీర్చిదిద్ది తట్టిపిలిచి పంక్తికి చేర్చిన ఆయన మహాభినిష్క్రమణం ఎంతబాధాకరం! జ్యోతి అంజలి ఘటిస్తోంది.

డా. [illegible]




లైఫ్‌బాయ్ ఎక్కడో ఆరోగ్యం అక్కడ

రోజంతా పని చేసిచేసి
అలసిపోయినప్పుడు
బాగా ఆటలాడినప్పుడు
లైఫ్‌బాయ్‌తో
స్నానాన్ని మించినది
లేదు మీ అలసట
పోగొట్టి మీకు మళ్లీ
శుభ్రంగా ఆరోగ్యంగా
ఉన్న అనుభూతినిస్తుంది
లైఫ్‌బాయ్





లైఫ్‌బాయ్ మురికిలోని క్రిములను వదలగొడుతుంది



ఉత్తరాలు

ప్రణయ వీచికలు సీరియల్ ప్రేమకు కులాలు మతాలు అంతస్థులు అఖ్ఖరలేదని తెలియచేసేదిగా వుంది.

హ్యూమరాలజీలో ఎర్రంశెట్టిశాయిగారు ఆర్ టి సి వారి ప్రజాసేవను నగ్నంగా నడిబజారులో నిలబెట్టారు నవ్విస్తూనే చురకలంటించే కళ శాయిగారికి తల్సినంత మరెవరికీ తెలియదని ఈ హ్యూమరాలజీ చదువుతోనే తెలుస్తూంది. వుద్యోగం కథలో భైరవయ్యగారు నిరుద్యోగులకు చాలా చక్కటి మార్గాన్ని సూచించారు. మాస్టార్లు కేవలం క్లాసుల్లో పాఠాలు చెప్పటమే కాకుండ ఇలా తమ విద్యార్థులకు ప్రోత్సాహమిచ్చి చక్కని సలహాలు ఇవ్వాలని సూచించడం చాలా గొప్పగా వుంది. రెయిన్‌బో ఖమ్మం

గత సంచికలో 'మీవూరుపోవద్దు' కథ అద్భుతంగా వుంది, రచయితకి ధన్యవాదాలు. నూతన శీర్షికారూపంలో కథామాలిక 'ఉత్తరాలకథ' ఉత్తమంగా వుంది... చక్కనిశైలితో ప్రెజంటేషన్ చాలా బాగున్నది రచయిత్రి పెమ్మరాజు సంధ్యారాణిగారికి అభినందనలు అందజెయ్యండి. వచ్చే సంచిక కోసం ఎదురు చూస్తున్నాను హ్యూమరాలజీ, పాలిటిక్స్ చాలా బాగున్నాయి.

ఆర్.మనోహర్,ఆర్.లలిత.విశాఖపట్నం.

జ్యోతి ఏప్రిల్ సంచిక చూసి మా సంతోషాన్ని మీకు తెలియచేస్తున్నాను. శ్రీ యండమూరి సీరియల్ వస్తోందనీ వచ్చే సంచికనుంచీ అనగానే ఎంతో ఆనందం కలిగింది మా కందరికీ. ఆయన నూతన రచనకి ఇదే మా అందరి స్వాగతం

ఎదురు చూసినదానికి ఫలితం దక్కింది. మా అభిమాన రచయిత యండమూరికీ, జ్యోతికీ స్వాగతం చెబుతూ అభినందిస్తున్నాను ఈసారి రచనలో వెరయిటీ ఏమిటో చదవాలనికుతూహలంగావున్నది.

విద్యుల్లత, సి హెచ్, మనోన్మణి, పి విద్యాధర్, సి హెచ్, కటక్.

"మార్చినెల జ్యోతి ముఖచిత్రంగా 'రాధికను' చాలాకాలానికి ముద్రించి నన్ను ముగ్ధుణ్ని చేసారు యర్రంశెట్టిశాయిగారి హ్యూమరాలజీ-14 ది బస్‌జర్నీ కథ నన్ను ఆకట్టుకొంది ఈ కథలోని అనుభవాలు ప్రతిరోజూ ప్రతీ పౌరునికి కలుగుతూనే ఉంటాయి

అయితే ఈ అనుభవాలను కథగా మలిచి యావత్ తెలుగు దేశానికి తెలియజేసిన ఘనత శాయి గారికే దక్కింది. నవలానువాదం మాతృత్వం కూడా బాగానేఉంది మా ఇంటిల్లిపాదిని ఆకట్టుకుంది రచించిన స్నేహచంద్ గారికి కృతజ్ఞతలు త్వరలో మీ (మా) జ్యోతిలో ప్రచురితం కానున్న తెలుగుప్రజల అభిమాన రచయిత యండమూరి వీరేంద్రనాథ్‌గారి 'రాక్షసుడు' సీరియల్‌కు మా శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆ సీరియల్ కోసం ఎదురు చూస్తూంటాను

శ్రీకుతి ప్రభాకరశర్మ, కాకినాడ-2.

మిసియేచర్ వాట్


నటనలోన జయసుధకు
మార్కు లెన్నొ గలవు
త్వరలోనే స్వస్తి పలికి
గైకొనునట సెలవు !

—రాజా

ముఖపత్ర సుందరి



మూలవ్యాధివల్ల వచ్చే మొలలు ఆపరేషన్ లేకుండా ముడుచుకుపోయేలా చేసేందుకు ఔషధం



ప్రెపరేషన్ హెచ్ మలాము
నిముషాల్లో దురద బాధ పోగొట్టుకోండి

(రేషన్ హెచ్‌తో నిజానిక ఆపరేషన్ లేకు దానే ఆ కొలూకు మొ లు ముడుచుకు పోతాయి మరి ఉధృతమైన సిరిలో వుంటే శ ్ర మూ వ్యాధి ముదిరి పోయిన ఎడల ఆ దె ప్రతిన్న క దరాలు తా దరగా నయమై మొలలు కురద వీటినుంచి ఆ శమన కలుగుతుంది రేషన్ హెచ్ దురుదు లేని మంటను తగ్గి దర తొరాటే ఎక్కువ దారలేకు దా విరోచనము అయే లా చేస్తు ది

ఆ కెటర్‌తో హా 50 గ్రా 30 గ్రా మరియు 15 గ్రా ట్యూబులలో అన్ని మందుల షాపులోనూ దొరుకుతు ది

R gd Us f TM C ff y M & Co L d   254 PH 62 TL

కన్స్యూమర్ కష్టాలు!!


క్రితం నెల జ్యోతి ప్రకటన చూసి అప్పుడే చాలా కష్టాలు 'కన్స్యూమర్లు' నివేదించారు.

ఇకపై మాకు చేరిన మీ సమస్యలని ఆయా విభాగానికి సంబంధించిన ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలని సంప్రదించి 'కన్స్యూమర్ కష్టాలు' తెలియ బరచడం జరుగుతుంది........

అందుచేత ఈ వేదికని విరివిగా ఉపయోగించుకోండి......

ప్రజలంటే ఓటర్లు మాత్రమే

అనే జాతీయ భ్రమని పోగొడదాం!



దాసరి నారాయణరావు
లలితాలయ మూవీ మేకర్స్
జగన్
SREE PUBS
నిర్మాతలు వల్లే సుబ్బారావు విజయశంకర్
లక్ష్మీచిత్ర శ్రీలక్ష్మీచిత్ర

పాలిట్రిక్స్

ఎన్టీఆర్ లేబర్ మినిష్టర్ని ట్రాప్‌చేసి పదవిలోనుంచి పీకి పారేయడం నాకు త్రిల్లింగ్ కలర్ పిక్చర్ చూస్తున్నట్లనిపించింది

ఆ పద్ధతే ఉపయోగించి మా ఊళ్ళో-లంచాలు తెగ తినేస్తున్న చీడపురుగులు కొందరిని ఏరిపారేయాలని నిర్ణయించుకున్నాను ఆ చీడపురుగుల లిస్టులో మా ఊరి గవర్నమెంట్ డాక్టర్‌ది మొదటి పేరు కాబట్టి వెంటనే ఓ పాకెట్ టేప్ రికార్డర్, ఓ అయిదువేల రూపాయల నోట్లకట్ట (నేను వాటిమీద ముందే సంతకాలు చేశాను) తీసుకొని ఆయనింటికి చేరుకొన్నాను

విజిటర్స్ రూమ్‌లో అప్పటికే నలుగురు కూర్చుని ఉన్నారు నాపేరు పిలవగానే జేబులోని టేప్‌రికార్డర్ ఆన్‌చేసి లోపలికెళ్ళాను "నమస్కారమండీ! మా ఆవిడకు ఫలానా జబ్బుకి ఆపరేషన్ చేయాలని అన్నారండి! తమరు ఇలాంటి ఆపరేషన్లు అద్భుతంగా చేస్తారని తెలిసింది కనుక ఈ ఐదు వేలూ తీసుకొని..." అంటూ నోట్లకట్ట ఆయన ముందుంచాను

డాక్టర్ తనచేతిలోని బాల్‌పెన్‌తో ఆ నోట్లకట్టలు మళ్ళీ నాదగ్గరకు తోసేశాడు "పిచ్చివాడా! ఎంత తప్పు పని చేస్తున్నావ్! మానవసేవయే మాధవసేవ అని మన పెద్దలు నుడివిన మాట మరచితివా! వైద్యో నారాయణోహరి, అన్న లోకోక్తిని కూడా మరచితివా! రోగ పీడితులయిన ప్రజలను బాధా విముక్తులుగావించుటలోయున్న ఆనందము ఈ తుచ్ఛమయిన, క్షణికమయిన- పాడు డబ్బు ఇస్తుందా? వెళ్ళు నాయినా! ఆ డబ్బు తీసికెళ్ళి లోకకల్యాణార్థము ఖర్చు చేయుము నేను అందరికీ ఉచితముగా సేవ జేయుటయే పరమార్థముగా భావించు చున్నవాడను! మీ ఆవిడకు తప్పక ఆపరేషన్ చేసెదను నాయనా తోడ్కొని రమ్ము హాస్పిటల్‌కు" నేను జేసేదిలేక డబ్బుకట్ట తీసుకొని బయటికొచ్చాను

ఆడాక్టరుకి నేనే ఎన్నోసార్లు మా బంధువులకు ఆపరేషన్లు చేయడానికి గాను లంచం ఇవ్వక తప్పలేదు. మరి ఇంత హఠాత్తుగా ఎలా మారి పోయాడా అనేది అర్థం కావటంలేదు

అక్కడి నుంచీ లిస్ట్‌లో రెండో నంబర్లో ఉన్న ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజి అధికారి ఇంటికి చేరుకొని, జేబులోని టేప్‌రికార్డర్ ఆన్ చేశాను

"మావాడి పేరు చాలా అడుగునపడి ఉందండీ! దాన్ని అర్జంటుగా పైకితెస్తే బాంక్‌లో ఉద్యోగం వస్తుంది అందుకు ప్రతిఫలంగా ఈ అయిదువేలు..."

అతను నా మాట పూర్తి కానీయలేదు

"శివశివా! ఎంతటిమాట అంటివి! లంచ గొండితనము మహాపాతకమను మాట నీకు తెలియదా? కేవలం న్యాయ రక్షణ కొరకే ప్రభుత్వమునన్నీ పదవినందుంచిన దన్న విషయము నేనెట్లు మరువగలను? అయిదువేల రూపాయలు ఈ క్షణమున వచ్చును మరొక్క క్షణమున పోవును కాని 'కీర్తి' అట్లు కాదుగదా! కలకాలము నిలచియుండును! దయచేసి ఇంకొక్క క్షణముకూడా ఆ పాపపు డబ్బు నాముందు చకుము! తీసుకొని వెళిపొమ్ము"

అంటూ కళ్లు మూసుకుని శివనామం జపించసాగాడు ఆ నోట్లకట్ట జేబులో ఉంచుకుని బయటికొచ్చాడు నాకు మతి పోయినట్లయింది ఈ అధికారే అనేక మంది దగ్గర లంచాలు తీసుకుని, ఎన్నో అవకతవకలుచేసి అనేకసార్లు సస్పెండ్ కూడా అయాడు అలాంటి లంచగొండి ఇంత హఠాత్తుగా లంచద్వేషి అయిపోయాడా!

ఎటూ తోచక తిన్నగా ఇరానీ హోటల్కెళ్ళి టీ' ఆర్డర్ చేశాను లిస్ట్‌లో తరువాతి నంబర్లలో ఉన్న ఇతర డిపార్ట్‌మెంట్ అధికారుల దగ్గరకు వెళ్ళాలనిపించటంలేదిప్పుడు

"హలో" అంటూ వచ్చాడు మా ఫ్రెండ్!

"ఏమిటలా ఉన్నావ్?"

నేను టేప్‌రికార్డర్, నోట్లకట్టల కథ చెప్పాను

వాడు పగలబడి నవ్వాడు

"పిచ్చివాడా! ఎవరో కొత్త బిచ్చగాళ్ళు తప్పితే డైరెక్ట్‌గా లంచాలు ఎవరూ తీసుకోరు! అంతా "త్రూ ప్రాపర్ చానెల్" జరుగుతుంది! మన డాక్టర్‌కి లంచం ఇవ్వాలంటే ఫలానా మెడికల్ షాపులో మందులమ్మే వాడిని పట్టుకుని లంచం వాడికే అందజేయాలి! మన ఊరి ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజి అధికారిని పట్టుకోవాలంటే ఫలానా బార్ అండ్ రెస్టారెంట్‌లో పన్జేసే బేరర్‌ని పట్టుకుని లంచం ఇవ్వాలి! పోలీస్ ఇన్‌స్పెక్టర్‌తో పని జరగాలంటే ఊరి మధ్యలో ఉన్న కల్లు కాంపౌండ్ ఓనర్ బామ్మర్దికి నోట్ల కట్ట ఇచ్చేయాలి-ఇలా... ఒక్కొక్కరికీ ఒక్కొక్క..."

"ఆగాగు-" అన్నాను హడావుడిగా.

"ఏమిటి?"

"మరి మన లేబర్ మినిష్టర్ సంగతేమిటి?"


"నేనూ అదే చెప్తున్నాను స్వామీ! ట్రాన్స్‌పోర్ట్ మినిష్టరుమీదా హెల్త్ మినిస్టర్ మీదా, ఎడ్మినిస్ట్రేషన్ మినిష్టరు మీద కూడా లంచాలు తింటున్నారన్న అభియోగాలున్నాయి ! కానీ లేబర్ మినిస్టర్ ఒక్కరే ఎలాదొరికినట్లు'" ప్రశ్నించాడు.

ఓ క్షణం ఆలోచించేసరికే నాకు హఠాత్తుగా జ్ఞానోదయమయింది సమాధానం తెలిసిపోయింది ఇప్పుడిలాంటి టేప్ రికార్డర్ పద్ధతులు అవుట్ డేటెడ్!

అరణ్యఘోష్

సెనగపిండి వాడినా, పసుపు వంటికి రాసినా
శరీరం తెల్లబడేనా—ఏమంటావు ఓ మనసా!

పసిమి ఛాయ ఎందులో వుంది? సెనగపిండి, నిమ్మరసం-గ్లిసరీన్, పసుపు, పాల మీగడ, దోసరసం.... ఈ పారంపరిక చిట్కాలు మహాయిస్తే చర్మానికి కాస్త నిగారింపు ఇస్తాయి అంతే. కాని వంటి ఛాయని నిజంగా తెల్లబరుస్తాయా?



LINTAS FALOV 30 1822 TL

మీ చర్మం రంగును నిర్ణయించేది ఏమిటి?

మీ చర్మం లోపల మెలానిన్ అనే నల్లని రంగు పదార్థం వుంది ఇది చర్మంతో ఎంత ఎక్కువగా వ్యాపిస్తే మనుషులు అంత నల్లగా కనబడతారు మీ చర్మం రంగు మీద ప్రభావం చూపే బయటి కారణాలు కూడా ఉన్నాయి ఎండలో మీరు బయటికి వెళ్లినప్పుడు సూర్యరశ్మిలోని అల్ట్రా వయొలెట్ కిరణాలు మిమ్మల్ని మరింత నల్లబరుస్తాయి

వంటి చాయను పెంచడానికి సరియైన పద్ధతి ఏదైనా ఉందా?

ఉంది మొట్ట మొదటిసారిగా సాధించిన ఓ వైజ్ఞానిక విజయం ఫెయిర్ అండ్ లవ్లీ—నల్ల చర్మాన్ని తెల్లపరిచే క్రీమ్ ఇది మీ చర్మం నల్లబడటాన్ని అరికట్టి తిరిగి ఎర్రగా రంగు తేలేలా చేస్తుంది

ఫెయిర్ అండ్ లవ్లీ ఎలా పనిచేస్తుంది?

లోపలా బయటా 2 విధాలుగా

చర్మం లోపల ఫెయిర్ అండ్ లవ్లీ క్రీము చర్మం అడుగున మృదువుగా సురక్షితంగా పనిచేసి నల్లబడుతున్న చర్మం తిరిగి రంగు తేలేలాగ చేస్తుంది


చర్మం బయట ఫెయిర్ అండ్ లవ్లీలో గల 'సూర్యరశ్మిని వడబోసే ప్రత్యేక పదార్థాలు అల్ట్రావయొలెట్ కిరణాలు మీ చర్మాన్ని నల్లబరచకుండా అడ్డగిస్తాయి అయినప్పటికీ సూర్యరశ్మిలోని ఆరోగ్యమంతటినీ మీరు పూర్తిగా పొందగలుగుతారు

రంగు తేలడానికి కేవలం 6 వారాలు!

ఫెయిర్ అండ్ లవ్లీని ఆరు వారాలపాటు క్రమం తప్పకుండా రోజుకు రెండుసార్లు రాసుకోండి మొదట చర్మమీద కాస్త జిమజిమలాడవచ్చు ఫెయిర్ అండ్ లవ్లీ పనిచేస్తున్నదనడానికి అది నిదర్శనం ఆరు వారాల్లో ఖచ్చితమైన భేదా మీకు కన్పిస్తుంది ఇతర్లకీ కన్పిస్తుంది క్రమం తప్పకుండా వాడుతూ ఉండండి ఫెయిర్ అండ్ లవ్లీ శరీర చాయతో అలాగే వుంటారు

ఫెయిర్ అండ్ లవ్లీ గురించి మీరు మరిన్ని వివరాలు తెలుసుకోవాలనుకుంటే ఈ చిరునామాకు వ్రాయండి

FAIR & LOVELY ADVISER
P O BOX 758 BOMBAY 400 021



ఫెయిర్ అండ్ లవ్లీ
నల్ల చర్మాన్ని ఎర్రపరిచే క్రీమ్

ఇది సహజంగా, మృదువుగా మీ వంటి చాయను పెంపొందిస్తుంది

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

ఉత్తరాల్లు

పెమ్మరాజు సంధ్యారాణి

(కథా మాలిక-2)

శ్రీవారికి–   రాజమండ్రి

నేనక్కడలేను కదాని ఎటుబడితేఅటు తిరిగి ఏ అర్ధరాత్రో అపరాత్రో ఇంటికి చేరుకోకండి నేను పురిటి కోసమని ఇక్కడికి వచ్చినా నా దిగులంతా మీ కోసమే!

మావదినా పురిటికి పుట్టి టికి వెళ్ళింది
అలాని మా అన్నయ్య బలాదూర్ తిరగడంలేదు బుద్ధిగా కూర్చుని కథలు రాసుకొంటున్నాడు దానివల్ల పేరుకుపేరు వస్తుంది, డబ్బూ వస్తుంది కాబట్టి మీరు కాలాన్ని వృధాచేయక కథలు రాయడం మొదలు పెట్టండి ఒక్క కథయినా మీది ప్రచురణార్హతని పొందితేనే నేను మళ్ళీ అక్కడికి వచ్చేది గుర్తుంచుకోండి.

మీ శ్రీమతి

శ్రీమతిగారూ-   విజయవాడ

మీకోరిక నెరవేరింది. మనకి అబ్బాయి పుట్టాడన్న తియ్యటివార్త ను నువ్వు రాస్తే, నామొదటికథ ప్రచురించబడిందనే తియ్యటివార్త నేను రాస్తున్నాను కథని కూడా పంపుతున్నాను మరి నువ్వెప్పుడు బయలుదేరి వస్తున్నావు? నీజాబుకోసం ఆత్రంగా ఎదురు చూస్తుంటాను.

నీ రఘు

శ్రీవారికి　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　రాజమండ్రి


మీరు రాసిన కథ ప్రచురణార్హతని పొంద ప్రచురింప బడినందుకు సంతోషం కానీ ఆకథ ఇతి వృత్తమే నన్ను బాధ పెట్టింది. వేశ్యల గురించి అన్ని విషయాలు మీకెలా తెలుసు? నాకు భయంగావుంది. మీరు రోజు ఎన్నింటికి ఇంటికి వస్తున్నారు? పైగా కథలో 'నేను' అంటూ ఫస్టుపర్సన్‌లో రాసుకున్నారు అలా రాయడానికి సిగ్గనిపించలేదూ? మా అన్నయ్య ఎన్నో కథలు రాసాడు కానీ ఇలాంటి కథల్ని వాడెప్పుడు రాయలేదు. మీలో మళ్ళీ మంచి మార్పు వచ్చిందని తెలిసినప్పుడే నే నక్కడికి వస్తాను అంత వరకూ రాను.

రాధ


శ్రీమతిగారూ-　　　　　　　　　　　　　　　　　　　　　　　　　　విజయవాడ

ఆఖర్న 'మీశ్రీమతి' అనకుండా 'రాధ'- అని రాయడంలోనే నీకెంత కోపం వచ్చిందో నాకు అర్ధమైపోయింది. గట్టిగా వుత్తరం రాయడమే చేతగాని నేను ఇంత త్వరలో ప్రచురణార్హమైన కథని ఎలా రాయగలననుకున్నావ్? నీ కోరిక, ప్రతిజ్ఞ మీ అన్నయ్యకి రాసి శరణు వేడాను ఆయన ఓ కథని రాసి నా పేరున పంపారు అదే నీకు పంపినకథ. కాబట్టి అది ఎవరి అనుభవమో నువ్వే వూహించుకో నువ్వు వెంటనే బయల్దేరి రాకపోతే నీ అనుమానం నిజమే అవుతుంది అర్ధమైందా?

మీ శ్రీవారు.



వైశ్యాబ్యాంక్ ఛైర్మెన్
శ్రీ రమేష్ గెల్లి



ఇప్పటివరకు వైశ్యాబ్యాంక్ జనరల్ మేనేజర్‌గా వ్యవహరిస్తున్న శ్రీ రమేష్ గెల్లి ఇటీవలే వైశ్యాబ్యాంక్ ఛైర్మెన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా నూతన పదవి నలంకరించారు. వైశ్యా బ్యాంక్‌లో తమ ప్రవేశానికి ముందు శ్రీ రమేష్ 6 సంవత్సరాలపాటు ఎ. పి. ఎస్. ఎఫ్. సి. జనరల్ మేనేజర్‌గా పని చేశారు; రెండు సంవత్సరాలు 'ఎడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి మెంబర్ ఆఫ్ ఫేకల్టీ' గా వున్నారు. 1971 లో 'ఫోర్డ్ ఫిలిపిన్స్ ఇన్ కార్పొరేషన్, ఫిలిపిన్స్‌లో కన్సల్టెంట్'గా వున్నారు. దేశంలో వివిధ అసోసియేషన్లకు, సొసైటీలకు సభ్యుడుగా వున్నారు. ఇవిగాక ఇంకా...

19 9- 9 సం॥లో ఫిలిపిన్స్ 'ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్' 'అత్యుత్తమ సభ్యుని'గా గుర్తింపబడ్డారు. 1977 రోటరీ 'స్టూడెంట్ ఎక్స్చేంజి'కి ఎన్నుకొనబడి అమెరికా పర్యటించారు. 19 6-78 ఎ.ఐ.ఎమ్. ఇండియన్ అలుమ్ని అసోసియేషన్‌కి ప్రారంభ అధ్యక్షుడిగా వ్యవహరించారు. 1979లో రెండవ ఎ.ఐ.ఎమ్. 'అలుమ్ని ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్'కి 'మనీలా లో' పాల్గొన్నారు 1971-72లో 'ఫిలిపైన్స్'లో 'ఏషియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్' వారి ఓవర్‌సీస్ స్టూడెంట్ అసోసియేషన్' చైర్మెన్‌గా వున్నారు.

1979లో ఇండియాకీ ఇతర ఆశియా దేశాలకీ మధ్య సాంకేతిక వ్యవహారాల పరిశీలనకై ఎ.పి.ఎస్.ఎఫ్.సి. వారిచే ఆశియా తూర్పుదేశాల పర్యటన చేసివచ్చారు.

19 5 నవంబర్ 16న జన్మించిన శ్రీ రమేష్ 38 సం॥ వయసుకే ఉన్నత పదవి చేపట్టారు. భారతీయ బ్యాంకింగ్ సంస్థలలో ఇప్పటివరకు చైర్మెన్‌గా ఇంత చిన్న వయసులో పదవికి వచ్చింది వీరే!

యండమూరి వీరేంద్రనాథ్

పాఠక హృదయాలకి

పరిచయం చేస్తున్న

రాక్షసుడు

సీరియల్


అతను......

ప్రేమ, ఆప్యాయతలపై అంతస్తు నుంచీ పడ్డ-చెత్తకుండీలో నెత్తుటి బొట్లు...

రాక్షస నాగరిక జీవన యంత్రానికి ఇంధనం...

అతనే......

ఇక తరువాయి పేజీ నుంచీ నెలనెలా మిమ్మల్ని కలుస్తాడు..



యండమూరి వీరేంద్రనాథ్

రాక్షసుడు

అతడి కళ్ళలో ఒక శక్తి వుంది! ప్రపంచంలో మరే కళ్ళకి లేని శక్తి అది! కేవలం అతడికి మాత్రమే వుంది. అది మెస్మరిజమూ కాదు హిప్నాటిజమూ కాదు. కేవలం సాధన ద్వారా వచ్చిన శక్తి అది. సాధనంటే మళ్ళీ యోగమూ ధ్యానమూ కావు. కష్టాలూ- చుట్టూ వుండే రాక్షస మనస్తత్వాలూ- మోసం చేసిన మిత్రులూ, ఆఖరి క్షణంలో ఆదుకున్న శత్రువులూ, వాళ్ళవల్ల అంగుళం దూరం వరకూ వచ్చి వెళ్ళిపోయిన అపాయాలూ- పస్తులున్న రోజులూ, నిద్రలేని రాత్రులూ అన్నీ కలిసి అతడికి ఆ శక్తినిచ్చాయి

ఒక్క నిముషం మాట్లాడితే చాలు అవతలి వ్యక్తి బలహీనతని పట్టుకుంటాయి ఆ కళ్ళు. అదే వాటికున్న శక్తి.

డబ్బు-స్త్రీ-దైవశక్తి- కీర్తి కండూతి- జూదం......ప్రతీ మనిషికీ ఎక్కడో ఏ మూలో ఒక బలహీనత వుంటుంది. దాన్ని సరిగ్గా పట్టుకుంటాయి ఆ కళ్ళు.


CHANDRA

ఆ తరువాత అతడు వాళ్ళకి కావల్సింది వాళ్ళకిచ్చి, తనకి కావల్సింది తను తీసుకుంటాడు అతడిలో గొప్పతనం ఏమిటంటే అతడు ఆ బలహీనతని గుర్తించి నట్టు చులకనగా మాట్లాడడు ఆ మాటకొస్తే పెద్ద తెలివైనవాడిలాగా కూడా కనపడడు. చాలా మామూలుగా వుంటాడు

అతడిలో ఇంకో గుణం కూడా వుంది అతడు నవ్వడు. అవును అతడు నవ్వడు. అతడి జీవితంలో ఇంత వరకూ ఎప్పుడూ ఒక్కసారి కూడా నవ్వలేదు

అతడి కోర్కె ఒకటే. ఇంకా ఇంకా సంపాదించాలి! అంతే

అయితే అతడి ఆశయం సంపాదించటం కాదు వేరే ఇంకొకటి ఆ 'ఇంకొకటి' తీరాలంటే సంపాదించాలి దాంతో ఒక వ్యక్తిని పట్టుకోవాలి

ఆ వ్యక్తి ఎవరో తెలీదు అయినా ప్రపంచాన్ని భూతద్దంతో వెతికైనా సరే ఆ వ్యక్తిని పట్టుకోవాలి.


పట్టుకొని చంపాలి.

ప్రారంభం : అర్ధరాత్రి స్వేచ్ఛగా అరుస్తున్న కీచురాయి పక్కనే వచ్చి పడిన 'దబ్బు' మన్న శబ్దానికి భయంతో ముణగదీసుకుని ఆ చెత్తకుండీలో మరింత మూలకి నక్కింది.

ఆ కుండీ పక్కనే రెండంతస్థుల భవనంలో అయిదు నిముషాల క్రితం ఒక నలభై ఏళ్ళావిడ చిరాగ్గా అటూ ఇటూ పచార్లుచేస్తూంది ఆ గదిలోనే పక్కమీద ఒక స్త్రీ మెలికలు తిరుగుతోంది పచార్లు చేస్తున్న స్త్రీ విసుగ్గా, "ష్...గొడవ చెయ్యకు" అంటోంది ఇదేమీ పట్టనట్టు ఒక రిటైర్డు నర్సు ఆ స్త్రీ కడుపు వత్తుతూంది.

ఆ నలభై ఏళ్ళావిడ దానికి వార్డెను "ఇవంతా ఎందుకు తెచ్చి నెత్తిన పెట్టుకున్నానా భగవంతుడా" అని ఆవిడ బాధపడని రోజులేదు. విషయం తెలిసిన రోజే బైటకి పంపించేసి వుంటే ఇంత గొడవ లేకపోయి వుండును. అనవసరంగా గొడవ వస్తుందేమో, అందులోనూ వర్కింగ్ వుమెన్స్ హాస్టల్‌లో ఇలా జరిగింది అని తెలుస్తే పేపర్లు తమని రచ్చకీడుస్తాయేమో అని భయపడింది తనే అబార్షన్‌కి ఏర్పాటు చేసింది అక్కణ్ణుంచీ ఆ సమస్య ఆమె చేతులకి చుట్టుకుపోయింది నాటుమందుల్తో చేయించిన ఆ అబార్షన్ ఫెయిల్ అవటంతో ప్రాణంమీదకొచ్చింది మళ్ళీ ఇంకొక సారి ఇలా చేస్తే మరణం ఖాయమని డాక్టరు హెచ్చరించాడు అప్పుడు తప్పనిసరి అయి, హాస్టల్ ఖాళీ చేయమని ఆవిడకి చెప్పింది.

కాలుజారిన కన్నెపిల్లలు గుడ్లనీరు కుక్కుకోవటం సర్వసామాన్యం కానీ ఆవిడ అలాటిదేమీ చెయ్యలేదు వార్డెన్ బలహీనత కనిపెట్టింది తిరగబడింది హాస్టల్ నుంచి బైటకంటూ వెళ్ళవలసి వస్తే తన అనుమతిలేకుండా తన అబార్షన్‌కు ప్రయత్నించి, ప్రాణాలమీదకు తెచ్చిన సంగతి నలుగురిలో వెల్లడి చేస్తానని భయ పెట్టింది. దాంతో వార్డెన్ భయపడి వుండటానికి అనుమతినిచ్చింది



దాని ఫలితమే ఇది

అందరికీ ఇది తెలుసు చెవులు కొరుక్కోవటమే తప్ప పైకి అనలేదు- చివరికి ఎదురుచూసిన రోజు వచ్చింది.

కాస్త నొప్పులు రాగానే ఆస్పత్రిలో చేర్పించి వుంటే తన బాధ్యత తీరిపోయేది కదా- ఇలా ఎందుకు చేసానా అని బాధపడుతూ పచార్లు చేస్తూంది వార్డెను

నర్సు నానా తిప్పలూ పడుతూంది.

పక్కవాళ్ళకి నిద్రాభంగం కలక్కుండా ఆ అర్ధరాత్రి ప్రసవ వేదన పడుతూంది ఆమె. కాస్త మూలుగు బైటకొచ్చినప్పుడల్లా 'నోర్మూసుకో' అని తిడుతూంది వార్డెను

"కాస్త వయసు పైబడ్డాక వచ్చిన కాన్పు కదమ్మా అంత తొందరగా అవదు" అంటూంది నర్సు

"వయసు పైబడేవరకూ పెళ్ళి చేసుకోకపోతే ఇంతే మరి" కసిగా అనుకుంది వార్డెను ఆవిడకి పెళ్ళవలేదుగానీ, ఆవిడ శరీరంలో ఏ అంగానికి స్త్రీత్వం లేక పోవటంతో ఇలాంటి ప్రమాదాలు రాలేదు

"లోపల శిశువు తిరగబడ్డట్టున్నాడు" అంది నర్సు ఆవిడకి పెళ్ళి కాలేదు గానీ రిటయిరయ్యే సమయానికి (ఉద్యోగం నుంచి సుమా) ముగ్గురు మొగుళ్ళలాటి వాళ్ళని మార్చింది

"వాడంత తొందరగా చావడ్లే. అబార్షన్ చేయిస్తేనే చావలేదు" అంది కసిగా వార్డెను అంతలో, అప్పటివరకూ ఆపుకున్న దానిని మరి ఆపుకోలేనట్టు-ఆనకట్ట

తెగినట్టు-ఒక కేక ఆవిడ నోటినుంచి కీచుగా వెలువడింది.
-పుట్టకముందే తనమీద హత్యా ప్రయత్నం చేసినవాళ్ళని చూడటం కోసం
-కడుపులోనే విషంపెట్టి చంపెయ్యటానికి ప్రయత్నం చేసినా చావని శిశువు బైటపడింది.

భూమ్మీద మొటమొదటి గాలి పీల్చుకోవటానికి ఆహ్వానం పలుకుతూ జనసమర్వ గానే ముక్కు మూసుకుని ఖంగున బేసి కడుగుతారు


కానీ అక్కడలాంటిదేమి జరగలేదు. నర్సు యాంత్రికంగా పేగు కత్తిరించి ముడి వేసింది వార్డెను 'తొందరగా-తొందరగా' అని హెచ్చరిస్తూ వుంటే, 'మాయ' కూడా బయట పడకముందే, పిండం రూపాన వున్న ఆ మాంసం ముద్దని కిటికీ లోంచి బయటకు విసిరేసింది.

అర్ధరాత్రి స్వేచ్ఛగా అరుస్తూ వున్న కీచురాయి, పక్కనే దబ్బుమని వచ్చిపడిన శబ్దానికి భయంతో ఆ చెత్త కుండీలో మరింత మూలకి నక్కింది

o o o


"సూడ్రా ఎంత సెడిగపోయిటల్లేదూ" అన్నాడు గంగులు తెరనే చూస్తూ తెరమీద శ్రీరాముడు రాక్షస సంహారం చేస్తున్నాడు పక్కనే వానరులు అతడికి సాయ పడుతున్నారు.

పదినిముషాల తరువాత సినిమా పూర్తయింది బైటకొచ్చి నడుస్తూ దార్లో అన్నాడు.
"మనం బాగా బ్రతకాలంటే అట్టాటోడు పుట్టాలా"
"ఎట్టాటోడు"
"ఇప్పుడు సూసి అప్పుడే మర్చిపోయినావేట్రా"
దేవదాసు మాట్లాడలేదు.
"అసలు మంచితనానికి ఈ పెపంచంలో ఇలువే లేకపోయిందిరా పట్టపగలే దోపిడీలూ దొంగతనాలూ సీసీసీ-ఎదవ బతుకంట ఎదవ బతుకు...అసలు మడిసిగా పుట్టి నందుకు ఎట్ట బతకాల్రా? రాజాలా బతకాలి అ తేగని ఎప్పుడూ పక్కోణ్ణి మోసం సేసుకుంట బతుకుతారెందుకురా ఈళ్ళు?"
"డబ్బుకోసం"
"పొద్దున్నించీ సాయంత్రం వరకూ కష్టం సేసుకుంట మనం బతుకటంలే... అందరూ అట్ట బతకరేంరా?"
"అందరికీ నీలా కష్టపడాలన్న బుద్ధి వుండొద్దా"
"బుద్ధికాదురా- గౌరవం వుండాలె. నీతి న్యాయం అంటే బయముండాలె అయితేకే ఇట్ట పాడైపోతున్నారు జనం." గంగులు కంఠంలో బాధ కనబడింది అంగీలోంచి బీడి తీసి వెలిగించుకోబోయి, వీధి చివర్లో జనం వుండటం చూసి ఆగిపోయాడు ఇద్దరూ మొహామొహాలు చూసుకుని దగ్గరగా వెళ్ళారు.



సూపర్ రిన్
చిమ్ముతూన్న మరింత తెల్లదనం
దీనికి సరిపడే డిటర్జంట్ బిళ్ళ మరొకటి లేదు.

సూపర్ రిన్ తెల్లదనం
మిరుమిట్లు గొల్పుతుంది
దగ్గరగా వచ్చి చూడండిక
ఆకర్షణీయమైన కొత్త ర్యాపర్
మరి దాంతోబాటే తాజాదనం
చిందే సరికొత్త సువాసన!



LINTAS RIN 80 1810 TL

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

కుండీకికాస్త దూరంగా జనం గుమిగూడి వున్నారు అందరి దృష్టి కుండీమీదేవుంది

o o o

ప్రపంచంలోకి రాగానే జీవితంతో ఆ శిశువు యుద్ధం మొదలైంది గట్టిగా ఏడవటం ద్వారా ముక్కుకున్న అడ్డు తొలగించుకుంది

అంత ఎత్తునుంచి పడ్డా, క్రింద ఎంగిలి ఆకులుండటంవల్ల దెబ్బ తగల్లేదు కుడి కాలు, మోకాలి క్రింద చీరుకు పోయిందంతే.

క్రిస్టమస్ రోజులవి చలి దట్టంగా పేరుకుని వుంది పైన ఏ ఆచ్ఛాదనా లేకుండా పది నిముషాలు అలాగే పడివుంది ఆ శిశువు.

ఆ తరువాత వచ్చిందో కుక్క.

రక్తం అంటుకునివున్న మాంసం ముద్దలాటి ఆ శరీరాన్ని చూసి, చొంగలు కారుస్తూ దగ్గరకు చేరింది పళ్ళతో పట్టుకోబోతూంటే ఆ శరీరం కొద్దిగా కదిలింది దాంతో బెదిరి వెనక్కి తప్పుకుని పరీక్షగా చూసింది మళ్ళీ ఆ ముద్ద కదలక పోవడంతో, ధైర్యం తెచ్చుకుని మూతిముందును చాపి, ఆ పంటిని స్పృశించింది దాంతో మళ్ళీ కదిలింది ఆ శరీరం

ఇలా పది నిముషాలపాటూ కుక్కకీ ఆ పసికందకీ మధ్య యుద్ధం జరిగింది బ్రతకటానికి ఆ పిండం చేస్తున్న మూడో ప్రయత్నం అది.

అంతలో సెకండ్‌షో వదిలారు మొదట ఎవరో ఒకరు చూసారు అయిదు నిముషాల్లో పదిమంది పోగడ్డారు కొంత మంది ఆడాళ్ళని తిట్టారు కొంతమంది మొత్తం మానవ జాతినే తిట్టారు మొత్తానికి ఎవరూ దగ్గరికి వెళ్ళలేదు.

ఈ ప్రపంచంలో ఇంత మానవతారాహిత్యాన్ని అప్పుడే చూడటం ఇష్టం లేనట్టే ఆ పసిగుడ్డు ఇంకా కళ్ళు విప్పలేదు నేనింకా బ్రతికే వున్నానన్నట్టు చేతులు మాత్రం అప్పుడప్పుడు కదుపుతూంది

ఆ సమయంలోనే అక్కడికి చేరారు ఇద్దరూ విషయం తెలియగానే మరి ఆలస్యం చేయకుండా గంగులు 'అరెరె' అనుకుంటూ కుండీ దగ్గరకు నడిచి పిల్లాణ్ణి చేతుల్లోకి తీసుకున్నాడు


"ఇంత సలిలో మనమే ఇట్ట వణికి పోతున్నామే, అట్టాటిది పైగుడ్డ కూడా లేకుండా ఈ పసిగుడ్డు ఇట్ట పడివుంటే ఇంతసేపట్నుంచి చూస్తావుండటానికి మనసెట్ట ఒప్పింది దయ్యా మీకు?" అని అక్కడున్న జనాన్ని ప్రశ్నించాడు ఎవరూ మాట్లాడలేదు తమనికాదు ఆ ప్రశ్న అన్నట్టు చూపు మరల్చుకున్నారు

"పదరా పోదాం"

"ఈ పిల్లాణ్ణి..." అర్థోక్తిలోనే ఆపుచేసాడు దేవదాసు

"మనం తీనుకెళ్తున్నాం కల్లోగంజో మనతోపాటే తాగుతాడు. పాలిచ్చే తల్లి పొత్తిళ్ళలోనే గెంటేసింది కదరా పాలియ్య లేకపోయినా నీళ్ళోసి పెంచుదాం"

తమలో లేనిది ఇంకొకడిలో చూసి, మనుషుల్లో మానవత్వం ఇంకా నశించనందుకు



తమ జాతిపట్ల మిగతా మనుష్యులు సంతృప్తి పడి అక్కడనించి కదిలారు రెండు నిముషాల్లో ఒంటరి చెత్తకుండీ మిగిలింది. ఇంకో నిముషం తరువాత మళ్ళీ ధైర్యం తెచ్చుకుని కీచురాయి తిరిగి అరవటం ప్రారంభించింది

○ ○ ○

చిన్న పాకలావుందది పాకంటే పాక కాదు. ఒక పెద్ద సిమెంటు పైపు పక్కనుంచి కర్రలు పాతికట్టిన కాన్వాసు గుడ్డ. దాన్నించి క్రిందికి గోనెసంచులు వేలాడుతున్నాయి అంతే.

దేవదాసు ఆ శిశువు శరీరాన్ని తుడవటానికి గడ్డ తడుపుతూ "మనకే తినటానికి లేదంటే మళ్ళీ ఈడేమిట్రా" అన్నాడు విసుగ్గా

"మనం ప్రతిరోజూ పాడతాం కదా - 'రామనామము రామనామము రమ్యమైనది రామనామము' అని ఆ దుకె ఆ రాముడే మన కోసం పంపిండు ఇక మనకి ఈ నాల్రోజులూ పండగే అనుకో- అరెరెరె అదేంటా లేలే- తుడవకు ఆ వళ్ళు. వంటికి ఆ రక్తం అట్ట అంటుకని వుంటేనే మంచిది ఇప్పుడే పుట్టిన బిడ్డ బాబూ- తల్లి పురిట్లోనే సచ్చిపోయింది బాబూ అనొచ్చు ఇంకా రక్తం కూడా ఆరలేదు సూడండి బాబూ అని సూపించొచ్చు" అంటూ దగ్గరకు వెళ్ళి బొడ్డు దగ్గర వేలాడుతున్న ప్రేగు పైకి లాగాడు

"ఈ బొడ్డు కోసినోళ్ళు ఎవరో మనకి భలే సాయం సేసార్రా దాసూ మరీ మొదట్లోకే కోసెయ్యకుండా రెండంగుళాలు వదిలి పెట్టికోసారు ఇదంతా పూర్తిగా ఎండటానికి ఎంతలేదన్నా నెల రోజులు పడుతుంది ఈ నెల రోజులు మనకీ పండగే ప్రతి రోజూ పొద్దున్నే ఈ బొడ్డుసివర కాసింత రక్తం పులిమితేసరి. ఇంకా బొడ్డూ

డని బిడ్డ బాబూ అని అరవొచ్చు. ఒరేయి- ఈ పేగు కోసిన ముడి కాస్త ఇప్పరా మరీ ఇంత గట్టిగా కట్టేస్తే పేగు తొందరగా ఎండిపోయి గాయం మానిపోద్ది. కాస్త కస్త రక్తం వచ్చేలా సులబంగకట్టు అట్ట సూత్తవేట్రా రాములోరే ఈడ్ని పంపింట్రడు నే సెప్పలే భగవంతుడి దయ వుండాలేగానీ మన అదృష్టం తిరిగిపోద్దీ అని..."

—సరిగ్గా నాలుగు గంటల తరువాత- సూర్యుడు ఇంకా పైకి ఇంకా రాకముందే పుట్ పాత్ మీద ఆ పసిగుడ్డుని పడుకోబెట్టి అరపటం మొదలు పెట్టాడు దేవదాసు.

గంగులు వూహించినట్టే జనంలో రియాక్షన్ కనపడింది చచ్చిన శవాన్ని పడుకో బెట్టి అడుక్కుంటే జనానికి అలవాటైపోయింది పసికందు- అందులోనూ రక్తం ఆరని పసికందు-జనం సానుభూతి బాగా సంపాదిస్తున్నాడు.

దానికితోడు గంగులు దేవదాసు అరుపులు

"ఇప్పుడే పుట్టిన బిడ్డ బాబూ"

"తల్లి సచ్చిపోయింది బాబూ"

మార్నింగ్ వాక్ కి వచ్చిన వాళ్ళు, పాలకి బయల్దేరిన వాళ్లు కూడా ఆగి, డబ్బులు వేస్తున్నారు.

"ఇప్పుడే పుట్టిన బిడ్డ బాబూ"

"పేగ్గూడా ఎండలేదు బాబూ"

"సేతులు కూడా తెరుసుకోలే..." అనబోతూ ఆగి, ఆశ్చర్యంగా చూసేడు వాడంత హఠాత్తుగా అరుపులు ఆపు చేసేసరికి దేవదాసు కూడా ఆ శిశువు వైపు దృష్టి తిప్పాడు.

తల్లి కడుపునుంచి బైటకొచ్చిన రెండు మూడు నెలల వరకూ ఎవరికీ తెరచుకోని లేత గుప్పిళ్ళు ఆ శిశువుకు మాత్రం అప్పుడే తెరచుకుని వున్నాయ్

ఈ ప్రపంచం మీద కసి తీర్చుకోవటం కోసమా అన్నట్టు.

2


లేత గులాబీ రంగు రోల్స్‌రాయిస్ కారు మీద చంద్ర కిరణం అందంగా మెరిసి పక్కకు తప్పుకుంటోంది.

అప్పటి వరకూ వేగంగా వెళ్తున్న కారు కీచుమన్న శబ్దంతో ఆగింది

కారు మీద మెరిసిన కిరణమే చెత్తకుండీ మీద కూడా పడుతూంది. కానీ నిస్తేజంగా!

అతడు కారులోంచి దిగాడు. దిగేముందు కారులోనే కూర్చొని, తనని ఎవరైనా కానుసరిస్తూ వస్తున్నారా అని పరికించి చూసి, సంతృప్తి పడ్డాక దిగాడు చీకట్లోనే అదు, వెలుగులో కూడా అనుక్షణం అతడి ప్రాణం ప్రమాదంలోనే వుంటుంది ముఖ్యంగా లోహియా గ్రూపు నుంచి.

అతడు కారు దిగి చెత్తకుండీ దగ్గిరకు వచ్చి నిలబడ్డాడు.



జ్యోతి
డబల్ రిఫైండ్
వేరుశనగ నూనె
ఘుమ ఘుమలాడే కమ్మని
వంటలకు చక్కటి
రుచి కొరకు వంట నూనె
స్వచ్ఛమైన, పరిశుద్ధమైన జ్యోతి
డబల్ రిఫైండ్ వేరుశనగనూనె.
మీ వంట ఇంటిని విడిచివెళ్ళని
శాశ్వత అతిథి, మంచి వంటలు
ఉన్నంతకాలం మకాం వేస్తుంది.
జ్యోతి 15 5 కేజీలలోనే కాక, మీరు
కోరుకున్న సైజులలో 4 కేజీలు,
2 కేజీలలో కూడా లభిస్తుంది.
JYOTI
DOUBLE REFINED
GROUNDNUT OIL
తయారు చేయువారు ఆంధ్ర ఆయిల్ రిఫైనరీ
ప్రొ॥ కాంతి బ్రదర్స్ కర్నూలు - 518 001

కొందరిలో అందముంటుంది కొందరు బలంగా ఎత్తుగా వుంటారు కానీ అతడిలో ఆ రెండిటి కన్నా మించినదీ చాలా తక్కువ మందిలో వుండేదీ వున్నది...రీవి! అది అతడి సీరియస్‌నెస్‌కి సరిగ్గా అతుక్కుపోయింది
అతడు తల పైకెత్తి పైనున్న కిటికీ వైపు చూసాడు.
తలుపు మూసి వుంది.
అతడు కుండీ దగ్గిర్నుంచి భవంతి దగ్గిరగా వెళ్ళాడు
గేటు కూడా మూసేసి వుంది
సెకండ్‌షో వదిలేసి రెండుగంటలు కావొస్తూన్న ఈ టైమ్‌లో దాని తలుపులు తెరుచుకుని వుంటాయని అనుకోవటమే పొరపాటు
అతడు మళ్ళీ తలెత్తి ఆ కిటికీవైపు చూసాడు ఆ రాత్రే లోపలికి వెళ్ళాలన్న కోర్కెని అతి కష్టంమీద అణుచుకున్నాడు.
వస్తూంటే చెత్తకుండీలో కనపడ్డది- రక్తం బొట్టులా- ఎర్రగా.
అతడి గుండె ఆగి కొట్టుకోవటం ప్రారంభించింది.
వడివడిగా అక్కడికి వెళ్ళాడు.
ఎంగిలాకులో ఎండు మెరపకాయ.
తన భ్రమకి తానే సిగ్గుపడ్డాడు ఉహు- కాదు- సిగ్గు- భయం- నవ్వు- విషాదం ఇలాటి భావాలన్నిటికీ అతడు అతీతుడు.
తిరిగి కారు పోనిచ్చాడు.
అరగంట తరువాత అతడి కారు ఒక విశాలమైన ఇంటి పోర్టికోలో ఆగింది. దూరం నుంచే దాని శబ్దం విన్న గుర్ఖా అది దగ్గిరకి వచ్చే సమయానికి గేటు తీసి నమ్రతగా నిలబడ్డాడు.
వరండాలోంచి నౌఖరు పరుగెత్తుకు వచ్చి తలుపు తీసేడు.
అతడు దిగాడు వరండా అంచున వరసగా కుండీలున్నాయి. పాలరాయి తెల్లగా మెరుస్తోంది అతడు తలుపు తెరుచుకొని లోపలికి ప్రవేశించగానే వెనుక డోర్ శబ్దం చేయకుండా మూసుకు పోయింది క్రిందనేలమీద తివాచీ ఒక మంచు సముద్రంలా వుంది ఒకమూల క్రిమ్‌సన్ కలర్ సోఫాలున్నాయి మరోమూల దాదాపు యాభై వేల రూపాయలు విలువచేసే దంతంతో చేసిన విగ్రహంవుంది. దానికున్న వెండితాపడం కన్‌సీల్డ్‌లైటింగ్‌లో అందంగా మెరుస్తోంది పురాతనమైన ఇళ్ళలోలాగా పైకప్పు ఇరవై అడుగుల ఎత్తువుంది అక్కడ అంద మయిన లతలు పెయింట్ చేయబడి వున్నాయి సెంట్రల్లీ ఎయిర్‌కండిషన్డ్ భవంతి అది. గదిలో గాలిలో సున్నితమైన పరిమళం వ్యాపించివుంది.
బల్లమీద బంగారపు సిగరెట్‌లైటర్‌వుంది పక్కనే బంగారపు టిన్‌వుంది. కానీ అతడు చూస్తున్నది వాటినికాదు. బల్లచుట్టూ ఆందోళనగా కూర్చున్న ముగ్గురు వ్యక్తుల్ని.

ఆనాడూ ఈనాడూ కొందరి చర్మ సౌందర్యం ఒక్కటే!



పియర్స్—అసలైన గ్లిసరిన్ సబ్బు

మీ చర్మానికి ఆ మృదువైన సంరక్షణ ఇవ్వండి— పియర్స్‌తో. సబ్బు తయారు చెయ్యడంలో ఓ శతాబ్దపు అనుభవం ప్రతీకం లాంటి ఆ ప్రతి సబ్బు బిళ్లలోనూ ఇమిడి వుంది పియర్స్ ఎంతో సున్నితమైనది. మరెంతో శుద్ధమైనది— దానిలోంచి మీరు చూడగలంతగా।

పియర్స్ మీ చర్మాన్ని యవ్వనంగా సుకుమారంగా ఉంచుతుంది

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

LINTAS PS 57 (R) 1810 TL

తండ్రి, తమ్ముడు, చెల్లి
అతడిని చూడగానే వాళ్ళ మొహాలు విచ్చుకున్నాయి. అప్పటి వరకూ అతడికోసమే ఎదురుచూస్తున్నట్టు తండ్రి లేచి నిలబడి
'రారా నీకోసమే చూస్తున్నాం' అన్నాడు అతడికి కాస్త ఆశ్చర్యమేసింది ఇంత సేపు వీళ్ళు మెలకువగా వుండటం వెళ్ళి సోఫాలో కూర్చున్నాడు.
"మన కొంప మీదకొచ్చే విషయం ఒకటి వచ్చిపడింది."

నాకు తెలుసు. లేకపోతే మీరందరూ ఇలానాకు ఈ అర్ధరాత్రి స్వాగతం పలకరు.

"ఏమిటీ విషయం" అని అడిగాడు ఆ ప్రశ్నకి సమాధానం చెప్పకుండా కూతురి వైపు తిరిగి "ఇదే చేసిందంతా" అన్నాడు తండ్రి
అతడు ఆమెవైపు చూసేడు. బిగుతైన పంజాబీ డ్రెస్‌లో ఇబ్బందిగా కదిలింది శైలజ.
"అయినా అంత కళ్ళు మూసుకుని ప్రవర్తించటం ఎందుకు ?" అన్నాడు తమ్ముడు. అతడి పేరు భరత్ అతడు విసుగ్గా సిగరెట్ వెలిగించుకున్నాడు "విషయం చెప్పకపోతే ఎలా తెలుస్తుంది ?"
"సాయంత్రం ఎవడో ఫొటోలు తెచ్చి ఇచ్చాడు రేప్పొద్దున్న పేపర్లో రాబోతున్నాయిట. ఈరాత్రి-ఐ మీన్-తెల్లవారుఝామున నాలుగింటివరకూ మాకు టైముంది వాళ్ళకి కావల్సింది ఇవ్వకపోతే నాలుగింటికి ప్రింటింగ్‌లోకి వెళ్ళిపోతాయి అది చెప్పి వెళ్ళిపోయాడు"
"ఏం ఫొటోలు"
ఎవరూ మాట్లాడలేదు
"ఏం ఫొటోలు?" రెట్టించాడు
"నీ చెల్లి ఎవడితోనో హోటల్లో..."
అతడికి అర్థమైంది
"దీనికసలు బుద్ధిలేదు అంత పబ్లిగ్గా తిరగటం ఎందుకు"
ఆ మాటలు పట్టించుకోకుండా అతడు తమ్ముడివైపు చూసి "ఏవి ఆ ఫొటోలు" అని అడిగాడు.
జి కే. వెంటనే కల్పించుకుని "వద్దు. నువ్వా ఫొటోలు చూడలేవు" అన్నాడు చప్పున.
తండ్రి ఆమాట అనటంతో అతడు "నువ్వా ఫొటోలు చూసేవా" అని తమ్ముణ్ణి అడిగాడు భరత్ తలూపాడు చెల్లెలితో "నువ్వు" అన్నాడు
ఆమె మొహం ఎర్రబడింది తలూపింది

తమ్ముడు చూశాడు. చెల్లెలు చూసింది. నేను మాత్రం చూడకూడదు. సభ్యత కాదు.

"అంత అసభ్యమైన ఫొటోలు మామూలు దినపత్రికల్లో ఎలా వేస్తారు?" అని అడిగాడు
"ఆ పత్రిక ఎవరిది? లోహియా గ్రూపుది. అసభ్యమైన చోట నలుపు చేసి వివాలు వ్రాస్తారు. మనం ఎలా కోర్టులో ప్రొసీడ్ అవుతాం ?"
"అంత అసభ్యంగావున్నయా ఫొటోలు"
ఇక తప్పదన్నట్టు జి.కె కవరు అతడి ముందుకు తోసాడు.
అతడు ఫొటోలు బైటకి తీసి ఒకటి రెండు చూసి, లోపల పెట్టేసాడు. శైలజే మొగవాడిలాగా వుంది. ఆ కుర్రవాడే కాస్త సిగ్గుపడుతున్నాడు ఇద్దరి వంటిమీదా నూలుపోగులేదు
"రూమ్‌లో కన్‌సీల్డ్ కెమెరా పెట్టినట్టున్నాడు" భరత్ అన్నాడు.
జి.కె. మళ్లీ కూతురివైపు తిరిగి "అంత హోటల్‌రూమ్‌లకి వెళ్ళి బరితెగించాల్సిన ఖర్మ ఏం పట్టింది" అని తిట్టాడు.
"వాళ్ళు ఏదో ఒక అవకాశం కోసం ఎదురుచూస్తూ వుండివుంటారు. ఇది దొరికింది" అన్నాడు.
ఆమె అతడివైపు కృతజ్ఞతగా చూసింది.
అతడు లేచి నిలబడి వాచి చూసుకున్నాడు నాలుగవటానికి ఇంకా రెండు గంటలుంది.
"ఈ ఫొటోలు నెగెటివ్‌లు తిరిగి ఇచ్చెయ్యటానికి వాళ్ళకి ఏం కావాలిట ?"
అక్కడున్న ముగ్గురూ మాట్లాడలేదు.
"ఏం కావాలట?"
జి కె కొడుకువైపు ఇబ్బందిగాచూసి, "చాలా దారుణమైన షరతు పెట్టారు" అన్నాడు. అతడికి విసుగేసింది. ఇటువంటి మెలోడ్రామాలు అంటే అతడికి చిరాకు
"మనకెక్కువ టైమ్ లేదు" అన్నాడు తొందరగా చెప్పాగా అన్నట్టు.
"మన వంశ గౌరవం నాశనం అవకుండా ఆపటానికి..."
"ఊ- ఆపటానికి-"
భారత్ లేచాడు "నో— ఏమవుతే అదవుతుంది మనం వాళ్ళ షరతులకి వప్పుకో వద్దు" అన్నాడు జి.కె. చిన్న కొడుకువైపు ప్రేమగా చూసాడు. "నేనూ అదే అనుకుంటున్నాను."
"ఇంతకీ వాళ్ళకి కావల్సిందేమిటో చెప్పలేదు."
'చెప్పటానికి మనసు వప్పటం లేదు. కానీ చెప్పకతప్పదు ఫొటోలు ఇవ్వటానికి షరతుగా వాళ్ళకి కావల్సింది... కావల్సింది నువ్వే"
ఊహించాను. ఇంతకన్నా పెద్దబేరం ఏముంటుంది.
"వెళ్తాను" ముక్తసరిగా అన్నాడు

వాళ్ళ మోహంలో రెప్పపాటు కాలం వెలిగిన ఆనందాన్ని ఫ్లాష్‌కన్నా వేగంగా అతడి కళ్ళు పట్టుకున్నాయి. అయినా గమనించనట్టు నటించాడు

"వద్దొద్దు. వాళ్ళలోకి వెళ్తే ప్రమాదం"

"అయితే వెళ్ళొద్దా" ఓరగా చూస్తూ అన్నాడు

"అమ్మో రేపు నేను కాలేజీకి ఎలా వెళ్ళను?" అంటూ లేచి అతడి భుజం మీద తల పెట్టి "అన్నయ్యా- ప్లీజ్" అంది. అతడు సుతారంగా విడిపించుకుని "వెళ్తాన్లే కంగారు పడకు" అన్నాడు

"పిస్టల్ తీసుకెళ్ళు" అన్నాడు భరత్.

"ఇదేమీ సినిమా కాదు, అంత మందిలోకి పిస్టల్ తీసుకెళ్ళినా ఫలితం వుండదు నన్ను చంపాలనుకుంటే తూట్లు తూట్లు క్రింద కాల్చగలరు " అని అతడింక మాట్లాడ వలసినదేమీ లేనట్టు ఫోన్ దగ్గరికి నడిచి డయల్ చేసి, 'లోహియా' అన్నాడు

"నీ కోసమే చూస్తున్నాను." అట్నుంచి వెంటనే వినిపించింది అతడు ముక్తసరిగా "నేను వస్తున్నాను" అంటూ ఫోన్ పెట్టేసి వాళ్ళవైపు చూడకుండా బయటికి వచ్చాడు.

అతడు వరండామెట్లు దిగి కారు దగ్గరికి నడిచాడు, చర్చి గడియారం ఫాస్టనుకుంటూ అప్పుడే మూడు కొట్టింది. నగరం గాఢ నిద్రలో వుంది ఒక నిశాచరుడు దూరంగా సైకిలు బెల్లు మోగించుకుంటూ వెళ్తున్నాడు

అతనికి అకస్మాత్తుగా పిస్టలు తీసుకెళ్తే బావుంటుందేమో అనిపించింది వాళ్ళ నుంచి రక్షించుకోవటానికి కాదు వాళ్ళలో చిత్రహింసలు పెట్టే సూచన్లు కనపడితే, ముందే ఆత్మహత్య చేసుకోవటానికి

అతడు కారు దిగి, మళ్ళీ మెట్లు ఎక్కాడు.


జి.కె. బెడ్ రూంలో లైట్లు అప్పుడే ఆరిపోయి వుంది

శైలజ రూమ్‌లోంచి పాప్ మ్యూజిక్ సన్నగా వినపడుతూంది

అతడు బాధ్యత తీసుకున్నాక అందరూ రిలాక్స్‌డ్‌గా తమ తమ గుహల్లోకి వెళ్ళి పోయారు. అతడు మాత్రం ఆ నిశిరాత్రి కార్లో ఒంటరిగా శత్రుశిబిరం వైపు వెళ్తున్నాడు.

చెత్తకుండీ దగ్గరికి వచ్చేసరికి ఆటోమాటిక్‌గా కారు వేగం తగ్గింది, మళ్ళీ అంతలోనే పెరిగి ముందుకు సాగిపోయింది.

(ఇంకావుంది)



క్లినిక్ స్పెషల్ — ఒక స్పెషలిస్ట్
ఓ పట్టాన లొంగని, తీవ్రమైన చుండ్రు కోసం.

మీరు ఎదుర్కొంటున్నది తీవ్రమైన చుండ్రు సమస్య కావచ్చు. ఓ పట్టాన లొంగని తీవ్రమైన చుండ్రు. ఎక్కువగా పుట్టి, త్వరగా పోని చుండ్రు.... ఏం వాడినా ఫలితం మాత్రం శూన్యం.

అలాంటప్పుడు ఒక స్పెషలిస్ట్ సహాయం పొందడం మంచిది. క్లినిక్ స్పెషల్—చుండ్రు కోసం ఒక స్పెషలిస్ట్ షాంపూ. ఓ పట్టాన లొంగని తీవ్రమైన చుండ్రును అరికట్టడానికి ప్రత్యేకంగా రూపొందించబడినది.


క్లినిక్ స్పెషల్, ప్రపంచమంతా అత్యంత గుణకారకమని ఋజువు పర్చబడిన ఒక చుండ్రు-నిరోధక పదార్థంతో శక్తివంతం చేయబడినది. క్లినిక్ స్పెషల్ యొక్క లోతుగా చొచ్చుకొని పోయే ప్రత్యేక చర్య ఈ సమస్యను మూలం నుండి తొలగిస్తుంది

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పాదన

క్లినిక్ స్పెషల్ చర్య



క్లినిక్ స్పెషల్ మాత్రికరణలో ఋజువు పరచబడిన, అత్యంత గుణకారమైన చుండ్రు-నిరోధక పదార్థం ఉంది.



ఇది లోతుగా చొచ్చుకొని పోయే చర్య చుండ్రును నేరుగా తల చర్మంపై నుంచే తొలగిస్తుంది.



మేలైన ఫలితాలకై:
ఒకసారి నురుగు వచ్చేలా రాసి కడగండి.
రెండోసారి నురుగు వచ్చేలా రాసి ఒక నిముషంపాటు రుద్దండి.



క్లినిక్ స్పెషల్ క్రమం తప్పకుండా వాడటం ఓ పట్టాన లొంగని చుండ్రుని తొలగించడానికి తోడ్పడుతుంది

HTB HLL 8367

రక్షై గాయి
పరాలజీ-15



నా ప్రేమ ఫస్టు!

గా రోజుల్లో తరువాత మా
లో మళ్ళీ సంచలనం కనిపించింది.
రామ్, రెడ్డి, గోపాల్రావ్, జనార్దన్
పడిగా మా ఇంటికొచ్చేరు
స్తే.
ి సంగతి?" భయంగా అడిగాను.
కప్పుడు కాలనీ మీటింగ్ అంటూ
బంగారం లాంటి ఆదివారం
నం అయిపోతుందేమో అన్న
ం తగిలింది మరి!
రెడీ అవ్! మనంవరం ఏరో
ళ్ళి 'ఎల్వీరాఒజోలీనా'ని
కోవాలి!" అన్నాడు జనా

ఒజోలీనా నా?" అర్థంకాక

టది?"
స్టేకు! ఎవరు అనడగాలి!"
?"
యూనివర్సిటీ ప్రొఫెసర్!"
రిసీవ్ చేసుకోవట
యోమయంగా అడిగాను.
'ఆమె' అనాలి! 'అతను

నం ఎందుకు రిసీవ్

స్తోగుక -

ఎల్వీరా ఒజోలీనా మనదేశంలో ని
తెలుగు జాతిగురించి రిసెర్చి చేసి థీసెస్ రాసిందట. తెలుగు భాష క్షుణ్ణంగా నేర్చుకుంది! ఇప్పుడు తెలుగు వాళ్ళ కల్చర్ గురించి ఓ పుస్తకం రాయాలని ఇండియా వచ్చిందట. ఢిల్లీలో జాబ్ చేస్తోన్న జనార్దన్ అన్నయ్యకు స్నేహితుడయిన జక్కన్ లాల్ మక్కన్‌లాల్ ఆమెను తెలుగుదేశం రాజధానిలో గడపమని పంపుతూ, ఆమెను మా కాలనీ అతిథిగా భావించాల్సిందిగా జనార్దన్‌కు టెలిగ్రామిచ్చాడట! ఇదీ ఫ్లాష్‌బాక్ కథ.
విమానం రెండుగంటలు ఆలస్యంగా చేరుకుంది.
ఎల్వీరా ఒజోలీనాను గుర్తు పట్టడం తేలిగ్గానే జరిగింది. తనను తాను పరిచయం చేసుకున్నాక మా అందరినీకూడా పరిచయం చేశాడు జనార్దన్.
"శాయిరామ్!" అన్నాడు శాయిరామ్‌ని పరిచయం చేస్తూ.
"ఓ! శాయిరామోవ్!" అందామె ఆప్యాయంగా కరచాలనం చేస్తూ.
శాయిరామ్ ఖంగారు పడి అటూ ఇటూ చూశాడు.
"మావో గీవో అనకండి! పోలీసులు నన్ను కాల్చిపారేస్తారు!" అన్నా
గొంతు

ఎలా ఎటు కనబడినా కాల్చి పారెయ్యడం మాత్రం ఖాయం!"

"వెరీ బాడ్!" అందామె.

"అలా వాళ్ళను 'వెరీబాడ్' అని ఇంకో రెండు సార్లన్నారంటే మిమ్మల్ని కూడా కాల్చి పారేస్తారు!" అన్నాడు రెడ్డి.

ఆమె కొంచెం భయపడినట్లుంది. ఎందుకంటే ఆ తరువాత గోపాల్రావ్ పేరు పలికేప్పుడు 'గోపాల్' అని ఊరుకుంది.

జనార్దన్ టాక్సీ పిలిచాడు.

"మీటర్ మీద ప్రాతిక రూపాయలు ఎక్స్ట్రా!" అన్నాడు టాక్సీవాడు టాక్సీ మా దగ్గరకు లాకొచ్చి.

"వ్వాట్! మీటర్మీద ట్వంటీ ఫైవ్ రుపీస్ ఎక్స్ట్రా? ఎందుకు? ఇక్కడ టాక్సీలకు కరువా?" అనడిగింది ఎల్వీరా డ్రైవర్ని.

"టాక్సీలకు కరువు కాదుగానీ ఫారిన్ టూరిస్టులకు కరువు మేడమ్!" అన్నాడు వాడు.

"వాటీజ్ దిస్ నాన్సెన్స్! ఇలా పిచ్చ ఇష్టమొచ్చినట్లు ఛార్జి చేస్తుంటే మీ గవర్నమెంటు ఏమి చేయుచున్నది!" అంది ఆశ్చర్యంగా.

"గవర్నమెంటా? వాట్ గవర్న్మెంట్!" తను ఆశ్చర్యపోతూ అడిగాడు రెడ్డి. ఆ ప్రశ్నకు ఎల్వీరా ఉలిక్కి పడింది.

"అంటే .... ఇక్కడ గవర్నమెంట్ అనేదే లేదా?" అంది అందరి వంకా చూస్తూ. రెడ్డి ప్రశ్నార్థకంగా శాయిరామ్ వేపు చూశాడు. శాయిరామ్ గోపాల్రావ్ వంక చూశాడు. గోపాల్రావ్ నా వంక చూశాడు. నిజానికి గవర్న



మెంట్ అనేది ఉందో లేదో నాకుతెలీదు. ఎందుకంటే ధరలు పెరిగాయని నేను న్యూస్ పేపర్ కొనటం మానేశాను.

"ప్రస్తుతం ఉందో, లేదో తెలీదు మేడమ్! మా ఆఫీస్లో కొలీగ్స్ని అడిగి రేపు ఇన్ఫర్మేషన్ ఇస్తాను—" అన్నాను బిడియంగా.


ఎల్వీరా నిర్ఘాంతపోయింది.

"వాట్ పీపుల్ యూ ఆర్! గవర్నమెంట్ ఉందో లేదో కూడా తెలీదా మీకు? మీరు ఎలక్షన్లో ఓటు చేయటం లేదా?"

"ఇంతవరకూ ఓటెలా ఉంటుందో మాకెవ్వరికీ తెలీదండీ! మమ్మల్నెవ్వరూ ఎప్పుడూ ఓటు వేయమని అడగరు"

"మరి ఇంకెవర్ని అడుగుతారు?"

"బలహీన వర్గాల కాలనీల వాళ్ళనూ, గూడెంలో వాళ్ళనూ, ఇంకా ఇతర బీదా బిక్కీలనూ, చదువు రాని వాళ్ళనూ అడుగుతారండీ!"


దేశంలో
అందరికీ ఆరోగ్యం,
అందరికీ విద్య, ఇరవై
అంశాల కార్యక్రమ
సందేశం ఇదే
dcp 83/404

బాక్సలు బయల్దేరాం అందరం.
ఆబిడ్స్‌కి చేరుకున్నాక "ఈ టాక్సీ మెయిన్‌రోడ్‌మీద నుంచి నడపకుండా ఇలా సందుల్లోనుంచి నడుపుతున్నా దేమిటి?" అడిగింది ఎల్వీరా
"ఇది సందు కాదండీ! మెయిన్ రోడ్డే!" అన్నాడు రెడ్డి.
"వ్వాట్! ఇది మెయిన్ రోడ్డా?"
"అవునండీ!"
"మరి ట్రాఫిక్ ఇలా ఇష్టమొచ్చినట్టు నడుపుతున్నా రేమిటి?"
"ఇక్కడింతే నండీ! ఇలాగే మా కల ... శాయీరామ్.
... మా మునిసిపల్ కార్పొరేషన్ ఏం చేస్తోంది?"
శాయిరామ్ పకపక నవ్వాడు.
"భలేవారే మీరు! అసలు కార్పొరేషన్ వాళ్ళే రోడ్డు తవ్వేసి మధ్యలో పేద్ద ఆర్చీలు కట్టి ఫలానా ఎంకి గాడికి స్వాగతం అని రాస్తుంటారు. అన్నిరోడ్ల మీదనూ! అలా రోడ్లు అన్నీ సగంబ్లాక్ అయ్యే ఉంటాయ్ ఎప్పుడూనూ!"
ఎల్వీరా ఠక్కున తన పుస్తకంతీసి "తెలుగు ప్రజలు మెయిన్ రోడ్లు బ్లాక్ చేసి పెళ్ళిళ్ళు జరుపుట, 'ఎంకి గాడికి స్వాగతం' బోర్డులు కట్టుట యిదుచుచే!"
... రాసుకుంది. అంత చిన్న విషయం ...

వాటు!" అన్న...
ఆమె వెంటనే తన పుస్తకం తీసి "తెలుగు ప్రజలు రోడ్డమీదనడవడం ... అన ... కూడా ఎందుకు రాసుకుంటోందా ... సైగలు చేసుకుని ఆమె తెలి...

తక్కువ తనానికి నవ్వుకున్నాము.

అని రాసుకుంది.
మేమా వాక్యం చదవనట్లు నటించాం.
టాక్సీ కొంతదూరం వెళ్ళి ఠక్కున ఆగి పోయింది. రోడ్డు కడ్డంగా కట్టిన షామి యానాలో వివాహం జరుగుతోంది.
"ఏమి జరిగింది?" అడిగింది ఎల్వీరా
"రోడ్డు బ్లాక్‌చేసి పెళ్ళి జరిపిస్తున్నా ఎవరో...."
"పబ్లిక్ రోడ్ బ్లాక్ చేసి మా రేజ్
టాక్సీ వెనక్కు నడిచి అయిదు ... మీటర్లు ఎక్కువ దూరం తిరిగి మా కాలనీ చేరుకుంది.
కాలనీ చివరి ఇంటి దగ్గర బోలెడు మంది గుమి కూడి ఉండటం చూచింది ఎల్వీరా
"అక్కడెందుకు- అంత మంది గుమి కూడారు?" అడిగిందామె.
"న్యూస్ పేపరు కోసం! మా కాలనీలో

ఆ చివరింటాయన ఇక్కడ న్యూస్ పేపరు తెప్పిస్తాడు. మిగతా అందరూ ఆయనదగ్గర తీసుకుని చదువుతారు!" చెప్పాడు జనార్దన్.

"అదేమిటి? ఎవరి పేపర్ వాళ్ళు కొనుక్కోవచ్చు గదా!"

"కొనుక్కో వచ్చనుకోండి! కానీ అల వాటు లేదు!"

ఆమె వెంటనే తన పుస్తకం తీసి "తెలుగు వాళ్ళు అందరూ పక్కింటి వాళ్ల పేపర్లూ, మాగజైన్లు చదువుతారు!"

అని రాసుకుంది.

"భలేగుందే! ఇంత మైన్యూట్ డిటెయిల్స్ కూడా రాసుకుంటున్నారు!" అన్నాడు గోపాలరావ్ ఆశ్చర్యంగా. ఆమె చిరాగ్గా చూసింది

అందరం జనార్దన్ ఇంటికి చేరుకున్నాం.

"ముందు నేను స్నానం చేయాలి! బాత్ రూమ్ ఎక్కడ" అడిగిందామె.

అందరం ఘొల్లున నవ్వాము.

... నవ్వుతున్న పిచ్చివాళ్ళను చూచి ఎల్వ...


నట్లు చూసింది.

"ఏమిటలా నవ్వుతారు?" అంది టవల్ భుజాన వేసుకుంటూ

"ఇవాళ ఆదివారం కదా! మరి స్నానం చేస్తానంటారేమిటి? ఇక్కడ వారానికి నాలుగు రోజులే నీళ్ళు వస్తాయి. అంచేత నాలుగు రోజులే స్నానం చేయాలి!"

"ఆహా-వాటే హోప్‌లెస్ పీపుల్ యూ ఆర్!" అందామె చిరాకుగా!

అని పుస్తకం తీసి తెలుగు ప్రజలు వారానికి నాలుగు రోజులే స్నానం చేయు



దురు అని రాయబోయింది గానీ రామ్ అడ్డుపడ్డాడు.

"దయచేసి అవంతా రాయకండి! కంటే నేను చెప్పేది వేసవిలో స అదీగాక తెలుగు ప్రజలు ఇంకా మండీ! తమిళ ప్రజలు వారానికి వ సార్లే చేస్తారు-" అన్నాడు రెడ్డి.

అందరం తలోకొంచెం నీళ్ళు దా చేశాము ఆమె స్నానానికి.

మా అందరికీ గోపాలరావ్ వాళ్ళింట భోజనం ఏర్పాటు చేశాడు. "నే తెలుగు భోజనమే తింటాను" ఎ ల్వీరా ముందే చెప్పటం చేత తెల వంటకాలే చేయించారు.

ఎల్వీరా అన్నం మొదటి ముద్ద నో ట్లోపెట్టుకోగానే పట పట మన్న శబ్ వినిపించాయ్.

"స్టోన్స్" అంటూ అరచి బయటకు ప గెత్తి అన్నం ఊసి వేసిందామె.

"ఈవిడ వ్యవహారం మరీ విడ్డూరం ఉందే! రాళ్ళు ఉండకుండా ఎ ఉంటాయ్?" అన్నాడు గోపాలరా రాళ్ళు మింగేస్తూ.

"అన్నంలో రాళ్ళు మామూలు విష

మేనండీ! ఖంగారు పడవద్దు!" చెప్పాడు రెడ్డి.

"నో నో! నా వల్లకాదు. నాకు బ్రెడ్ తెప్పించండి!" అందామె.

"బ్రెడ్‌లో కూడా రాళ్లు టాయ్!" అన్నాడు జనార్దన్.

"ఇలా అన్నిట్లో రాళ్ళు కలుపుతూంటే మీ గవర్నమెంట్ ఏంచేస్తోంది?"

"గవర్నమెంట్ ఏమిటి?" మళ్ళీ ఆశ్చర్యంగా అడిగాడు రెడ్డి.

ఆమె రెండుచేతుల్తో తలపట్టుక్కూర్చుంది.

"రుక్మిణీ!" అంటూ భార్యను పిలిచాడు గోపాల్రావ్.

"ఏమిటండీ!" చేతులు తుడుచుకుంటూ వంటింట్లో నుంచి వచ్చిందామె.

"నువ్వు నిన్న పక్కింటో నుంచి పేపర్ తెచ్చి చది విన్నట్లున్నావ్ కదా! గవర్నమెంట్ ఉందీ, లేందీ ఏమయినా రాశారా అందులో?"

"భలేవారే! గవర్నమెంట్ లేపోవటం ఏమిటి? ఉందని జనార్ధన్ అన్నయ్యగారి భార్య కూడా అంది నిన్న!"

"ఏదీ -ఆవిడన్నోసారి పిల్చుకురండి! సరిగ్గా కనుక్కుందాం!" అన్నాడు జనార్ధన్.

జనార్ధన్ భార్య రెండు నిమిషాల్లో వచ్చింది.

"ఏమే? రుక్మిణమ్మగారితో నువ్వు గవర్నమెంట్ ఉందన్నావా?"

"అవునూ! ఏం?"

"నీ కెలా తెలుసే ఆ విషయం?"

"బాగుందండీ! రోజు రోజుకీ ధరలు పెరిగి పోతూంటే తెలియటంలేదూ? గవర్నమెంట్ లేందే ధరలెలా పెరుగుతాయ్?"

"నిజమే!" ఒప్పుకున్నాడు సాయిరామ్.

"ఓ! అయితే గవర్నమెంట్ ఖచ్చితంగా ఉందన్నమాట!" అంది ఎల్వీరా.

ఆమె రెండు అరటి పళ్ళుతిని చేయి కడుక్కుంది.

మధ్యాహ్నం వరకూ తెలుగు ప్రజల గురించి ఎన్నో ప్రశ్నలు వేసి వివరాలు సేకరించిందామె.

" 1) భర్తలను పశువుల సంతలో కొనుక్కొనుట వీరి ఆచారము. (2) మతాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నియో పిల్లలను కనుట వీరి ఆచారము (3)........."

ఇలా చాలా విషయాలు ఆమె రాసుకుంటూంటే నేను దొంగతనంగా చదివాను (అవన్నీ మరోసారి మనవి చేస్తుంటాను)

మధ్యాహ్నం రెడ్డి ఇంట్లో టీ పార్టీ!

టీ తాగుతూండగా కాలనీ మధ్య వరుసలోని ఇంట్లో పెద్దకేకలు వినిపించాయ్. మరు క్షణం కాలనీ లో చాలామంది అక్కడకు పరుగెత్తారు.

మేమూ, ఎల్వీరా కూడా అక్కడకు చేరుకున్నాం. సంగతేమిటో మాకు ముందుగానే తెలిసిపోయింది.

కిరాతకరావ్ తన భార్యను రోజూ చావగొట్టటం కాలనీలో అందరికీతెలిసిన విషయమే! ఆమెను పుట్టింటినుంచి ఏవేవో ఖరీదయిన వస్తువులు తెమ్మని అతనూ, వాళ్ళమ్మా నానా హింసలు పెడుతుం

టారు.

మేము వెళ్ళేసరికి పూర్తిగా కాలిపోయిన కిరాతకరావ్ భార్య శరీరాన్ని గది తలుపులు పగలగొట్టి బయటకు తీసుకొచ్చారు కొంతమంది.

మరి కాసేపట్లో టాక్సీమీద చావు బ్రతుకుల మధ్య ఊగిసలాడుతోన్న ఆమెని హాస్పిటల్‌కి తీసుకెళ్ళారు కొందరు.

"వాట్ హాపెన్డ్?" ఆందోళన పడుతూ అడిగింది ఎల్వీరా.

"ఆ! మామూలే! కొత్తగా పెళ్ళయింది! భార్యను చంపేస్తే, మళ్ళీ బోలెడుకట్నం తీసికొని పెళ్లి చేసుకోవాలని-అలా చేస్తున్నాడు!" చెప్పాడు జనార్దన్.

"మైగాడ్! మీ వాళ్ళు మనుషులా జంతువులా?" అందామె కోపంగా.

"ఇంటికి చేరుకోగానే పుస్తకం తీసి "తెలుగు ప్రజలిలో చాలా మందికి భార్యలను కిరసనాయిలుపోసి తగలబెట్టుట ఆచారము!''

అని రాసుకుంది. మరి కాసేపు మిగతా ఆచారాల గురించి తనకు తెలియని విషయాలు వివరంగా చెప్పాడు శాయిరామ్.

"మీ తెలుగు సినిమా ఒకటి చూడాలి ఇవాళ!" అందామె కసేపాగి.

"ఓ.యస్. మేమూ సినిమా చూసి చాలా రోజులయింది! పదండి!" అన్నాడు గోపాల్రావ్. అందరం రోడ్డు మీద కొచ్చాం. టాక్సీ ఖాళీగా కనిపించింది. శాయిరామ్ డ్రయివర్‌తో మాట్లాడాడు..

"చాలిస్ రూపయా దేదా!" అన్నాడు టాక్సీ వాడు.

"నలభై ఎందుకు? పదిహేనిస్తా!"



"పంద్రా? పంద్రా రూపయాతో హమ్ ఠీక్ మాంగ్‌నే వాలోంకో దేతే-"

"అతను మాట్లాడేది ఏ భాష?" అనడిగింది ఎల్వీరా

"ఉర్దూ!"

"ఓ! ఐసీ!"

అందరం బస్ స్టాపులో నిలబడ్డాం.

బస్ వచ్చి ఆగింది.

ఫుట్ బోర్డు మీద యాభయ్ మంది వేలాడు తున్నారు.

బస్‌లోపల మాత్రం అన్ని సీట్లూ ఖాళీగా ఉన్నాయి.

మేము ఆ ఫుట్‌బోర్డు మీద జనాన్ని తీసుకుంటూ లోపలి కెక్కడానికి ప్రయత్నించాంగానీ మావల్ల కాలేదు. బస్ వెళ్ళిపోయింది.

"వాటీజ్ దిస్! లోపల ఖాళీ ఉండగా వీళ్ళంతా ఫుట్‌బోర్డుమీదే ఎందుకు నిలబడ్డారు?" ఆశ్చర్యంగా అడిగిందామె.

ప్రజల హాబీ! అందుకే త్వరలో కేవలం ఫుట్‌బోర్డులతోనే కొత్త రకం బస్ తయారు చేస్తున్నారు. చెప్పాడు రెడ్డి.

ఆమె వెంటనే తన పుస్తకం తీసి "ఫుట్‌బోర్డుమీద ప్రయాణించుట తెలుగు ప్రజల హాబీలలో ఒకటి" అని రాసుకుంది

మరో రెండు బస్‌లు ఆగకుండా పోతూనే చివరకు ఓ బస్ ఆపాడు.

"కిదర్ జానా?" అడిగాడు కండక్టరు.

"నారాయణ్ గూడా!"

"కిత్నే టికెట్?"

"ఛే టికెట్-" అంటూ అయిదు రూపాయల నోటు ఇచ్చాక. కండక్టర్ నోటు, వంక చూసి చిరు నవ్వు నవ్వి నాచేతికి నాలుగు రూపాయలు ఇచ్చి వెళ్ళిపోయాడు.

"వాటెబౌట్ టికెట్స్?" అంది ఎల్విరా ఆశ్చర్యంగా.

"సాధారణంగా ఇక్కడ ట్రిక్కెటివ్వరు లెండి! దీసీజ్ నార్మల్" ఫాక్ట్ చెప్పేశాను.

"ఓ మై గుడ్‌నెస్!" అందామె ఆశ్చర్యంగా.

ఆ తరువాత ఆ రష్‌లోనే పుస్తకం తీసి ఏదో రాసుకుంది.

"తెలుగు వాళ్ళు అవినీతి పరులు అని రాసుకుందేమో!" అన్నాడు శాయిరామ్ నా చెవిలో. సినిమా హాలుకి చేరుకున్నాం.

"ఈ హీరో పేరేవిటి?" హాల్ బయట ఉన్న పెద్ద కట్ అవుట్‌ని చూస్తూ అడిగిందామె.

రాజేష కుమార్! తెలుగులో సూపర్ స్టార్! అతను నటించిన సినిమాలకి ఎన్నో అవార్డులు వచ్చాయ్!" చెప్పాడు రెడ్డి.

"ఓ ఐసీ! ఏం సినిమాలవి?" కుతూహలంగా అడిగిందామె.

"అల్లుడే మేనత్త మొగుడు!, సింహం రక్కింది! దగుల్బాజీ వెధవ..."

"ఆగండాగండి!" అరిచిందామె

"ఏమిటి?" అడిగాడు జనార్ధన్ ఆగి.

"అల్లుడే మేనత్త మొగుడు" అంటే ఏమిటి?"

"అంటే ...అంటే సన్ ఇన్లా ఓన్లీ ఈజ్ ఆంట్స్ హజ్ బెండ్"

"అంటే?" మళ్ళీ అడిగిందామె.

"అంటే...అంటే...అదే!"

"కానీ అదెట్లా కుదుతుంది?" మీ తెలుగులో ఆ వరసలు...

"అబ్బె-అలాంటివేమీ చూసుకోరు మా వాళ్ళు! టైటిల్ కొత్తగా ఉండాలి. [illegible]

[illegible]

"మిగతా అవార్డు ఫిలింమ్స్ ఏవిటి?"

"సింహం రక్కింది, దగుల్బాజీ వెధవ తీటగాడు"

"దగుల్బాజీ! వాటీజ్ దగుల్బాజీ..."

"అంటే వట్టి రోగ్ అన్నమాటండీ!"

"వెధవ అంటే?"

"అంటే వట్టి వెధవ అని అర్థం!"

గోపాల్రావ్ టికెట్లు తీసుకొచ్చాడు.

"తీటగాడు" అంటే ఏమిటి?" అడిగింది ఎల్విరా.

"అంటే... అంటే... తీటగాడేనండీ!" ఆలోచించి చెప్పాడు జనార్ధన్.

జ్యోతి



అన్న అక్షరా
లను అతి కష్టం మీద చదివించి ఎల్వీరా
"తెడ్డిపాలెం గిడ్డిగాడు" అంటే ఏమిటి"
అడిగిందామె రెడ్డిని.
రెడ్డి ఓ క్షణం ఆలోచించి "ఆ పేరుకి
అర్థం ఏమిట్రా?" అంటూ శాయిరామ్‌ని
అడిగాడు.
శాయిరామ్ రహస్యంగా నన్నడిగాడు.
నేను రెండు నిముషాలు ఆలోచించి
"తెడ్డిపాలెం అంటే ఓ ఊరన్నమాట!
అందులో గిడ్డిగాడు! అదీ సంగతి" అని
చెప్పాను.
"ఓ కానీ, గిడ్డిగాడు అంటే ఏమిటి"
మళ్ళీ అడిగిందామె.
నాకేం చెప్పాలో తెలీలేదు." గిడ్డిగాడూ..
మీన్స్....మీన్స్-" అని గోపాలం వ
వేపు చూశాను.
"గిడ్డిగాడంటే ...ఇడి" అన్నాడు
... పదం కోసం వెతు
కున్నా

"ఇడియట్?"
"ఇడంటే అదే...ఇడి! నిజం చెప్పా
...నాకూ సరిగా తెలీదు" అనేశాడు

చివరకు,
"అయ్ టూ డోన్ట్‌నో!" అన్నాడు జనా
ర్దన్.
"వ్వాట్! గిడ్డిగాడు — తెలుగు పద మే
కదా!" అడిగింది ఎల్వీరా.
"అఫ్‌కోర్స్ అఫ్‌కోర్స్-" అన్నాం
అందరం!

"మరి మీ మదర్ టంగ్ కూడా
కదా!"
"అఫ్‌కోర్స్ అఫ్‌కోర్స్..."
"మరి మీ మదర్‌టంగ్ తెలుగయి
ఓ తెలుగు పదానికి అర్థం తెలీదా?
బాడ్!" అందామె పుస్తకం తీస్తూ
"అగండాగండి! నిజానికిది తె
కాదండీ."
"మరేభాష?"
"ఊసలేభాషా కాదండీ! అర్థంలేని మ
మరి ఈ సినిమాకు కూడా ఆవార్డు వచ్చి

...జూట్లిపిలిం అన్నా
ఇలాంటి సినిమాకు అర్థం లేని పే
పేరు పెట్టారా?"
"మా తెలుగు సినిమాలు అంతేనండీ
సాధారణంగా టైటిల్‌కి అర్థం ఉండదు
ఆమె వెంటనే పుస్తకంలో ఏదేదో రాసు
కుంది.
"ఇందాక సింహం రక్కింది" అనే

అనేది మరో అవార్డు పిక్చరన్నారు కదా! దానర్థం ఏమిటి?"

"అంటే హీరో సింహం అన్న మాటండీ! అతను అందరినీ రక్కేస్తూంటా?"

"అంటే అడవి మనిషా?"

"కాదనుకోండి! నాగరీకుడే గానీ రక్కేస్తుండటం వాడికిష్టం!"

"కానీ చేతుల్తో మామూలుగా ఫైట్ చేయవచ్చు కదా! రక్కటం ఎందుకు?"

"టైటిల్ ఎలా ఉంటే అలాచేస్తారండీ మా తెలుగు హీరోలు! అలా చెయ్యక పోతే జనం చూడరు!"

"అవునండీ!" వేటకుక్క అనే పిక్చర్లో మొదట్నుంచీ చివరి వరకూ హీరో విలన్లు అందరినీ కుక్కలా కరుస్తూనే ఉన్నాడు "రాబందు రాక్షసి" సినిమాతో హీరో నోటితో అందరినీ చీల్చి తినేశాడు. భల్లూక భస్మం సినిమాలో హీరో భల్లూకంలా నడిచి గోళ్ళతో పొడుస్తుంటాడు "

"వెరీ స్ట్రేంజ్ "అందామె తన పుస్తకం తెరుస్తూ.

"తప్పదండీ! అడవి మృగాల పేర్లకే ఎక్కువ గిరాకీ! వాటికోసమే జనం ఎగబడతారు గానీ మా హీరోల కోసం కాదు" సిగ్గుబడుతూ చెప్పాడు గోపాల్రావ్.

-ఆమె పుస్తకంలో ఏదో రాసేసింది.

సినిమా మొదలయింది.

హీరో విలన్లు ఫైటింగ్ మొదలుపెట్టారు..

"ఏమిటి వాళ్లెందుకిలా కొట్టుకుంటున్నారు?" ఆత్రుతగా అడిగింది ఎల్వీరా.

"సాధారణంగా ఫలానా కారణం అంటూ ఏమీ ఉండదు? ప్రతి పావుగంటకు ఓ ఫైటింగు ఉండటం మామూలే!"

ఆ సీనయిపోయింది.

హఠాత్తుగా హీరో హీరోయిన్ వెనుకపడి పాట మొదలెట్టాడు.

"వంగతోటలో వంగమాకు- దొండతోటలో పండబోకు. రెండూ జాగ్రత్త పిల్లా..."

జనం కుర్చీల్లోనుంచి తప్పట్లు కొట్టారు.

"వాటిజ్ దట్ "ఆశ్చర్యంగా అడిగింది ఎల్వీరా

"ఆపాట సాహిత్యం వాళ్ళకు నచ్చింది కాబోలు..."అన్నాడు శాయిరామ్

"దానర్థం ఏమిటి?"

మాకేం చెప్పాలో తెలీలేదు.

"అది డబుల్ మీనింగు సాహిత్యం"

"అంటే?"

"అంటే రెండర్థాల సాహిత్యం అన్న మాట. ఒకది మంచిది,రెండోది బూత

"మై గుడ్‌నెస్! అలాంటి సాహిత్య మీ తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారా

"అందరూ కాదండీ! చాలామంది

ఆమెను సరిచేసాడు జనార్దన్.

"మరి అలాంటి చెత్తసాహిత్యం మీ గవర్నమెంట్ బాన్ చేయదా?"

"గవర్నమెంట్ ఉందో లేదోఖచ్చితంగా తెలీదు రదండీ-రేపు మా ఆఫీసులో అడిగి..."

"అయినా అది సెన్సార్ వాళ్ళు చేయాల్సిన పని కదా !"అన్నాడు రెడ్డి.

"మరి చేయరే" అడిగింది ఎల్వీరా.

"వాళ్ళకి పాపం సాహిత్యం తెలియదండీ! అసలు చాలామంది సెన్సార్ మెంబర్లకి తెలుగుకూడా రాదు! వచ్చిన కొద్దిమందీ కూడా బూతు యాక్షనే

అభ్యంతర కరమయిన సాహిత్యం అను కుంటారు "

"అదేమిటి అంత తెలివి తక్కువ వాళ్ళను సెన్సార్ మెంబర్లుగా ఎలా వేస్తారు?"

"అది సరిగ్గా తెలీదుగానండీ, మొత్తానికి అలాగే మానేజ్ చేస్తారు–"

మరికొంత సినిమా అయింది.

హఠాత్తుగా జనం పెద్దఎత్తున హర్షధ్వానాలు చేశారు.

"వాటీజ్ దట్! వాట్ హాపెన్డ్?" ఆశ్చర్యంగా అడిగింది ఎల్వీరా.

"మరేంలేదు! కెమేరా హీరోయిన్ బొడ్డుమీద ఫోకస్ అయింది అందుకని"

"[illegible] స్క్రైబ్ యూ ఆర్ [illegible]"

[illegible] ముఖం పెట్టి అందామె

[illegible] హీరో గ్రూప్ డాన్స్–

[illegible]

[illegible]


" [illegible] అర్థం " అడిగింది ఎల్వీరా

"[illegible] అర్థం ఏమీ లేదండీ!"

"మరి వాళ్ళలా తప్పట్లూ, ఈలలూ ఎందుకు వేస్తున్నట్లు?"

"ఏమో తెలీదుగానీ–ఎప్పుడూ ఇలాంటి పాటలకు వేస్తుంటారు."

"అంటే మీ తెలుగు పాటల సాహిత్యమంతా బూతుతోగానీ, అర్థంలేని మాటలతో గానీ ఉంటుందన్నమాట! మరి నేను చదివిన పుస్తకాల్లో తెలుగు కవిత్వాన్ని గురించి అంతగొప్పగా రాశారేమిటి!" అంటూ పుస్తకంతెరచి "తెలుగు అప్రజల సాహిత్యమంతా అర్థం లేని



ఒకవేళ అర్థం ఉంటే అది బూతుది" [illegible] రాసుకుంది

పాట అయిపోయింది,

కామెడీ [illegible] వచ్చారు.

హీరో ఆమె దగ్గరకెళ్ళి "నాకు అందిస్తావా" అన్నాడు

జనమంతా ఘొల్లున నవ్వారు

"ఏమిటి మళ్ళీ నవ్వుతున్నారు?"

"బూతుడైలాగండీ!" సర్ది చెప్తూ అన్నాడు [illegible]

రెండు నిమిషాలపాటు బూతు మాటలు మాట్లాడాక పాట మొదలయింది.

"మన తనువులు కలిసే దెక్కడ?" పాటలోనే ప్రశ్నించింది హాస్యనటి.

"ఇక్కడా?" అంటూ పెదాలు చూపించాడు కమెడియన్

కాదు! అందామె

"ఇక్కడా?" అంటూ ఆమె గుండెలు చూపించాడతను. ప్రేక్షకులు మళ్ళీ అరుపులు, ఈలలు

శరీర భాగం చూసి
హర్షంతో కేకలు వేసి
ని చేశారు
హీరోయిన్ తాలూకూ
పటానికి విలన్ అర్థ
గదిలో కొచ్చాడు.
ఊరిబయట పుట్టలో
ఎనభై కిలోమీటర్ల
కొచ్చి, కిటికీలో
ల మీద ఎగిరి
న్న విలన్ చేతిని

కింద పడ్డాడు.
చ్చి ఆ దృశ్యం
్యయంగా నిమిరి

" అసహనంగా

ండీ! గొర్రె
, గాడిదలు,
లు, ఇవన్నీ
రన యాక్షన్
గానీ, హీరోకి
చంపి పారే
న్.
ఆ మధ్యనో
ంకు తూనీ
మ్ వెళ్ళినా
నే అంటి

చేయబో
బాధలు పడుతు, ...
కొంచే ఆరెండు తూనీగలూ ఆవిషయం తెలుసుకుని, కోపంగా ఎదిరి, విమానాల్లా వాడిని ఛేజ్‌చేసి చివరికి వాడిమీద పడి రెండు కళ్లు పీకేస్తాయ్- కేవలం ఆ సీను కోసమే నూట ఇరవై ఆ(రోజులుఆడింది ఆసినిమా!" చెప్పాడు శాయిరామ్.

"ఇంకవెళ్దామా?" అడిగింది ఎల్వీరా.

హఠాత్తుగా హాల్లో ఉన్న ఆడాళ్ళందరూ వెక్కి వెక్కి ఏడవడం మొదలు పెట్టారు.

"ఏమయింది? వాళ్లెందుకుఏడుస్తున్నారు. ఖంగారుగా అడిగింది ఎల్వీరా!

"ఆడాళ్ళు ఏడవటానికని ఆఖర్లో సెంటిమెంట్ సీన్లు పెడతారండీ! భర్త కాళ్ళ కళ్ళ కద్దుకొంటూ ఏడ్చేసీన్లు, భర్తామెను చాపగొట్టి పీక పిసుకుతున్నా "పతియే ప్రత్యక్షదైవం—ఆ దైవం కాపురం చేయుటయే అత్యంత ప్రియం" అని పాడటం తననొదిలేసి ఇంకో స్త్రీతో సంసారం చేస్తున్న భర్త కోసం, జీవితాంతం పాటలు పాడుతూ ఎదురుచూడటం—భర్త ఇంకె వర్నయినా ప్రేమిస్తే—తనే వాళ్ళిద్దరికీ పెళ్ళి చేయడం-

"చాలు! చాలు అంది ఎల్వీరా వికారంగా మొఖం పెట్టి.

"అయినా మగాడిని ఇక్కడి స్త్రీలు దేవుడు అంటారేమిటి? ఇది నేనెక్కడా చూళ్ళేదు-" అందామె.


"నేను చూశాను" ...

"ఎక్క ... డ?"
"ఏమో ... గుర్తులేదు!" అంటూ తప్పించు
కున్నాడ ... స.
అందరం ... హాలు బయట కొచ్చేశాం. రోడ్డు
మీద ట్రా ... ఫిక్ అంతా ఆగిపోయివుంది.
"మళ్ళీ ఏ ... మిటి? రోడ్డుమీద పెళ్ళా?"
చిరాకుగా ... అడిగిందామె.
గోపాల్రావ్ ... జనంలోనుంచి ముందుకు
చొచ్చుకెళ్ళి ... సంగతి కనుక్కొచ్చాడు
ఏదో సబ్బు ... కంపెనీ వాళ్ళు-కొత్తగా
తయారు చే ... సిన సబ్బు పబ్లిసిటీ కోసం
వంద తాబేళ ... ను అలంకరించి రోడ్డుమీద
బాండ్ మేళ ... తో ఊరేగింపుగా నడిపిస్తు
న్నారు. పాప ... , తాబేళ్ళు కొంచెం స్లో
కదా! అందుకని ... ట్రాఫిక్ నిలిచిపోయింది!
గంటసేపటి త ... ర్వాత తాబేళ్ళు పదిగజాల
దూరం ... మీటర్ దాటాయి.
ఆ తాబేళ్ళ వెన ... కే వెళ్తున్న బస్ ఎక్కాం
అందరం.

"ఇలా ఆ సబ్బు ... కంపెనీ వాళ్ళు ట్రాఫీ
క్కంతా జామ్ ... చేసేస్తుంటే మీ పోలీ
సులేం చేస్తున్నారు ... ?" అడిగింది ఎల్వీరా.
"పోలీసులా? అవ ... ను! నిజమే! పో...
సులేంచేస్తున్నారు?' ... " అన్నాడు రా...
ఆలోచిస్తూ.
"పాపం! పోలీసులే ...
శిరీకేది? ...
కా ...
... చరే డాన్సు
... యినా ఓ స్పా ...
... యండి వీడియో ప్లా ...
వేయించాలి. ఎవరి ...
ఎదురు తిరిగితే దొంగ ...
వాళ్ళ అభిప్రాయాలతో

... టు' అని అరచి కాల్చి
పాళ్ళను ...
పారేయ్యాలి-"
మా బస్ రాత్రి పన్నెండింటికి తాబేళ్ళ
ఊరేగింపు ముగిశాక, స్పీడ్‌గా పరు
గెత్తి మమ్మల్ని కాలనీకి చేర్చింది!
అందరం రాళ్లు తక్కువగా ఉండే
గోధుమ రొట్టెలు తిన్నాం.
"అబ్బ! నిదరొస్తోంది! గుడ్‌నైట్" అంది
ఎల్వీరా.
"అప్పుడే గుడ్‌నైట్ చెప్తున్నావేమిటి?
రెండింటి వరకూ మేలుకోవాలి కదా!"
అన్నాడు గోపాల్రావ్
"ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగిందామె
"రెండింటికి దొంగలొస్తారు ఊరిబయట
కాలనీలకు! వాళ్లొచ్చే టైముకి తలుపులు
తెరచిఆహ్వానించక పోతే కాల్చి చంపే
స్తారు-"
"దొంగలకోసం తలుపులు తెరచి ఆహ్వా
నించాలా? ఎంత ఘోరం!"
"ఒకప్పుడు చాలా ఘోరమే ననుకోండి!
కానీ ఇప్పుడు అలవాటయి పోయింది."
"మరి పోలీసులేం జేస్తు ... సారీ! ఇందాక
... గు కదా!"
... లనీలో ఓ ఇంటికి దొంగ
అందరం గుడ్‌నైట్
... దే-బయట నుంచి

... ది మాస్టారూ?
... ల్వీరా.
... ష్ అందరికీ
... టి. రామచంద్రం
ఆది.



ఫేపరు కొంటాడు పేపరు రాగానే పక్కింటి అతను తీసుకుంటాడు, ఆ తరు వాత ఆ పక్కింటి అతను అలా తిరిగి తిరిగి ఎక్కడో ఉండి పోతుంది రాత్రి ఎనిమిదింటికి ఆఫీసు నుంచి వచ్చాక పేపర్ కోసం గాలింపు మొదలు పెడ తాడు రామచంద్రం ఇంటింటి ముందు నిలబడి "పేపరు ఎవరి దగ్గరుంది మాస్టారూ!" అని పేపరు దొంకే పడికూ అరుస్తూ తిరుగుతాడు, కానీ ఇప్పుడా విషయం చెప్తే ఎల్వీరా తన పుస్తకంలో

"తెలుగు వాళ్ళు పక్కింటి వాళ్ల పేపర్ చదవటమే కాకుండా, అది మళ్ళీ తిరిగి ఇవ్వరు''

అని రాసుకుంటుంది

అందుకే మేము నిజం చెప్పలేదు.

"అతనెవరో పిచ్చాడు లెండి! రోజూ అలాగే అరుస్తుంటాడు" అని చెప్పాను,

అప్పుడే పోలీస్ వ్యాన్ మైక్‌లో ప్రకట నలు చేస్తూ కాలనీలో కొచ్చింది.

"జంటనగరాల్లో కల్లోలాలు జర గటంవల్ల రేపు ఉదయం ఆరుగంటల నుంచి నిరవధికంగా కర్ఫ్యూ విధించడ మైనది! ప్రజలందరూ గమనించ ప్రార్థన"

"కర్ఫ్యూనా?" ఆందోళనగా అడిగింది.

"అది మామూలే లెండి! మేము తరచు కర్ఫ్యూలోనే ఉంటాం!" అన్నాడు సాయి రామ్.

"ఆమె వెంటనే తన పుస్తకంలో

"తెలుగు ప్రజలు ఎక్కువ కాలం కర్ఫ్యూలోనే గడుపుదురు"

అని రాసుకుంది

''ఇంక నిద్రపోండి" అన్నాడు రెడ్డి

''నోనో! నేను ఇప్పుడే ఎయిర్ పోర్టు కెళ్ళిపోతాను—" అందామె

"అదేమిటి"

"నా స్టడీ అయిపోయింది! ఇంకిక్కడ ఒక్క క్షణం కూడా ఉండలేను!" అంది

అందరం ఆమెతో పాటు ఎయిర్‌పోర్ట్‌కు బయల్దేరాం

టాక్సీవాడు ''సౌరుపయా దేనా" అన్నాడు

"అస్సీరుపయా" అన్నాడు గోపాలరావ్

చివరకు బేరం కుదిరింది.

ఎల్వీరా పుస్తకం తెరిచి

''తెలుగు ప్రజలు ఉద్ధా దురు''

అని రాసుకుంది. మేము చూసి కూడా చూడనట్లు ఊరుకున్నా

దీపశిఖ

ఏ. శ్యామలారాణి

ఎవరికీ ప్రమాదకరమైన దెబ్బలు తగలలేదు కాని, నా కాలు ఫ్రాక్చరయింది అంతే నేనందరిలా మామూలుగా లేచి తిరగబోయే సరికి నాలుగైదు నెలలు పట్టింది పామిష్ట్ మామయ్య తరచు గుర్తొచ్చేడు
ఆయన జోస్యం నిజం కారాదని ఎంతగా అనుకున్నా ఈ విధంగా ముందు విఘ్నం కలిగింది అయినా నాలోనూ, నాన్నగారిలోనూ పట్టుదల చావలేదు.
నా తోటి వాళ్లంతా పై చదువులకు వెళ్లి పోయారు. నేనిక వాళ్లకి జూనియర్ నవలేను. నాకది బాధాకరంగా ఉంది. అలాంటప్పుడు నాకో మంచి ఆలోచన వచ్చింది- పై రాష్ట్రాల్లో ఎక్కడైనా చదవాలని మన రీతి రివాజులే కాక, బయట ప్రపంచం ఎలా ఉంటుందో కొన్నాళ్ళపాటు చూడాలని.
నా చదువిలా అర్థాంతరంగా ఆగిపోయినందుకు అమ్మ అట్టే బాధపడలేదు ఆమె కోరేది వేరు
అలాంటి పరిస్థితిలో నే నెవ్వరికీ చెప్పకుండా కొన్ని యూనివర్సిటీలకు అప్లైచేసాను. ముందుగా నాకు బెనారస్ హిందూ యూనివర్సిటీనుంచి సీటు వచ్చినట్లు తెలిసింది అప్పుడు చెప్పేను ఇంట్లో.

* జరిగిన కథ *

ఆమె పేరు దీపశిఖ ... తన కళ్ళ ముందే, మనసు ముందే కారు జర్రున సాగి పోయింది... ముకుల్ చక్రవర్తిని గురించిన తలపు గతంలోకి తీసుకెళ్ళింది దీపశిఖని...గారాల ముద్దుల పట్టీ తను... పామిస్ట్ మావయ్య తన చెయ్యి చూసి చదువు సంగతి చెప్పనే లేదు... అమ్మకీ నాన్నకీ తనకీ భవిష్యత్తు మీద ధీమా! గుడికి బయల్దేరిన కార్లో తనూ, అమ్మా...కారు చటుక్కి ఢీ!

నా పట్టుదల నాన్నగారి సహాయం నాకే లభిస్తుందన్న విషయం తెలిసిన అమ్మ ఏమీ అనలేదు కానీ నాన్నగారే ససేమిరా వెళ్ళడానికి వీల్లేదన్నారు అదే పెద్దవింత అయితే నేను చదవటం ఇష్టంలేకకాదు, నన్నువదిలి ఉండాలన్నది ఆయన బెంగ మా ఇద్దరికీ ఏకీభావం కుదరనప్పుడు యధాప్రకారం నేను చేసేపని చేసాను అమ్మని శరణుజొచ్చాను. అమ్మది వెన్నలాంటి మనసు ఏం చెప్పిందో ఎలా ఒప్పించిందో కాని సరే అన్నారు

"కాలువిరిగి పాపం అన్నాళ్లమంచాని కతుక్కుపోయిన మీ దీపూ పాపం నోరువిడిచి ఈ ఒక్కకోరిక కోరితే కాదంటావా! అని ఉంటుంది బహుశా"

ఎప్పుడూ నాదీ, నాన్నగారిదీ ఒకేమాట నాకోసం అమ్మా, నాన్నగారూ ఏకాభిప్రాయానికి రావటం నా అదృష్టంగా తోచి నన్ను నేనే అభినందించుకున్నాను. "మొత్తానికి సాధించావురా! బాగానేఉంది కాని, మొదటిసారిగా నువ్వు ఇల్లువదిలి వెళ్తున్నావు. బెనారస్ వెళ్ళినా, బెర్లిన్ వెళ్లినా ఒక్కసంగతి ఎప్పుడూ గుర్తుంచుకో నాకూతుర్నని మాత్రం మర్చిపోకు" అన్నారు నాన్నగారు నాకు నవ్వొచ్చింది,

నాప్రయాణానికి అన్ని ఏర్పాట్లు జరిగాయి

తీరా వెళ్ళేముందు ఏదో సన్నని దిగులు,

తొలిసారిగా గూడు విడిచి వెళుతున్న పక్షిలా ఉంది నాపరిస్థితి అయినా వెళ్ళాలన్నా ఆరాటం. ప్రామిస్ మామయ్య మాటను వమ్ముచేస్తున్నానన్న సంతోషం

కాలేజీలో చేరాక ఇందు ఆరిందలా తయారయింది, కాని, అమ్మ నాన్నగారినీ దానికి అప్పజెప్తుంటే పసిపిల్లలా బావురుమంది


బండి కదలబోతుంటే నాన్నగారి కళ్ళల్లో నీటిజీర! ఆయనని బాధించి ఎందుకు వెళుతున్నానా అనిపించిందొకసారి

"మీనాన్నగారెంత ధైర్యవంతులో చూడు! నాకు సహాలక్ష పారాలు నూరిపోసి చివరికి నిన్నిప్పుడే ఏదో అత్తవారింటికి పంపేస్తున్నట్టుగా....."

అమ్మ నవ్వుతుందో, ఏడుస్తుందో మసకబారిన నాకళ్ళకి సరిగా కనిపించనేలేదు. బండి ప్లాట్ఫాం దాటిపోయింది

అతి పురాతనమును, అత్యాధునికతను ప్రతిబింబించే కాశీపట్నం నాకెంతో నచ్చింది అతి స్వల్పకాలంలోనే నేనా వాతావరణానికి అలవాటు పడిపోయాను

అనుభా మిత్రా అనే బెంగాలీ అమ్మాయి బెంగాల్లోని చందన్నగర్ నుండి వచ్చింది. పచ్చనిఛాయతో, విశాల నేత్రాలతో నన్నిట్టే ఆకర్షించిన అనూభా



కాశ్మీర్ కీ రంగ్ బెంగాల్ కి ఢంగ్ అన్నమాటకి సరిగ్గా సరిపోయేది మేమిద్దరం ఒకే రూములో ఉండేవాళ్ళం కొద్దికాలంలోనే మామధ్య మంచి స్నేహం కూడా చోటు చేసుకుంది

"మనస్నేహానికి గుర్తుగా మనం ఒకరి భాషనొకరు నేర్చుకొంటే ఎలాఉంటుంది?" అందొకమారు అనూ. నేనూ సరదా పడ్డాను. ఇద్దరం భాషలతో కుస్తీపట్లు ప్రారంభించాము.కొంతవరకూ సాధించాంకానీ ఉచ్చారణ విషయంలో ఇద్దరం చాలా విసుగెత్తి పోవటంచేత ఐకమత్యంగా ఆ ప్రయత్నం విరమించుకున్నాం.

ఒకసారి సత్యజిత్ రే పిక్చర్, 'గోపీగైన్ బాగాబైన్' వేస్తున్నారని నన్ను సాయం రమ్మని పోరు పెట్టింది అనూభా నీ తెలుగుసినిమా ఎప్పుడైనావేస్తే మరినేనూ రావాలికదా!" అని సాగదీస్తే నిజవేననిపించి నేనూ బయలుదేరాను

సినిమాహాల్లో అనూభా, ముకుల్ దా! ఓముకుల్ దా! ఏదికేఏశో! (ఇటు రా) అంటూ సంబరంగా చేతులూపుతూ ఎవరినో ఎలుగెత్తి పిల్చింది

జనాన్ని ఒద్దికగా తప్పుకుంటూ ఓ ఆరడుగుల విగ్రహం మా ముందొచ్చి నిల్చింది ఆ విగ్రహం మగదేకాని ముఖంలో ఆడపిల్లల సొత్తు అనిపించే సున్నితత్వం. అమాయకత్వం కనిపించేయి

అనూ ఊపిరి తీసుకోకుండా కచపిచ, ఏదో తెగ మాట్లాడేస్తోంది ఆ విగ్రహం మాత్రం నన్నే చూస్తోంది

"సారీ, దీపా! ఇతను ముకుల్ చక్రొబొర్తి, ఫేమస్ ఆర్టిస్ట్ అండ్ మ్యుజిషియన్! నేను ముకుల్ దా అని పిలుస్తాను. అన్నట్టు ముకుల్ దా చిన్నప్పుడు మీ ఆంధ్ర

దేశంలోనే గడిపాడట తెలుగు బాగావచ్చు అంది. నాకు ప్రాణం లేచొచ్చినట్టయింది చేతులు జోడించాను.
ఇకనన్ను పరిచయం చెయ్యడం మొదలెట్టింది బెంగాలీ.
"ఈమె నాస్నేహితురాలు. పేరు ఎంత అందమైనదో తెలుసా? అన్నదో లేదో అతను కలువమొగ్గ విడుతున్నట్లుగా పెదవులువిప్పి "సుందర్ కే జా నామ్ దేబే శుందరీ హాబే" అన్నాడు.
"సౌందర్యానికేపేరు పెట్టినా అందంగానే ఉంటుందట?" అనూ నాకు ఇంగ్లీషులో వివరించి చెప్పింది
నాకొక్కసారి వళ్ళంతా పులకించింది నన్నంత మనస్ఫూర్తిగా, బాహాటంగా, ధైర్యంగా నాముఖం ముందు అంతకు ముందెవ్వరూ మెచ్చుకున్న గుర్తు లేదు మెచ్చుకున్నా నాలో అంత సంచలనం కలగలేదన్నది మాత్రం స్పష్టం
టిక్కెట్లు తెస్తానంటూ అతను వెళ్లేడు
"ఏమలా అయిపోయావొక్కసారి?" అంది ఆశ్చర్యంగా అనూ.
"ఎలా?" అన్నాను నా అంతరంగం బయటపడకుండా.
"ఓహ్! ముకుల్ దా అలా అన్నాడనే కదూ! ఏమీ అనుకోకు దీపా! ముకుల్ దా అణువణువునా ఆర్టిస్టే" అంది క్షమాపణ చెప్పుకుంటున్నట్లుగా.
ఆ ఆర్టిస్ట్ పదే పదే నా వంక చూసి ప్పుడల్లా లియని గర్వం కలిగింది నాలో ఎక్కువగా బోధపడకపోయినా సినీమా అయిపోయిందనగానే 'అయ్యో!' అనిపించింది.
ఆ రాత్రి తనకు నిద్ర వచ్చే వరకూ అనూ బాబు ముకుల్ బాబు గురించి చెప్తూనే ఉంది. ముకుల్ బాబుది కూడా చందన్ నగరే ఇద్దరివీ ఎదురెదురు ఇళ్లట అతనికి ఒక్క పినతల్లి తప్ప ఇంకెవరూ లేరట ఆవిడ ఆ ఊరినీ, పాతపడిపోయిన పెంకుటిం టినీ వదలి రాదట— ముకుల్ బాబు గ్రాడ్యుయేట్ చాలా సంవత్సరాలుగా కాశీలో ఉంటూ చిత్రలేఖనం, సంగీతంలో ప్రావీణ్యం సంపాదించాడు. అతనికి మ్యూజిక్ కాలేజీలో ఉద్యోగం— 'బంగాలీ టోలా' లో ఒక చిన్న ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నాడు- వండి పెట్టడానికి వంటామె ఉందట అవీ అతని వివరాలు
"ఎప్పుడూ ఖజాన వేలాడే ఆ సంచీ చూశావూ! దాంట్లోంచి ఇదీ అదీ అని లేకుండా ఏమడిగినా తీసి ఇవ్వగలడు ముకుల్ దా— శాంతాక్లాజ్ లా" అంటూ హాయిగా నవ్వేసి నిద్రపోయింది అనూ
హోరున జడివాన కురిసి వెలిసింది. చల్లని గాలి వీస్తోంది. పరిమళాల్ని మోసు కొస్తోంది. నిర్మలాకాశంలో చంద్రుడు, నక్షత్రాలు తళతళ మంటున్నాయి లేడీస్ హాస్టల్ గది కిటికీలోనుండి నేనలా చూస్తూ ఉన్నానాకాశంలోకి
ఉన్నట్టుండి మంద్రస్థాయిలో గుస గుస గాలిలో వినిపించింది
"శుందర్ కే జా నామ్ దే బే శుందరీ హాబే!"




లింక్ లాబొరేటరీస్ జగదీష్ మార్కెట్ అబిడ్స్ హైదరాబాద్ ఏ ఎస్ 84

నేను ఉలికిపడి వెనుతిరిగి చూశాను
ముకుల్ బాబు లేనే లేడక్కడ !
ఎంత భ్రమ! అరె! ఆ మాట నాపై ఇంత ప్రభావం చూపుతోందెందుకు ?
ముకుల్ బాబు ఎంత సున్నితంగా అన్నాడా మాటని !
ఆ సున్నితం అతని భాషలో ఉందా? భావంలో ఉందా? అదేం కాదు. అతను పలికే తీరులోనే ఉంది. అతనే మాటన్నా అలాగే ఉండేలా ఉంది
"ముకుల్‌దా అణుపణువునా ఆర్టిస్టే!" అను మాట జ్ఞాపకం వచ్చింది
ఏమిటలా మైకంలో పడుతున్నాను నేను!
నేనిక్కడకు వచ్చేముందు నాన్నగారేమన్నారు ?
"బెనారస్ వెళ్లినా బెర్లిన్ వెళ్ళినా ఒక్క సంగతి ఎప్పుడూ గుర్తుంచుకో నా కూతుర్నని మాత్రం మరచి పోకు!"
నాకా మాట గుర్తొచ్చినప్పుడల్లా నవ్వొచ్చేది ఇప్పుడు చికాకు వేస్తోంది. పడుకుందా మంటే నిద్ర రాదు కోయిల కూస్తోందెక్కడో
కీట్స్ గుర్తొచ్చాడు
"వజ్ ఇట్ ఎ విజన్ ఆర్ ఎ వేకింగ్ డ్రీమ్ ?
ఫ్లెడ్ ఈజ్ దట్ మ్యూజిక్ - డు ఐ వేక్ ఆర్ స్లీప్ ?"
"వేదాలు వల్లె వేస్తున్నావా ? ఈ అర్ధ రాత్రి వేళ!" నిద్రలోంచి లేచి చికాగ్గా అరి చింది అనూ నా నోరు మూతబడింది

♦ ♦ ♦

వారం రోజులు గడిచాయి. నేను బుద్ధిగా చదువులో పడ్డాను. ఆ రోజు అమ్మ ఉత్తరం వచ్చింది ఆ రోజే నాన్నగారి పుట్టిన రోజని అమ్మ రాస్తే గుర్తొచ్చింది నాకు ఆరోజు తప్పక కాశీ విశ్వనాథుని దర్శనం చేసి నాన్నగారి కోసం ప్రార్థించ మని మరచిపోవద్దని మరీ మరీ రాసింది. ఆ సంగతే అనూతో చెప్పేను. సరే వెల్దాం అంది.
సాయంకాలం వరకు మాకు క్లాసులతో తీరలేదు ఐదు దాటేక వార్డెన్‌కి చెప్పి ఇద్దరం విశ్వనాథగలీ బయలు దేరాం అమ్మ విన్నపాలన్నీ ఆ దేవుడికి వినిపించేసి తిరుగు ముఖం పట్టేను అప్పటికే చీకటయిపోయింది
అనూ గాజులు, పూసలు చేతి రుమాళ్ళు కొంటూ మరీ ఆలస్యం చేసింది ఎలాగో గా బలవంతం మీద ఎనిమిది గంటలకు రిక్షా ఎక్కేం.
గొధేలియా జంక్షన్, మదన్‌పురా దాటేం టక్కున కరెంటు పోయింది. చీకటంటే నాకే భయమనుకుంటే అనూ నన్ను పట్టుకుని వణకడం మొదలెట్టింది
"ఏం చేద్దాం!" అన్నాను బితుకుగా.
అనూ రిక్షావాడిని ఆగమని ఓకేకేసి ఓరూపాయి తీసి వాడి చేతిలో పడేసి 'చలో చలో' అని తొందర పెట్టింది నన్ను. అంత ధైర్యంగా ఎటు లాక్కు పోతుందో



నాకేమీ అర్థం కాలేదు.

నాలుగు బారల దూరంలో ఉన్న ఓ ఇంటి మెట్లెక్కుతున్నాం

"ఎక్కడికట!"

"ష్! నాతోరా నీకే తెలుస్తుంది"

చాలా మెట్లెక్కేం పైన చిన్నగదిలోనుండి గుడ్డి వెలుతురు కనిపిస్తోంది.

"అఖ్యా సాతిశయజ్ఞాతా షడధ్వాతీత రూపిణీ
అవ్యాజ కరుణామూర్తి రజ్ఞాన ధ్వాంత దీపికా"

ఆ కంఠం ముకుల్ బాబుది!

నా కెందుకో చెప్పలేని ఆనందంతో అనుభాని ముద్దుపెట్టుకోవాలనిపించింది.

గడియో క్షణంలోనో ఆరిపోవడానికి సిద్ధ గా ఉన్న కొవ్వొత్తి వెలుగులో కళ్ళు మూసుకుని తన్మయత్వంగా చదువుకుంటున్న ముకుల్ బాబుని చూస్తూ నెత్తి కొట్టుకుంది అనుభా

"చూశావా? ఇదీ వరస. ఇలాగే దొంగలెవరయినా దూరొచ్చు!"

అనూ కంఠం విని చట్టున కళ్ళు తెరిచి ఆనందంగా కంగారుగా, 'ఆసుక్...ఆసుక్ (రండి-రండి) అన్నాడు అతను

"నీ మర్యాద బంగారమాయే. తొందరగా మరో కాండిల్ వెలిగించు. ఇది ఆరిపోయేలా ఉంది. చీకటంటే నా కసలే చచ్చేంత భయం" అంది భయంగా

"ఇంకెక్కడి చీకటి? దీపశిఖ వచ్చాక అంధకారం ఎక్కడుంటుంది?" అతను నన్నే చూస్తూ అంటున్నాడు.

"బస్ కరో శాయిరీ! కవిత్వంతో కాంతి రాదు గాని ఓ కాండిల్ వెలిగించు వేగం!" అంది దురుసుగా

"లేదు" అన్నమాట అతని నోట పూర్తిగా రాకుండానే జిగ్గన లైట్లు వెలిగాయి.

"పదపోదాం" అంది అనూ.

"ఎందుకొచ్చినట్లు? ఎందుకు వెళ్తున్నట్లు?" ముకుల్ బాబు అడిగేడు.

"లైట్లు పోయాయి భయం వేసి వచ్చాం లైట్లొచ్చాయి వెల్తున్నాం సరా?"

"అంటే మీరు నా కోసం రాలేదన్న మాట!" అతని కంఠంలో సన్నని జీర.

"అనూ! నువ్వు చాలా కర్ట్‌గా మాట్లాడతావు!" అన్నాను మెల్లగా అనూతో.

"కాదు-కరెక్ట్‌గా!" గమ్మత్తుగా నవ్వేసింది

"కూర్చోండి" నాకేసి అర్థింపుగా చూసాడతను.

"వెళ్ళాలి తొందరగా" అనుకి భయపడుతూ అన్నాను

"ఆకలేస్తోంది కూడానూ!" నవ్వుతూ సాగదీసింది అనూభా

"నా ఆతిధ్యం స్వీకరిస్తే సంతోషిస్తాను!" తెలుగులో అన్నాడు ముకుల్ బాబు. అనూభాకి బోధ పడింది.

"ఏముంది ముకుల్‌దా నీ ఆతిధ్యం! 'సెరగసిదా! సుఖారోటీ రసగుల్లా అంతేగా? రబిడీయేనా ఉంటే సరేనందును. ఆఁ... రబిడీ అంటే జ్ఞాపకం వచ్చింది దీపా! ఇప్పుడే వస్తానుండు పక్కనే సుఖిరామ్ దుకాణంలో రబిడీ చాలా బాగుంటుంది పట్టుకెల్దాం" కదలబోయింది అనూభా.

"అనూ సుఖిరామ్ పిల్లిని పెంచుతున్నాడు జాగ్రత్త!" అన్నాడు ముకుల్‌బాబు కవ్వింపుగా అనూభా కళ్ళు కొంచెం నీలంగా ఉంటాయి ఆ 'పిల్లి' అందుకు సంకేతమై ఉంటుంది ఆ మాటకూడా ఎంత మృదువుగా అన్నాడతను!

'హుఁ' అంటూ చక చకా మెట్లు దిగి పోయింది అనూ.

ముకుల్ బాబుని మళ్ళీ కలుసుకున్నందుకు నాకు చెప్పలేని సంతోషంగా ఉంది

"దీప్ శిఖా జీ! ఒక్కమాట చెప్పనా?" తన్మయత్వంతో చూస్తూ అన్నాడు ముకుల్ బాబు.

'ఊఁ' అన్నా నేను తెప్పరిల్లి.

"మీరీవాళ నా ఇంట్లో అడుగు పెడితే మా ఇలవేల్పు జగద్ధాత్రిమాఁ నన్ను కరుణించి వచ్చినట్లుంది నాకు చాలా ఆనందంగా ఉంది."

"నాకు మాత్రం కోపంగా ఉంది!" అన్నాన్నేను.

"నేను తప్పు మాటన్నానా?" అతని ముఖం ఎర్రబడింది దోషిలా చూసాడు.

"జీ,జీ అంటూ మన్నించటం తప్పే. దీపా అంటే సంతోషిస్తాను."

'దీపా' అనూకింద నుండే కేక వేస్తుంది.

'నెళ్తాను' అనబోయి 'వెళ్ళనా?"అన్నాను

రమ్మన గలనే గాని వెళ్ళమనలేను దీపా!" 'దీపా' అన్న పిలుపు పూలమాలతో

ఒక యువకుని ప్రత్యేకానుకూలము



మీ జీవిత భీమా కొరకు మీరు తక్కువ చెల్లిస్తారు

త్వరలో మీపై ఎవరో ఒకరు ఆధారపడుతారు
మీకు పెండ్లి అవుతుంది పిల్లలు పుడతారు
కనుక ఈ రోజో రేపో మీరు జీవిత భీమా పాలసీ
తీసికొనవలసి వుంటుంది – వాళ్ల రక్షణకొరకు
త్వరగా తీసికొని తక్కువగా చెల్లించండి
(ప్రీమియము చిన్నవయస్సులో వున్నవాళ్లకు
తక్కువగా వుంటుంది)

మీరు పరిపూర్ణమైన ఆరోగ్యముగ వున్నప్పుడే
భీమా వేయుటకు మంచి తరుణము ఆరోగ్యము
క్షీణించినప్పుడు వయస్సు ఎక్కువైనప్పుడు
ప్రీమియములు ఎక్కువ ఇతర పొదుపు
ప్రణాళికలన్నీ మించిన ఎన్నో లాభములు కల
లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ యొక్క అధిక్యతను మీ
ఎల్ ఐ సీ ఏజెంటు మీకు వివరిస్తాడు

కన్వర్టబుల్ హోల్ లైఫ్ పాలసీ ఎండోమెంటు
పాలసీ హోల్ లైఫ్ పాలసీ మొదలైన వివిధ
విధములైన లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు మీయొక్క
అవశ్యకతకు సరిపడునట్లు దొరుకుతవి సరియైన
పాలసీని ఎంపిక చేసికొనుటకు మీ ఎల్ ఐ సీ
ఏజెంటు మీకు సహాయపడుతాడు

ఈరోజే అతనినిగాని లేక దగరవున్న ఎల్ ఐ సీ
ఆఫీసులోగాని వివరములకొరకు సంప్రదించండి

భవిష్యత్తులో పెరిగే అవశ్యకతలకు నేడే భీమా చేయండి

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

Rade s/LIC/13 83

బంధించి సన్నని కత్తి సమీపానికి లాక్కుపోతూన్నట్లనిపించింది.

"దీపా!". ఈ సారి మరింత గట్టిగా అరిచింది అనూ. మౌనంగా తలదించుకుని వచ్చేసాను.

ఆ రాత్రికూడా నా కంటికి నిద్రరాలేదు. 'దీపశిఖ వచ్చేక అంధకారం ఎక్కడుంటుంది' అన్న ముకుల్‌బాబు మాట చెవులో సన్నాయి మేళంలా వినిపిస్తూంది. ఎంత చక్కగా అన్నాడు!

మర్నాడు నాన్నగారి దగ్గర్నించి ఉత్తరం వచ్చింది. 'ఎటువంటి ఆకర్షణలకూ లోను కాకుండా శ్రద్ధగా చదువుకుంటున్నాను' అని గుమ్మడి కాయల దొంగ అంటే భుజం తడుముకున్నట్లయింది నా స్థితి. నా సంగతేదో పసిగట్టి నన్ను మందలిస్తున్నట్టే ఉందా ఉత్తరం ఏమీ తెలిసీ రాసింది మాత్రం కాదు.

బలవంతాన ముకుల్‌బాబునుండి మనసు మళ్ళించుకుని చదువులో లీనమవడానికే ప్రయత్నించాను.

◆ ◆ ◆

సుమారు నెలరోజులపాటు ముకుల్‌బాబుని తప్పించుకుని తిరిగాననే చెప్పాలి. ఒక సారి అనూభా 'ముకుల్ దగ్గరకు వెల్తున్నాను- తోడు వస్తావా?' అంటే 'సారీ! చదువుకోవాలి.' అని చెప్పి పంపేశాను. అతన్ని చూడాలన్న బలమైన కోరికను అణచుకుని మనసుతో ఎంతగా పోరాడి అలిసిపోయానో అనూభాకి తెలియదు. ఒకరోజు అతను వచ్చి మా హాస్టల్లో విజిటర్స్ రూమ్‌లో కూర్చున్నాడని తెలిసినా తలస్నానం నెపంతో రెండుగంటల పాటు బాత్‌రూంలో నన్ను నేను బంధించుకొన్నాను.

మరొకసారి అతను వస్తున్నాడని తెలిసీ ,అర్జంటుపనంటూ ముందుగానే ఎటో వెళ్ళిపోయాను. "ఆరోజు ముకుల్‌దా తెలిసో,తెలియకో నీ మనసుని కష్టపెట్టి ఉంటే కనీసం నాతో చెప్పవచ్చుకదా!" అంది అనూభా

నాకు కళ్ళనీళ్ళు తిరిగాయి. అతని సాన్నిధ్యంలో నేనే మతిపోగొట్టుకొంటూన్నందు వలన దూరంగా మసలుతున్నానని ధైర్యంగా చెప్పలేక పోయాను.

తర్వాత అనూ మళ్ళీ ముకుల్‌బాబు ప్రసక్తి నావద్ద తేనేలేదు.నాకుమనసులో రంపపు కోత ప్రారంభమైంది. నా ప్రవర్తనకి కారణం తెలియని ముకుల్ నాగురించి ఏమనుకుంటున్నాడో! అతి సున్నిత హృదయుడతను. నన్ను బాధపెట్టాననుకుని మనసులో కుమిలి పోతున్నాడేమో! అతను ఎప్పుడూ ఆనందంగానే ఉండాలి. ఎలా? ఎలా? నేనేంచెయ్యగలను? ఇదే నా ఆరాటం.

ఒకరోజు నేనూ, అనూ కలిసి ఒక పుస్తకాల షాపుకి వెళ్లేం. అక్కడెవరో అనుకి తెలిసినవాళ్ళు కనిపించి ముకుల్‌బాబుకి ఒంట్లోబాగాలేదని చెప్పేరు. తనగురించి తనే శ్రద్ధతీసుకోని మనిషి ఇంకెలా ఉంటాడంటూ అనుభా గోలపెట్టింది.

హాస్టల్‌కి రాగానే అలా వెళ్లొస్తానంటే 'నేనువస్తాను' అన్నాను పేలగా. ముకుల్

ఎన్నిసార్లు తిన్నా యింకా,యింకా తినాలనిపిస్తుంది



క్రేన్

వక్కపొడి

దీనికి సాటి మరొకటి లేదు.

TARA - CBNPW - 1310 83 - TEL

బాబుని చూడకుండా ఉండలేనని బోధపడింది నాకు. మళ్లీనాన్నగారి హెచ్చరికలన్నీ ఏమూలకో పోయాయ్.

"నేవెళుతున్నది ముకుల్‌దాని చూడ్డానికి!" అంది అనూ భా

"తెలుసు," నంటూ చెప్పులేసుకొని బయలుదేరాను చాలా రోజుల తర్వాత అనూ మళ్లీ నన్ను తన ప్రియస్నేహితురాలిగా స్వీకరించిందారోజు అనిపించింది.

"ముకుల్‌దా మనసెంత సున్నితమో ఆరోగ్యమూ అంతే సున్నితము" అన్నప్పుడు మాత్రం అతనినెలా చూడవలసి వస్తుందోనని భయపడ్డాను నేను.

మేము యునివర్సిటీగేటు దాటుతున్నాం ఒక బ్యానర్‌మీద పడింది నాదృష్టి. గెలుపొందినవారికి పదివేల రూపాయల నగదు బహుమతులు, సంగీతపోటీలు!

"ఆరోగ్యం బాగుంటే ముకుల్‌దా తప్పక వెళ్లేవాడీ పోటీలకు, గెలిచి తీరేవాడుకూడా ఆపైకం వస్తే అప్పులబాధకొంత తీరేది!" అంది అనూ

"అప్పుల బాధా?!"

"ఆ! కొందరు తమపిల్లలకు ఆస్తులకు బదులు అప్పులేఇచ్చి చస్తారు ఏంచేస్తాం అంతా ముకుల్‌దా ఖర్మ! విసురుకుంటూ చెప్పింది అను

మేము ముకుల్‌బాబు ఇల్లుచేరి మెట్లెక్కుతుంటే సితార్ శృతిచేస్తున్న శబ్దం వినిపించింది. మాఇద్దరి ఆనందం చెప్పతరంకాదు

మంచంమీద కూచుని సితార్ మీటుతున్న ముకుల్‌బాబు తలెత్తి మమల్ని చూశాడు అతని పాలిపోయిన ముఖంలోంచి వింత తేజస్సు తొంగిచూసింది ఎంతగాచిక్కినా అతని కళ్ళలోని తళుకు చెక్కుచెదరలేదు అపాదమస్తకం ఎలా అదేపనిగా నన్ను చూస్తున్న ఆ కళ్ళల్లోని ఆరాధన నన్ను మంత్ర ముగ్ధగా చేసింది

"జీవొనే జాతో పూజా హోలోన శారా

జానీహే, జానీ తావో హోయినీ హోగా"

అవీ— అతని నోటివెంట వెలువడిన మాటలు.

'నాపూజ పూర్తికాలేదని నాకు తెలుసు


కానినేను ఓడిపోలేదని కూడా నాకు తెలుసు'

నామనసు మౌనంగా మధురగానం చేసింది.

"మాట్లాడితే కవిత్వాలు వల్లిస్తావుకాని నీకు బుద్ధిలేదు ముకుల్‌దా!" అంది అనూభా. అనూ సాధింపులో ఎంతో ఆనందం ఉందతనికి! నవ్వేడు

"కాకిచేత కబురంపితే రానా!" అంది బాధగా.

"ఇన్నాళ్ళూ, కాకులుకూడా రావడం మానేసాయి అనూ !అన్నంమెతుకైనా కనిపించక పోతే అవిమాత్రం ఎందుకొస్తాయి చెప్పు "



ఉక్రోషంగా **చూసింది** అనూ

"అయినా రోజురోజుకీ బొత్తిగా ఖాతరులేకుండా తయారవుతున్నావు నువ్వు ఉండు మాష్టారికి ఉత్తరం రాస్తాను- నీకువేగంపెళ్ళి చేసెయ్యమని నిన్ను వేధించుకు తినే వొకజీవి లేకపోతే ఇకపై చాలా కష్టం" అంది రుసరుస లాడుతూ.

"చూసావా దీపా? అనూకి నేనంటె ఎంత నిర్దయ! నన్ను తింటూన్న అనారోగ్యానికి వేధించుకు తినే మరొక జీవికూడా తోడుకావాలట!" నవ్వులో సితార్ తంత్రులన్నీ ఒక్కసారిగా మీటాడతను

"సితార్ పట్టుకొనే శక్తయినాలేదు, ఇప్పుడెందుకసలు వాయించాలి?" అంటూ సాధింపుగా సితార్ తీసి పక్కన పెట్టేసింది అనూభా.

"రేపు కాంపిటీషన్‌లో పాల్గొంటున్నాను" అంటున్నాడో లేదో అరచినంత పని చేసింది అనూ, "ఏమిటీ! గెలుద్దామనే!"

ఓడినా, గెలిచినా పోటీకి వెళ్ళి తీరాలి అది చాలాఅవసరం అన్నాడు ముకుల్‌బాబు"

ఆ అవసరమేమిటో అనూ చెప్పనే చెప్పిందిగా

"మీరు గెలిచితీరాలి!" నానోట అప్రయత్నంగా వచ్చిందామాట

"జగద్ధాత్రిమా కరుణిస్తే," అన్నాడు ముకుల్‌బాబు

ఆనందార్ణవంలో నా మనసు ఓలలాడింది.

(సశేషం)

శ్రీ పర్వత పాద ప్రాంతాన పవిత్ర పిరభూమి అది.

జలజల పారే సెలయేళ్లు. ఆకాశంలో పల్లటీలుకొట్టే వల్లంకి పిట్టలు! పురోగమనానికి సంకేతాలయిన సెలయేళ్ళలో ఆకృతి దాల్చినట్లుంది. గుండ్రాళ్లపై గలగల పారుతోంది నాగులేరు

స్వేచ్ఛకు మరోరూపయై విహాయస వీధుల్లో పల్లటీలుకొట్టె వల్లంకి పిట్టలతో శ్రీ పర్వత పాద భూమి జీవచైతన్యమయింది ఆ ప్రాంతమంతా ద్రావిడ గణాలయిన నాగజాతికి ఆవాసాలు





ఒక నాగజాతి యువతి నాగులేటి జలకమాడుతోంది వరదలో చిక్కిన కృష్ణ సర్పంలా విహరిస్తోందామె నల్లని నేరేడు పండు మిసిమిఛాయలు మిలమిల లాడుతున్న శరీరకాంతి ఆమెది.

సుందర తరమయిన విశాల నయనాంచలాలు! ఎత్తయిన చెక్కిళ్ళు ఒత్తయిన తల వెంట్రుకలు! శారీరకమయిన శక్తి సంపన్నతకు సంకేతంలా ఎగువ మూపురం!!

భుజాలు దృఢతరంగా ఉన్నాయి. ఎత్తయిన వక్షోభాగం ఉన్నతోన్నతమయిన శ్రీ పర్వతగిరి శిఖరాల్లా కనిపిస్తున్నాయి. తొడ కండరాలు ఉక్కు ముక్కల్లా కనిపిస్తున్నాయి. పిక్కలు పెరిల్లున ఆకాశంనించి రాలిపడిన పిడుగుల్లా ఉన్నాయి.

మొరటయిన పాదాలు

యధేచ్ఛగా కావలసినంత సేపు ఈదులాడి ఒడ్డుకువచ్చి రవికాంతిలో కురులార్చుకొని, నారచీరలు కట్టుకుందామె ధృఢమయిన శరీరమే సర్వసంపదలవలెఉన్న ఆమెకు ఒండ పూసలు కాక మిగిలిన అలంకారాలు సుగుణాలు మాత్రమే!

సుగుణాలే అలంకారాలుగా కలిగిన ఆమె నాగజాతి గణనాయకుడయిన ముచివింద నాగుడికూతురు ఏకైక సంతానం కావటం వల్ల యధేచ్ఛగా పెరిగిందామె. ప్రకృతిలో ఒక భాగంగా కన్పించే స్త్రీ మూర్తి.

ఆమె పేరు హోమ!

తపనుడి కిరణాలతో శరీరాన్ని తడి ఆర్చుకొని నారచీరలు ధరించాక దూరం నించి ఒక స్నేహితురాలు పరుగెత్తుకు రావటం చూసిందామె దగ్గరగా వచ్చాక అడిగింది నవ్వుతూ! పిచ్చలి ఏమిటా పరుగు?" పిచ్చలి నవ్వుతూ నిలిచిఉన్న వసుహోమను చిరుకోపంతో చూచింది.

"ఈ వార్తలన్ని విన్నతరువాత నీకింకా నవ్వుఎలా వస్తోంది?" అని అడిగింది.

వార్త ఏమిటే? నీకు నచ్చే నాగయువకుడెవరయినా తారసపడినాడా? అని నవ్వుతూనే కోడిగం చేసింది వసు హోమ.

అవేమి కాదుకాని నేనుచెప్పేది జాగ్రత్తగా విను జాతవేదుడనే ఆర్యరాజొకడు ఉత్తరాపథంనించి దక్షిణాపథం మీదికి ఎత్తివచ్చి నాడంట గౌతమిని తరించాడు కష్ణజలల్లో రక్తపంకిలమయన ఖడ్గాలను పరిశుభ్రం చేసుకున్నాడు

అతడింకా దక్షిణాధికి వస్తున్నాడని వార్తలు తెచ్చారు మనవారు. అంటే మనకు ఆర్యరాజుల దాడి ఆరంభమయిందనీకదా అర్థం" అంటూ వగర్చుతూ చెప్పింది పిచ్చలి.

ఆ మాటలు వింటూనే వసుహోమ విశాల సుందర నయనాలు మరింత విశాలం అయినాయి కింసుక పుష్పాలవలె అరుణారుణం అయినాయి ముఖం పూచిన తంగేడు వనంలా అయింది.

"ఏమేమీ! ఆర్యుడా! ఉత్తరాపథం నించి ఉరికి వచ్చినాడా! ఆర్య రాజుల ఆగడాలు అంతకంతకు అధికమవుతున్నాయి. ఈ సారి ఆ రాజుకు బుద్ధి చెప్పవలసిందే. చూడవలసిన పనులు చాలా ఉన్నాయి పద పద!" అంటూ తొందరించింది వసుహోమ.

పరుగు పరుగున వారు గణ ఆవాసానికి చేరుకున్నారు. అప్పటికే నాగులు గగ్గోలు పడిపోతున్నారు. పంటలు పండించుకుంటూ, వేటాడి క్షుత్తును చల్లార్చు

కుంటూ ప్రశాంత జీవనం సాధించే నాగులకు ఈ దురవస్థఏమి అని ఎవరికి వారే దురపిల్లుతున్నారు
వారందరినీ క్షణాలపై ఒకచోటికి సమీకరించింది వసుహోమ
"నాగజాతీయ సౌదరులారా! యువతులారా! ఎందుకలాబెంబేలుపడిపోయినారు? ఒక్క ఆర్యరాజేమి మొత్తం ఆర్య లోకమే ఎత్తివచ్చినా త్రిప్పికొట్టగల చేవ ఈ నాగజాతికున్నది,
మీశక్తి సంపన్న మీకు తెలియదు ప్రతియువకుడు ఒక రుద్రమూర్తి. నాగ రక్తం పంచుకు పుట్టిన ప్రతి యువతీ ఒకభవానీ! మీరంతా నాగజాతీయులు తరతరాలుగా కాపాడుకుటూ నచ్చిన నాగజాతి స్వాతంత్ర పరిరక్షణకోసం. ఆయుధం చేపట్టండి
వన్యమృగాలను వధించినట్లుగానే ఆర్య సైన్యాలపై విరుచుకుపడండి నాగులు బుసకొడితే ఆర్యరాజుల ఊపిరులు ఆగిపోతాయి. ఈ దక్షిణాపథాన్ని పాతాళ లోకమనీ, కళింగనించి కడదాకాఉన్న నాగులు బురదపాములనీ గ్రంథాలలో అభివర్ణించుకొన్న ఆర్యుల అటకట్టించే సుముహూర్తం ఆసన్నమయింది.
సర్రున కత్తిదూసి రణక్షేత్రానికి సన్నద్ధులు కండి," అని ఉచ్చస్వరంతో పిలుపు యిచ్చింది వసుహోమ
అదివిన్న నాగులు విడిగాపడగవిప్పినాయి. కసితో ఖస్సుమని బుసకొట్టినాయి తోకమీదలేచి విలయనాట్యం ప్రారంభించినాయి
"ఔరౌరా! ఆర్యుడా! ఎంతతెగింపు నీకు! నాగుల పడగలపై పాదం మోపాలని ఉబలాట పడుతున్నావా? మృత్యువు కౌగిలిలో నీకు చిర విశ్రాంతి ప్రసాదించనిదే నాగులు నిద్రపోవు. కసిపట్టిన నాగుల కోరలకు నీ భవితవ్యం బలికాక తప్పదు" అంటూ ఆయుధాలు ధరించి బయలుదేరారు నాగజాతి యువతీయువకులు "ఆర్యుడా! నీవుసురు విశ్వాంతరాళంలో విలీనం చేస్తాను ఈఖడ్గంతో నీతల నరికి నాగులేరులో దొర్లిస్తాను అందాకా స్నానము, ఆహారము, నిద్రా వర్జిస్తాను ఇది నా ప్రతిజ్ఞ! ఈ ప్రతిజ్ఞ తీర్చలేకపోతే నేను ముచివిందనాగుని రక్తం పంచుకుపుట్టిన ముద్దుబిడ్డనుకాదు," అంటూ వీరాలాపం చేసింది వసుహోమ.
ఆమె మాటలు విని ఆనందాతిరేకంలో హర్షధ్వానాలు చేసారు నాగయువతీ యువకులు అనుకున్న సమయానికి వారిపై విరుచుకుపడ్డాడు ఆర్యరాజైన జాతవేదుడు.
నాగరక్తంతో నాగభూములు తడిసిముద్ద అయినాయి నాగులేరు నాగరక్తంతో ఎర్రఎర్రగా ప్రవహించసాగింది. దయా రహితంగా హింసామూర్తి అయినాడు జాతవేదుడు, నాగజాతిని సమూలంగా దహించివేయుట ప్రారంభించాడు.
వార్తలు వింటున్న వసుహోమ ఆంతర్యం అగ్నిలా రగిలింది వారిగిపోతున్న వాక్కొక్కగణపతిని తలుచుకొని ఖేద పడిందామె నాగజాతీయులు నేలకొరిగిన కొలది విజృంభించినాడు జాతవీరుడు. అంతకు పూర్వమే అప్పుడప్పుడు దక్షిణాపథంమీద ఆర్యుల దండయాత్ర జరిగినాయి. దక్షిణపథంలో శాంతికాము

కులయిన ప్రజలు శ్రమతో వ్యయంతో వ్యయ ప్రయాసలకోర్చి నేర్చిన వ్యవసాయంతో సుసంపన్నంగా ఉండినారన్న వార్త అతనికి తెలిసింది

అందువల్ల అతడు మానవరక్తం రుచి మరిగిన పులిలా, ఆకలిగొన్న సింహంలా అయినాడు నాగ భూములు రుద్ర భూములుగా మారుతున్నవి నాగ జాతీయులు వేటలో, వ్యవసాయంలో నిపుణులు యుద్ధవిద్యలో శాంతి కాముకులకు ప్రత్యేకమయిన నైపుణ్యం ఉండదు.

ఆర్యులు యుద్ధ విద్యావిశారదులు. ఆల మందలు మేపుకుంటూ అందందు ఆవాసాలు ఏర్పరుచుకొంటూ ఉండిన వారికీ యుద్ధకళ అనివార్యంగా నేర్వ వలసిన విద్యఅయింది

అందువల్లవారు ఆరితేరినవారైనారు ఆర్యరాజు జాతవేదుడు నాగజాతీయులను నలినలి చేస్తున్నాడు నాగజాతికి నీరస మయిన ఆలోచనలు ఆవహించినాయి తానింకా జాప్యంచేస్తే పరాజయమేకాదు పలాయనంకూడా తప్పనిసరియయే దుర్దశ ఎదురయింది,

ఒకవేళ అటువంటిస్థితి సంభవమయితే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ముప్పువాటిల్లటమేకాక తాను చేసిన శపథం మట్టిలో కలుస్తుంది. నాగజాతీయుల చరిత్రపుటలు పిరికి మందు తిన్నవారన్న అపప్రథతో మలినమవుతాయి

అలాకావటానికి ఏనే కారకురాలవుతుంది, నాగులేటితీరంలో నాగులగణులకునాయకుడయిన ముచివిందుని తనూభవఅయివుండి ఇటువంటి అవమానానికి తానుగురికావటం ఎంత బాధాకరం!

రణక్షేత్రంలో ఆర్యుల తలల్ని కందుకాల్లా దొర్లిస్తూనే ఆలోచించి ఒక నిర్ణయానికొచ్చేసింది వసుహోమ,

జాత వేదుని పోలికవ తెలుసుకునేందుకు పోలికలను అంతా కలయ చూచిందామె యుద్ధతంత్రజ్ఞుడయిన జాతవేదుడు రథంపై అధిరోహించి వచ్చినాడు. నలుగురు చక్ర రక్షకులున్నారు అశ్వ రక్షకులున్నారు.

కొందరు కేతనానికి కైవారం చేస్తున్నారు

వీరుకాక అతని రథాన్ని పరివేష్టించి మరికొందరు సైనికులున్నారు. కోట చుట్టూ ఉండే ప్రాకారాలు, ఆ వెలుపల అగడ్తలు, కోటను రక్షించే పద్ధతిలో సైనికులు అతని రథాన్ని కంటికిరెప్పలా కాచుకుంటున్నారు.


అతడు రక్షణ వలయంలో తానుండి పాదచారులతో యుద్ధరంగానికి వచ్చిన నాగ ప్రజలపై తీక్షణ మయిన తూణీరాలను వర్షిస్తున్నాడు ఆ దృశ్యాన్ని చూచి వికల మనస్క-అయిందామె ఒక్కొక్క క్షణమూ గడిచి పోతూ ఉంటే ఒక్కొక్క నాగ సోదరుని శిరస్సు తెగి కందుకంలా నేల మీదికి దొర్లి పడుతోంది సోదర రక్తాన్ని చూచి విచలిత అయిన వసుహోమ నేత్రాలు విశాలమయినాయి. కనులు ఎర్రగా జీరలు వారినాయి.

ఈ 34వ

రిపబ్లిక్ దినోత్సవ

సందర్భంగా

- సాధించిన లాభాలను పటిష్టం గావించుకునేందుకు
- దేశ నిర్మాణ కృషిలో సమర్పితులము అయేందుకు
- సాధ్యమైన సర్వ సంపదలను సమీకరించేందుకు
- వృధా ఖర్చులను విడనాడి నిరాడంబరంగా ఉండేందుకు సహకారమవసరమైన ప్రతి పిలుపుకు బదులు పలికి భారాన్ని పంచుకునేందుకు



మనలను బలహీన పరచడానికి ప్రయత్నిస్తూన్న సర్వ శక్తుల పట్ల జాగరూకత వహించేందుకు

నేటి, రేపటి సవాళ్ళను

ఎదుర్కొడానికి సంసిద్ధంగా ఉండేందుకు ప్రతిజ్ఞ పూనుదాము

ఐ 83/4[illegible]

పగపట్టిన కోడె త్రాచులా చుర్రున చూచిందామె.

హయ హేషలు విన్పిస్తూ తన అశ్వం ముందుకు దూకింది

అందరూ చూస్తూ ఉండగానే శరవేగంతో దూసుకు వచ్చింది ప్రాకారాల వలె నిలిచిన సైనికుల రక్షణవలయాలను బ్రద్దలు కొట్టుకుని రథాన్ని సమీపించింది అనుకోని ఈ సంఘటనకు సర్వులూ నిశ్చేష్టులయినారు మెరుపు మెరిసిందో లేదో వెనువెంట పిడుగు దూసుకు వచ్చినట్లు రాజుని సమీపించింది వసుహోమ చక్రరక్షకులు చకచ్చకితుల యి నా రు కేతనానికి కైవారం చేస్తున్న వారు కలతపడినారు. అశ్వరక్షకులు అప్రతిభులయినారు.

అందరూ ఆశ్చర్యనించి తేరుకునేలోగానే గురికి లంఘించు సింహం లా రా జు మీదకి లఘించిందామె. అశ్వంపైని చిలేచిన పాదాలను రథం మీద మోపింది రాజు రణ శంఖాన్ని పూరించనే లేదు మార్బాణాలను సంధించనే లేదు ఒర నుండి సర్రున ఖడ్గాన్ని దూయనేలేదు. అతని తల నేలమీదకి దొర్లి పడిపోయింది రక్తధారలు విరచిమ్మినాయి తనువు ఒంగి పోయింది.

అర్య రాజు బ్రతుకుతో పాటు అతని దురాశ కూడ అంతటితో ఆసాంతమయి పోయింది.

సైనికలోకంలో హాహా కారాలు చెలరేగినాయి. ప్రత్యర్థి అయిన ఒక నాగవనిత చేసిన ఈ సాహసం ఆర్యులను ఆశ్చర్యంతో తలమునక వేయించింది

వారు తేరుకుని ధనుర్బాణాలు సంధించారు

అప్పటికే వసుహోమ నేలమీదికి ఉరికింది ఆర్యరాజు తలను వామ హస్తంలో యిరికించుకుని నాగుచేరు వైపుగా దౌడు తీయటం ప్రారంభించింది

ఆర్యులు ఆమెను గుర్తించి కసికసిగా కత్తులు విసిరారు చువ్వీటెలను సువ్వో సువ్వోన ఆమె శరీరం నిండా గుచ్చారు ములుకు బాణాలతో శరీరాన్ని చిల్లులు పొడిచినారు

అయినా ఆమె ఆత్మ చైతన్యంతో పరుగు తీసింది సంకల్ప శక్తులను సమీకరించుకుని సలిల ధారల్లో కాలు మోపింది నాగు రు వింటుగా నవ్వింది గుండ్రాళ్ళను దొర్లిస్తు గల గల జాలు వారింది తన ముద్దుబిడ్డ అయిన వసుహోమ ను సాదరంగా ఆహ్వానించి తనలో కలుపుకుంది

అతని రక్తంలో తడిపిన ఖడ్గాన్ని నాగుచేరలో ముంచి, ఆర్యరాజు శిరస్సును సెలయేటికి సమర్పించుకుందామె.

వెను వెంటనే నాగయువతి శరీరం చైతన్యరహితమై సలిల ధారలోకి ఒరిగిపోయింది స్వజాతి జనుల శ్రేయః కా మ న తో లక్ష్యాన్ని సాధించి తనువు చా లిం చి న వసుహోమను కౌగలించుకుని త న లో యిముడ్చుకుంది నాగుచేరు

నాయకుడు కానరాక పోవటం నించి అంతటితో ఆర్యసేనలు తెల్లముఖాంతో తిరుగు ముఖం పట్టినాయి

• • •

మీరేమంటారు?

మాలతీచందూర్

మైదానం

1) వివాహమాడిన భర్తను అతను పెట్టిన బాధలు భరించలేకనో, అభిప్రాయ భేదాలు వస్తేనో విడిచి వంటరిగా వున్న స్త్రీని గౌరవించలేని నేటి సమాజం 'లేచి పోయిన' ఆడదానిని, అందునా యిద్దరు పురుషులతో సంసారం సాగించే స్త్రీని గౌరవిస్తుందనటం పుట్టి కెగర్లేనమ్మ స్వర్గానికెక్కినట్లే అవుతుంది. అయితే మనసు బహు తుంటరి. ద్రౌపది మనసులో మాట చెప్పమంటే కర్ణుని భర్తగా పొందాలని చెప్పినట్లు, సమాజం దృష్టిలో హీనమైన అనుభవాల్ని మనసు పదే పదే కోరుమంటుందనటములో ఏమాత్రం సందేహం లేదు. తాను ప్రేమించిన పురుషుడు తన ఎదుటనే మరో స్త్రీతో సుఖపడటం బహుశా ఏ స్త్రీ భరించలేదు. మనము ద్వేషించతగిన వారిని, ఉదాసీనులను, వుపకారులను ఒకే సమదృష్టితో చూపగల వుత్తములు (భగవద్గీత) కు మాత్రమే అది సాధ్యం.

2) స్త్రీ నవమాసాలూ మోసి జీవన్మరణ సమస్యగా పరిణమించే ప్రసవవేదనను భరించి, తన రక్తంలో రక్తమై, తన ప్రాణంలో ప్రాణమై తమ యిరువురి ఆనందానుభూతికి ప్రతీకగా నిలిచిన శిశువుని పొందటం, మాతృత్వాన్ని అనుభవించగలగటం భగవంతుడు స్త్రీకి మాత్రమే ప్రసాదించిన అపురూపమయిన వరం. కాముకత్వానికే విపరీత ప్రాధాన్యత నిచ్చి మనసు, మానవత్వం మంటగలపగలిగిన స్త్రీలు మాత్రమే పరిమితమైన, సలక్షణమైన సంతానాన్ని రూపుమాపుకుంటారు.

3) ఒకే స్త్రీ, ఒకేసారి యిద్దరు పురుషులను ఏ రకంగానైనా సంతృప్తి పరచగలగటం అసాధ్యమే ననుకోవాలి. స్త్రీ కోసం ప్రాణాలు పోగొట్టుకున్నారు-యుద్ధాలు చేశారు కథలో మాత్రమే పరిమితమైన యితివృత్తాన్ని వాస్తవ లోకంలో యిమిడింప చేయటం, అది శరీరం 'ఫారెన్ బాడీని' పరిగ్రహించలేనట్లే అవుతుంది.

రాజేశ్వరిలా ప్రేమించాలన్నది స్త్రీలో అప్పుడప్పుడు కలిగే ఆలోచన అంతే తప్పులేదు. మనసులో మెదిలే ప్రతి ఆలోచనా కార్యరూపంలోకి రావటానికి సమాజపరమైన ఎన్నో అడ్డంకులున్నాయి. అవన్నీ వారి వారి కోర్కెల తీవ్రత, సమాజాన్నెదిరించే గుండె నిబ్బరము, తరువాత ఎదురయ్యే పరిస్థితులను తట్టుకునే మనోధృతి- అన్నిటినీ మించి ఆర్థిక స్వాతంత్ర్యము వున్న మీదట తనకు నచ్చిన జీవిత బాట నెన్ను

కొని సాహసమయిన జీవితాన్ని గడప గలుగుతారు వీరు రాజేశ్వరిలా నూటికి కోటికొక్కరుంటారంటే అతిశయోక్తి గాదు


-బి. కామాక్షి, హైదరాబాద్-264.

అసలా "లేచిపోవటం" అనే మాట స్త్రీని వుద్దేశించి అనేది హీనమైన మాట ఎందుకంటారు అలాగని ఆమెని? మహత్తర మైన ప్రేమానుభవం కోసం, అలాగ సమస్తాన్నీ తృణప్రాయంగా ఎంచి వెళ్ళి పోవటానికి ఎన్ని 'గట్స్' కావాలి! అది చలం పాత్రకే తగును చలం మైదానం ఒక 'యుటోపియా'- ఆయన ఆర్థిక పరమై అంశాలను పరిగణించకుండా వ్రాసిన రసమయ ఆదర్శ ప్రేమగాథ. సరే, విమర్శని కాస్త అలాగ పక్కకి పెట్టమన్నారు కనుక విశ్లేషణదగ్గిరకే వద్దాం మనో విశ్లేషణంతా సత్యసందర్శనమే! ఆ పాత్రమనోభావాలన్నీ నగ్నసత్యాలే, ఎందుకంటె అవి పాత్రలుగావు సజీవ మైన ప్రాణులు కనుకా, రచయిత ని ఏసిద్ధాంత రాద్ధాంతానికి కట్టిపడవేయ టానికి కుదరదు (సర్వజ్ఞులైన రచయితలకు మాత్రమే) ఏదేశంలోనైనా మౌలికంగా మనుషుల ఫీలింగ్స్ వొకటే వేషభాషలూ, సంస్కృతీ, మానవ పరిణామ దశల్లో రూపాంతరం చెందిన నాగరికతా తప్ప. ఇద్దరినీ సమంగా చూస్తూ అన్నం తినిపించేసిన చలం ఎంతగొప్ప!

"ప్రేమ ఒక మహా యజ్ఞం అది ఒక తపస్సు" అంటారు చలం. ఆమె ఆ మహా యజ్ఞానికి సమిధ అయింది అమీరు ఆమెపట్ల వున్న ప్రేమ శంకించదగినది కాదు ఆమెను మధ్యలో వెలివేయాలన్న కఠినమైన ఆలోచన లేదు కానీ మీరాగొప్ప ప్రేమికుడు అనుకొనేవాడని ప్రేమ అమర మైనది స్వార్థం లేనిది అమీరే తేలి పోతాడు మీరా ప్రేమతో, ఆమెతో పోలిస్తే! అమీరు కోసం వేరెవరినో తీసుకు వచ్చిన ఆమె త్యాగం మీరా మాటల్లోనే చెప్పాలి. "తన్ని కళ్ళకద్దుకుని "ఎంత గొప్ప దానివి" అని ఆ తర్వాత ఆమె ఫీలింగ్స్, బాధ, వేదన... ఆ ఎద లోపలి ఎదని తెరిచి చూపాడు చలం అది పూర్వపు పాతివ్రత్యంతో పోల్చటానికి వీల్లేదేమో. కొందరు విమర్శకులన్నట్లు అమీరు అహంకారంతో కూడిన ప్రేమ సహజమే.

-శివలెంక రాజేశ్వరీదేవి, జగ్గయ్యపేట.

సుమారు 5 దశాబ్దాల క్రిందట స్త్రీని కేవలం వండివార్చేందుకూ, పిల్లల్ని కనేందుకూ సాధనంగా భావించే పురుషాధిక్య సమాజంలో స్త్రీ పురుష సంబంధాలు కల్మష యుక్తంగా రహస్య వ్యవహారంగా భావించారు శృంగారాన్ని, మోహము, ఆకర్షణ లేని నిష్కామ కర్మగానే చేస్తూవుండే ఒక ప్రొస్పెక్టివ్ ప్లీడరుగా మనో, యవ్వన వికాసాన్ని పొందిన భావోద్వేగ పూరితమైన భార్య రాజేశ్వరి అమీర్ తీవ్రకాంక్ష, బలమైన వాంఛతో కూడిన చూపులు, అతని తెగువ తనం రాజేశ్వరిలో నిద్రాణమై వున్న స్త్రీత్వాన్ని మేల్కొలిపి, ఆమె లోని మోహమాధుర్యపు జలను బయల్పర చటంతో అన్నిటికీ సిద్ధపడి అతని వెంట వెళ్ళిపోతుంది రాజేశ్వరి వైవాహిక జీవితపు అసంతృప్తి, నిర్లిప్తత ఆమె నీ



విధంగా చేయ ప్రోత్సహించిన ప్రేరకాలు.

అమీరుకి శృంగారానుభవమే ప్రధానం రాజేశ్వరికి శృంగారానుభవానికి పరిపూర్ణతనిచ్చే మానసిక ఆకర్షణ ముఖ్యం అందుచేతనే అమీరు ప్రేమకంటే ఆమె ప్రేమ ఉన్నతమైనదీ, లాభనష్టాలు బేరీజు వేసుకోనిదీనూ, అమీరును ఆనందపర్చడం కోసం ఆమె సౌఖ్యాన్నీ బాధనీ త్యజించి, అతన్ని సుఖపెట్టడమే తన జీవిత ధ్యేయంగా చేసుకొంది ఈ ప్రేమాధిక్యతవల్లనే, అమీరు మనస్సు మనసుపడ్డ తురకస్త్రీని నొప్పించి, ఇద్దర్నీ కలిపింది అమీరు కృతజ్ఞతలు చూపకపోవడంతో భంగపడ్డ ఆమె మనసుని, మీరా కాంప్లిమెంటే సేద తీరుస్తుంది.

అమీరు గర్భవిచ్ఛిత్తి చేసుకోమన్నప్పుడు అతని మీద మోహాన్ని మించిన మాతృత్వం అందుకిష్టపడదు అమీరు నిరాదరణ ఆమెకు కోపం కలిగిస్తుంది. సామాజిక రక్షణ లేని తనకు పుట్టేబిడ్డ గురించి ఆలోచన, ఆమె అసహాయత, అమీరా మీద మోహం, చివరికి గర్భవిచ్ఛిత్తికి ఆమెను ప్రేరేపిస్తాయి గర్భవిచ్ఛిత్తి జరిగాక ఆమె మూడు రోజుల బాధను, ఒంటరి తనాన్ని పంచుకొని, అమీరు వదలిన దగ్గర్నించీ ఆమెను కాపాడుకొంటూ ఆమె బాధ్యత తనపై వేసుకొన్న మీరాపట్ల ఆమెలో ప్రేమ సహజంగానే అంకురిస్తుంది. అమీరు నిరాదరణతో దెబ్బతిన్న ఆమె హృదయపు అట్టడుగు పొరలలో అతనిపట్ల దాగివున్న కోపం, కసి మీరాపట్ల కృతజ్ఞత మీరాకు ఆమెను చేరువ చేస్తాయి ఈ ద్వంద్వంలో ఆమె ఒక విధంగా అమీరుకంటే మీరాకే దగ్గరవుతుంది. మీరా ఆదరణ ఆమెలో మీరాపట్ల కృతజ్ఞతనూ, ప్రేమనూ, ఆకర్షణనూ అధికం చేస్తుంది.

గర్భవిచ్ఛిత్తి జరిగాక అమీరు తిరిగి

వచ్చిన దగ్గర్నించి రాజేశ్వరి, అమీరు మీరాల మధ్య బహిరంతర సంఘర్షణతో సతమత మౌతుంది. ఆమే కోరినట్లు ఆ ముగ్గురి మధ్యా సఖ్యతకి బదులు స్తబ్దత, బాధాకరమైన ప్రశాంతత అలుము కుంటుంది సాధారణ ప్రేమికుడైన అమీరులో జెలసీ చోటు చేసుకుంటుంది. పర్యవసానంగా మీరాని చంపాలనుకున్న అమీరు, మీరాపట్ల రాజేశ్వరి ఇష్టాన్ని గ్రహించి, వాళ్ళిద్దర్నీ చంపలేక, తనను తానే చంపుకుంటాడు స్త్రీ పురుషుల మధ్య అన్ని విధాలా సరి అయిన అవ గాహన లోపించినపుడు, ఇటువంటి ద్వంద్వాకర్షణలు ఆనాడేకాదు, ఏనాడైనా సహజమూ, సంభవమునూ ప్రతి స్త్రీ లోనూ రాజేశ్వరి, ప్రతి పురుషునిలోను అమీరు లేక మీరాల నీడలు కొద్దిగొప్పో వ్యక్తమౌతునేవుంటాయి సమాజ శ్రేయస్సు దృష్ట్యా ఈ నీడలను చాల వరకు వ్యక్తులు తమలోనే అంతర్గతం చేసుకుంటారు

ఆర్. చంద్రశేఖర్, వరంగల్.

చలంగారి 'మైదానం' ఎప్పుడో 15 సం॥ల క్రితం చదివాను మళ్లీ మీ 'జ్యోతి' నూతనశీర్షిక మీ రే మ ం టా రు లో చదివితే అప్పటి పాత్రలు రాజేశ్వరి అమీరు, మీరాలు మళ్ళీ ఎన్నో ఏళ్ళ తరువాత కలుసుకొన్న నేస్తాలు గా అనిపించాయి

50సం॥ల క్రితం స్త్రీలు సాంప్రదాయపు ముసుగుల్లోనే వుండాలని, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కోరరాదంటూ పురు షులు అనుకొనే కాలంలో, చలంగారు రాజేశ్వరిని సంప్రదాయపు కట్టుబాట్లు తెంచి, స్వేచ్ఛామైదానంలోకి పంపారు నవల చివరిదాకా రాజేశ్వరి తానేతప్పు చేయలేదనే భావంతోనేవుంది అమీరే సర్వస్వం గాభావించింది ఏంచేయమంటే అది చేసింది అమీర్‌ను వేరేస్త్రీ దగ్గిరకు తీసుకొని పోవటంతన కర్తవ్యంగా తన ప్రేమ నిరూపణకు పరాకాష్ఠ అనుకొంది దాన్ని అతడు గుర్తించలేదని పడేబాధ స్త్రీ సున్నితత్వాన్ని తెలియజేస్తోంది స్త్రీయొక్క మనోభావాలు, అంటే తన ప్రియుడిపట్ల ఆరాధన, త్యాగంచేసాననే భావన, ఇంకాఏదో చేయాలనేతపన అన్నీ రాజేశ్వరిలో పొందుపరిచారు రచయిత అతనికోసం త న గ ర్వా న్న యి నా పోగొట్టుకోవటానికి సిద్ధపడటం అ స హ జంగానే అనిపించవచ్చు తను ఆరాధించే అమీర్‌ని, పరస్త్రీదగ్గిరకు తీ సు కొ ని పోవటం పాతకాలపు పతివ్రతలక్షణాన్ని గుర్తుకుతెస్తే, గర్భవిచ్ఛిత్తి చేసుకోవటం అంతకుమించిన 'ఇన్‌ఫాట్యుయేషన్‌ని' తెలియచేస్తుంది అమీర్, మీరా యిద్దరి ప్రేమలను పొందగలిగిన రాజేశ్వరిని చూస్తే ఈర్ష్యవేసే సన్నివేశం నాయిగవది ఇద్దరికిద్దరూరాజేశ్వరిని తమస్వంతంగానే వుంచుకోవాలనే సన్నివేశం ఇక ఐదవ సన్నివేశంలో అ మీ ర్ స్వా ర్థ ం కనిపిస్తోంది తనతో వ చ్చి న నా టి కి రాజేశ్వరి ఒకరి భా ర్య క దా ! మ రి అప్పుడెలా పంచుకున్నాడు? తను పర స్త్రీతో వున్నప్పుడు ఆమె ఎలా వుండ గలిగిందాని ఆలోచించలేదా?...... . ఇంకా ఎన్నో ప్రశ్నలు.

—సి సరళ, నెల్లూరు.


"సెబాష్ సేహా నీది మహా తక్కువన్నీ నష్టి నీ డ్రెస్ పైనే అందరికీ యిక దృష్టి!"
అమ్మ చేతిలోని
కళతో మెరిసే
కొత్తదనం!
హై పవర్ సర్ఫ్
అమిత తెల్లగా ఉతుకుతుంది
..అమిత తెల్లగా, కనువిందుగా!
తెల్ల బట్టలకి సెబాష్ తెలుపు,
రంగు బట్టలకి సెబాష్ గెలుపు
High power
Surf
washes whitest
...and it shows!

ఏంమగాళ్ళు!
మన్నెం శారద

సాయంత్రం ఏడు గంటలవేళ!

నల్లకుంట కూరల మార్కెట్టులో కాయగూరలు కొంటోంది వాసంతి పెట్రోమాక్సు లైట్ల కాంతిలో నీళ్ళు జల్లిన కూరలు వనవలాడుతూ మెరుస్తోన్నాయి

"ఆకు కూరలు కొందామా" తన పక్కన నిలబడ్డ అమ్మాయి భర్తని అడుగుతోంది

"వద్దు!" అతను కేరట్ ఏరుతున్నాడు

వాసంతి అప్రయత్నంగా ఆ అమ్మాయి వేపు చూసింది ఆ అమ్మాయి మెడలోని పసుపుతాడు క్రొత్తగా, పచ్చగా మెరుస్తోంది కళ్ళలో తళుకు భర్తపట్ల చూస్తోన్న చూపుల్లో యింకా పీడని సిగ్గు- చూస్తుంటే క్రొత్తగా పెళ్ళయిన జంటని యిట్టే తెలిసి పోతోంది

"కేరట్ ఎలా చేస్తారు?" ఆ అమ్మాయి భర్తని మెల్లగా అడగడం వాసంతికి విన్పిస్తోంది

"నీకెందుకు, నేను చేసి చూపిస్తాగా!"

అతని మాటకు ఉలిక్కి పడ్డట్లుగా చూసింది వాసంతి.

వత్తయిన క్రాపు, గుండ్రని ముఖం, కోటేరేసినట్లున్న ముక్కు, చురుకయిన కళ్ళు- ఆ మాట- ఆ పెదవి వంపులో దాగిన చిరునవ్వు- వాసంతి అతని వేపు సంభ్రమంగా చూసి "అరుణ్!" అంటూ అరిచింది.

అతను అతనితో పాటూ ఆ అమ్మాయి ఆశ్చర్యంగా వాసంతి వైపు చూసేరు.

వాసంతి చనువుగా అతని దగ్గర కొచ్చి "అరుణ్, నన్ను గుర్తుపట్టలేదా! మీ అక్కయ్యని!" అంది.

అరుణ్ గుర్తుపట్టినట్లుగా నవ్వి "బావ గారెక్కడ?" అన్నాడు "ఈ సరికి యింటి కొచ్చి వుంటారు ఆ సంగతి సరే! నాకు చెప్పకుండానే పెళ్ళి చేసుకున్నావన్న మాట! నాకేం చెప్పేవ్? నీకు కాబోయే భార్యని నేనే సెలక్ట్ చెయ్యాలని చెప్పలేదూ! చివరికి నన్ను పిలవటమే మరచి పోయేవన్న మాట!"

వాసంతి నిష్ఠూరంగా మాట్లాడుతుంటే అరుణ్ చుట్టూ యిబ్బందిగా చూసేడు.

వాసంతి గమనించే స్థితిలో లేదు.

అరుణ్ భార్యవైపు చూసి "పోనీలే! నా ప్రమేయం లేకపోయినా చక్కని అమ్మాయినే కట్టుకున్నావ్! పేరేమిటి?" అంది మెచ్చుకోలుగా ఆమెవైపు చూస్తూ.

"ప్రసన్న" అరుణ్ చెప్పేడు.

"రండి, మా యింటికి కెళ్దాం, యిక్కడికి దగ్గరే!" వాసంతి ప్రసన్న చేయి ఆప్యాయంగా పట్టుకొంది

"ఇప్పుడు కాదు, మరో రోజు వస్తాం" అరుణ్ అభ్యంతరం చెప్పేడు

వాసంతి చిన్నబోయినట్లు చూసింది.

అయినా సమర్థించుకొన్నట్లుగా "పోని నీ ఎడ్రస్ చెప్పు! రేపు నేనే వస్తాను!" అంది

"విద్యానగర్ హౌస్ నెంబర్ సరిగ్గా గుర్తు లేదు! అయినా నేను వచ్చి తీసుకెళ్తానుగా!" అన్నాడు అరుణ్ సమర్థి



స్తున్నట్లుగా.

వాసంతి బుంగమూతి పెట్టింది

"మా యింటి ఎడ్రస్ తెలియకుండానే మా యింటి కొస్తావా? రావటం యిష్టం లేదని చెప్పు!" నిష్ఠూరంగా

అరుణ్ నవ్వేసేడు "సారీ అక్కయ్యా! మీ యింటికి రాకుండా ఎలా వుండగలననుకొంటున్నావ్!" అన్నాడు.

"సరే! నువ్వడగక పోయినా నేనే చెబుతున్నాను కోరంటీ హాస్పిటల్ ఎదురుగా! మీ బావగారు పేరు చెబితే ఎవరయినా చెబుతారు అరుణ్ బద్ధకించినా నువ్వయినా తీసుకురా ప్రసన్నా!" అంటూ ప్రసన్న చేతిని ఆప్యాయంగా నొక్కింది వాసంతి.

ప్రసన్న నవ్వింది.

కూరగాయల బేరం అయ్యేక ఎవరింటికి వాళ్ళు బయల్దేరేరు.

○ ● ○

వాసంతి కూరల బాస్కెట్టు తీసుకొని గాలిలో తేలుతున్నట్లు వుత్సాహంగా యింటివేపు అడుగులేసింది

అరుణ్ అనుకోకుండా కనిపించేడు! అరుణ్ ఎంత యేడు! అంటూ నవ్వుకుంది వాసంతి

ఆమెకు విశాఖలో తామున్న రోజులు గుర్తొచ్చేయి!

—వాసంతిది క్రొత్త సంసారం

ఆమె భర్త ప్రకాశరావు స్టేట్‌బ్యాంకులో పని చేసేవాడు

వాసంతి మొదటిసారిగా విశాఖపట్నం వచ్చింది

వాళ్ళేరు అప్‌లాండ్స్‌లో వుండేవాళ్ళు

వాసంతికి వంటరాదు కనీసం కాఫీ పెట్టడం కూడ చాతగాదు

ప్రకాశరావు విసుక్కోకుండా వీలు ఉన్నంత వరకూ నేర్పుతుండేవాడు!

వాసంతి ప్రయత్నించి చేతులు కాల్చుకుంటు ఉండేది!

ఉడికి ఉడకని అన్నం— ఉప్పులేని కూరలు— నోట్లో పెట్టుకున్నప్పుడు తనెలా వండిందీ తెలిసి తెగ సిగ్గుపడి పోయేది వాసంతి

ప్రకాశరావు మరికాస్త వడ్డించుకొని— వాసంతి పాకశాస్త్రకౌసల్యాన్ని పొగుడుతుంటే వాసంతి నవ్వేసేది!

అదో మధురానుభూతి!

అద్దరూ అలా నవ్వుకుంటూ కాస్త ఎక్కువే తినేశారు!

తర్వాత తోచక స్కూటర్‌మీద సెకండ్ షోలు!

హాల్ ఇరుగ్గా తోస్తే బీచ్‌రోడ్‌లోషికార్లు, సముద్రపు టొడ్డున స్వప్నాలు!

క్వాలిటీలో అయిస్‌క్రీం!

-పెళ్ళయిన మొదటి రోజుల్లో చాలా సరదాగా తిరిగి ఎంజాయ్ చేసినజంట వాళ్ళది!

ం ం ం

ఆరోజు ఆదివారం

ప్రకాశరావు చికెన్ తెచ్చి వాసంతికి అందించేడు

వాసంతి బాస్కెట్‌లోకి చూసి ఉలిక్కిడింది,

"ఇదేమిటి?" వికారంగా ముఖంపెట్టి అడిగింది.

"మొన్న ఆనంద్‌భవన్‌లో లొట్ట లేసుకుంటూ తిన్నావే, అది!" ప్రకాశరావు నవ్వుతూ అన్నాడు

వాసంతి ముఖం చిన్నబోయింది

"నాకు చేతకాదు"! నీరసం ఆవహించేసింది ఆమెను

"నువ్వేం ఆడపిల్లవి! ప్రతిదీ రాదంటావ్" అన్నాడు ప్రకాశరావు విసుగ్గా

వాసంతికి కోపం వచ్చేసింది వస్తూన్న కన్నీళ్ళని అదిమిపట్టి కత్తి పీట తీసుకొని కోస్తూండగా "అక్కయ్యగారూ!" అన్న పిలుపు వినిపించింది


పదిహేడేళ్ళ అబ్బాయొకడు లోనికొస్తూ "రావొచ్చాండి!" అన్నాడు చనువుగా.

ప్రకాశరావు వాసంతివేపు 'ఎవరూ' అన్నట్లుగా చూసేడు

వాసంతి తెలియదన్నట్లు పెదవివిరిచింది.

ఆ అబ్బాయి వాళ్ళిద్దరి సందేహం తీరుస్తున్నట్లుగా "మేం పక్కింట్లోవుంటామండీ! మా అమ్మగారు మీకి కనకాంబరాలదండ యివ్వమంటే వచ్చేనండి!" అన్నాడు నవ్వుతూ.

విశాలమైన కళ్ళు, అమాయికమైనముఖం ముఖ్యంగా సిగ్గుపడకుండా కలుపుగోరుతనంగా మాట్లాడటం- వాసంతికి,



ప్రకాశరావుకి కూడా నచ్చింది

వాసంతి చెయ్యికడుక్కొని పూలదండ అందుకుని పెట్టుకొంటూ "థాంక్స్ చెప్పు మీ అమ్మగారికి! మీ యింటిలో పూచినవా!" అంది

"అవునండి! రోజూ దండలుకట్టి మా అమ్మగారు దేవుడికి వేస్తారు! ఒక్కోసారి వీల్లేకపోతే అలాగే చెట్లకు రాలిపోతుంటాయి!" అన్నాడు

"మీ అమ్మగారు పెట్టుకోరా?" వాసంతి ప్రశ్న!

ఆ అబ్బాయి వాసంతికేసి అదోలా చూసి "మా నాన్నగారు లేరండి చనిపోయేరు!" అన్నాడు

వాసంతికి బాధ కల్గింది

మాట మారుస్తున్నట్లుగా "నీ పేరు?" అంటూ అడిగింది

"అరుణ్! ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాను" అన్నాడు "ఆ అబ్బాయిని నిలబెట్టే ఇంటర్వ్యూ చేస్తున్నావు కూర్చో అరుణ్! మనం కాఫీ తాగుదాం!" అన్నాడు ప్రకాశరావు అరుణ్‌ని కూర్చోబెడుతూ

వాసంతి లేచి కాఫీ కలిపి వాళ్ళిద్దరికీ చెరో కప్పు యిచ్చి మళ్ళీ చికెన్ గొడవలో పడింది

అరుణ్ వాసంతి వేపు చూసి నవ్వు ఆపుకుంటూ "అలా కోస్తున్నారేమిటి?" అన్నాడు

వాసంతి సిగ్గుపడింది

"మీ అక్కయ్య వంటలో ఎక్స్‌పర్ట్!" ప్రకాశరావు నవ్వేడు

"మీరు లేవండి నేను చూపిస్తాను!" అన్నాడు అరుణ్ వాసంతిని.

"నీకు వంటొచ్చా!" వాసంతి ఆశ్చర్యపోయింది

"చూస్తారుగా!" అరుణ్ వాసంతిని తప్పుకోమని చకచకా కోసి వండటం మొదలెట్టేడు

అతని ఆర్డర్స్ ప్రకారం వాసంతి కావాల్సినవి నూరుకొచ్చింది.

అతని వంట ప్రావీణ్యతకి ప్రకాశరావు

బలహీన వర్గాలకు బంగారు బాట

శ్రీ యన్. టి రామారావు నాయకత్వాన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బల హీన వర్గాల ఆర్థిక, సాంఘిక సముద్ధరణకు కంకణం కట్టకొని దీక్షతో కృషి చేస్తున్నది.

షెడ్యూలు కులాల సంక్షేమానికి, సాంఘిక భద్రతాచర్యలకు, బడ్జెట్ కేటాయింపు 1982 - 83 లో రూ. 78.57 కోట్లు కాగా 1983 - 84 లో రూ. 129.63 కోట్లు.

2 రూ.లకు కిలో బియ్యం ;

- 108 లక్షల పేద కుటుంబాలకు ప్రయోజనం
- రూ 109 కోట్ల సబ్సిడి

పేదలకు వసతి గృహాలు:

- శాశ్వతమైన పక్కా-యిళ్ళ నిర్మాణం- గుడిసెల కార్యక్రమం రద్దు
- సుమారు 70,000 పక్కా- ఇళ్ళు పూర్తి
- మొదటి దశలో రూ. 88 కోట్ల ఖర్చుతో 1 4 లక్షల ఇళ్ల నిర్మాణం
- మొత్తం 2 2 లక్షల ఇళ్ళు నిర్మించాలని సంకల్పం
- పేద కుటుంబాలకు 1 లక్ష ఇళ్ల స్థలాలు పంపిణీ

విద్య :

37 45 లక్షల పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం
- 13 52 లక్షల హరిజన గిరిజన వెనుకబడిన తరగతుల విద్యార్థులక మెట్రిక్‌కు ముందు తర్వాత యిచ్చే ఉపకార వేతనాల కోసం రూ 23.74 కోట్ల కేటాయింపు

ఆర్థిక సహాయ పథకాలు ;

- 3 లక్షల హరిజన గిరిజన కుటుంబాల సంక్షేమ పథకాల కోసం రూ 225 కోట్ల కేటాయింపు .
- 2 88 లక్షల వెనుకబడిన తరగతుల కుటుంబాల కోసం మార్జిన్ మనీ క్రింద రూ. 14 81 కోట్లు
- వృద్ధాప్య పింఛనుల కోసం రూ. 7 99 కోట్లు

మహిళా సంక్షేమం ;

- ఆస్తులలో స్త్రీలకు సమాన భాగం కోసం శాసనపరమైన చర్య ప్రారంభం
- బడ్జెట్ కేటాయింపు 1982-83 లో రూ. 7 11 కోట్లు కాగా 1983-84 లో రూ 13 52 కోట్లకు హెచ్చింపు

వికలాంగులు ;

- ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు
- తిరుపతిలోనూ, విశాఖపట్టణంలోనూ, శిక్షణతోపాటు ఉత్పత్తి కేంద్రాల స్థాపన

బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

సమాచార, పౌరసంబంధం శాఖ. హైదరాబాదు

లెటర్ నెం 3/పి.పి యల్ /ఎ డి వి టి/సి4/84/తే 14 2-84

కూడా ఆశ్చర్యపోయి మెచ్చుకున్నాడు.

అలా అలా అరుణ్ వాళ్ళ కుటుంబానికి ఆప్తుడయిపోయేడు. ఈ రోజు వాసంతి వంట బాగా చేస్తోందంటే అది అరుణ్ చలవే!

వంటలోనే గాక ప్రతి విషయంలోను అరుణ్ వాసంతికి చేదోడుగా వుండే వాడు!

వాళ్ళిద్దరి మధ్య వచ్చే తగాదాలకి కూడ పెద్దమనిషిలా తీర్పులు చెప్పేవాడు.

అలా, అలా ఆర్నెల్లలో అరుణ్ వాళ్ళ మధ్య విడదీయలేని బంధంగా మారి పోయేడు.

ఒక్కోసారి అరుణ్, వాసంతి ఒక పార్టీగా మారి ప్రకాష్‌ని వుడికిస్తుండే వారు!

—గత జ్ఞాపకాలతో వాసంతి సన్నగా నవ్వుకుంటూ యిల్లు చేరింది.

వాసంతి వెళ్ళేసరికి ప్రకాశరావు పేపరు చదువుకుంటూ కూర్చున్నాడు.

వాసంతి వుత్సాహంగా బుట్ట పక్కన పెడ్తూ "అరుణ్ కన్పించేడండీ! అరుణ్ ఇక్కడే వున్నాడు!" అంది.

ప్రకాశరావు అనాసక్తంగా "ఎవరూ!" అన్నాడు.

వాసంతి చిరుకోపంగా చూసింది.

"అరుణ్‌ని మరచి పోయేరా! మన అరుణ్‌ని!" అంది నిష్ఠూరంగా.

"విశాఖపట్నంలో మొద్దబ్బాయా?" అన్నాడు ప్రకాశరావు కొద్దిగా నవ్వుతూ.

వాసంతి బుంగమూతి పెట్టి "మా అరుణ్ మొద్దబ్బాయేం కాదు ఇంజనీరింగ్ పూర్తిచేసి యిక్కడ ఉద్యోగం చేస్తున్నాడట! పెళ్ళి కూడా చేసుకున్నాడు!" అంది గర్వంగా

"సర్లే! ఇంజనీరింగ్ చదివిన వాళ్ళంతా బ్రిలియంటేనా? ముందు పిల్లలకి భోజనం పెట్టు! వాళ్ళు నిద్రొచ్చి జోగు తున్నారు!" అన్నాడు ప్రకాశరావు పేపర్ పక్కకి పడేస్తూ.

వాసంతి తప్పుచేసిన దాన్లా గబుక్కున నాలిక్కరచుకుని- వెళ్ళి పిల్లల్ని భోజనానికి తీసికెళ్ళింది.

వాళ్ళ భోజనాలయ్యేక వాసంతి, ప్రకాశరావు కూర్చున్నారు.

అరుణ్ గురించి ప్రకాశరావు ఏమంత ఇంట్రెస్టు చూపించక పోవడం వాసంతికి నిరుత్సాహంగా వుంది

ఈ మగాళ్ళింతే! బిజినెస్ మైండెడ్! ఎక్కడుంటే అక్కడ మనుష్యులతో కాల క్షేపం చేసేస్తారు! అనుకుంది వాసంతి

"ఏమండీ మనం వాళ్ళని భోజనానికి పిలుద్దాం" అంది వాసంతి ప్రకాశరావు భార్యవేపు అదోలా చూసేడు

"ఇప్పుడంత తొందరేముంది? చూద్దాంలే!" అంటూ భోజనం ముగించేడు ప్రకాశరావు

వాసంతి మరింక మాట్లాడ లేదు.

ం ం ం

ఆ రోజు వాసంతి గాజుల షాపులో గాజులు బేరం చేస్తోంది!

"బాగున్నారా?"

వాసంతి వెనుతిరిగి చూసింది

ప్రసన్న!

వాసంతి ముఖం వికసించింది.

"బాగున్నాను. నువ్వొక్కతి వే వచ్చావా!" అడిగింది వాసంతినవ్వుతూ

"అవునండీ! ఆయన ఆఫీసు కెళ్ళేరు

'గాజుల షాపుక్కూడా నేను రావాలా! అని కసరుకుంటారు దగ్గరేగా? అందు కని నేనే వచ్చేను!" అంటూ నవ్వింది ప్రసన్న

"పెద్ద మగాడయి పోయాడు వైజాగులో వుండగా నాకు ఒక్క గాజు లేవిటి . సవరాల షాపుక్కూడా సాయం వచ్చేవాడు!" అంటూ నవ్వింది వాసంతి

ప్రసన్నకూడా వాసంతి మాటలకి నవ్వాపుకోలేనట్లు నవ్వింది ఇద్దరూ బేరం పూర్తి చేసేక "రండి! మా యింటికెళ్దాం!" అంది ప్రసన్న.

వాసంతి కాదనలేదు

ఎలాగూ ప్రకాశరావు అప్పుడే రాడు, పిల్లలు స్కూల్నుంచి రావటానికి ఇంకా టైముంది.

ఇద్దరూ కలిసి కబుర్లు చెప్పుకుంటూ ఇల్లు చేరుకున్నారు. ప్రసన్న వాసంతిని ఆదరంగా కూర్చోబెట్టి కాఫీ యిచ్చింది. "నువ్వు త్రాగవూ?" అడిగింది వాసంతి. "ఊహు! సహించడంలేదు!" అంది ప్రసన్న సిగ్గుగా కళ్ళు దించుకుని

వాసంతి అనుమానంగా చూసింది

"ఏమన్నా విశేషమా?" వాసంతి ప్రశ్నకు ప్రసన్న నవ్వి "ఊఁ!" అంది

"అదా సంగతి! నా దగ్గర సిగ్గెందుకు? నీ కేం యిష్టమో చెప్పు! చేసి తీసుకొస్తాను!" అంది వాసంతి సరదాగా

ప్రసన్న నవ్వింది.

"నిమ్మకాయ పచ్చడి కావాలా?" అంది వాసంతి చిలిపిగా నవ్వుతూ "నాకు పచ్చళ్ళు పెట్టడం రాదు." అంది ప్రసన్న అమాయకంగా.

"మీ ఆయిన కొచ్చుగా! సాయం చెయ్యడూ?" అడిగింది వాసంతి.

"ఎక్కడ? ఎప్పుడూ ఆఫీసే! టైముండదు!" అంది ప్రసన్న

"లేదులే! పెళ్ళానికి సాయం చేయటానికి నామోషి! నేను అడుగుతానుగా!" అంది వాసంతి.—

టైము నాలుగవుతోంటే వాసంతి వెళ్ళడానికి లేచింది "మీరిద్దరూ మా యింటికి రండి!" అని చెబుతూ ప్రసన్న నవ్వుతూ తల వూపి గుమ్మందాకా వచ్చింది

○ ○ ○ ○

ప్రకాశరావు ఆఫీసు కెళ్ళి పోయేక గబగబా తయారయి బుట్ట తీసుకుని వడి వడిగా అడుగులేసింది వాసంతి.

అప్పుడే పోపు వేసిన దబ్బకాయ పచ్చడి సీసాలో పెట్టుకుని 'మొన్న యిచ్చిన నిమ్మకాయ పచ్చడి ప్రసన్నకి నచ్చిందో లేదో' అనుకుంటూ నడుస్తోంది వాసంతి


'అరుణ్ కూడ రుచి చూసే వుంటాడు! అప్పుడు తనకి వంట చెయ్యడం రాదని నవ్వేవాడు ఇప్పుడేమంటాడో చూడాలి!" అని నవ్వుకుంది వాసంతి

'ప్రసన్నతో స్నేహం కుదిరేకా తనకి బాగా కాలక్షేపమవుతోంది! ప్రసన్నని తనీరోజు యింటికి తీసుకెళ్ళాలి' అనుకుంటూ మెట్లెక్కసాగింది వాసంతి.

అరుణ్ ఇల్లు మేడమీద భాగంలో వుంది.

లోపల అరుణ్ గొంతు వినబడ్డంతో తక్కున ఆగిపోయింది వాసంతి.
తన పేరు వినబడ్డంతో తనకి తెలియ కుండానే ఆ మాటలు వినసాగింది వాసంతి.
"ఆవిణ్ణి ఎక్కువ చేరనియ్యకు. పచ్చళ్ళూ గిచ్చళ్ళూ అంటూ పూసుకోవాలని చూస్తోంది!" అది అరుణ్ గొంతు.
"అలా అంటారేమిటి? పాపం చాల మంచావిడలా కనిపిస్తోంది. మీరంటే చాలా అభిమానం!" ప్రసన్న గొంతులో ఆశ్చర్యం!
"అందరూ మంచివాళ్ళే!నీకు తెలియదు, ఆవిడ కేరక్టర్ లూజు!"
"ఛ! అలా అనిపించడం లేదు నాకు!" ప్రసన్న గొంతులో అపనమ్మకం!
"నువ్వు నోర్మూసుకుని నా మాట విను! తెలియని సంగతులు నేను చెప్పను! ఆవిడ నాతోనే... నేను చిన్నవాణ్ణని లేకుండా రాసుకుని రాసుకుని మాట్లా డేది!" అరుణ్ కంఠంలో ఒలుకుతోన్న చులకన భావం!
వాసంతి మ్రాన్పడి పోయింది!
ఆమె కళ్ళనిండా అవమానంతో పొంగిన కన్నీళ్ళు!
ఆమె కారుతోన్న కన్నీళ్ళని తుడుచు కోవాలన్న ధ్యాసకూడా మరిచిపోయి గిరుక్కున వెను తిరిగి మెట్లు దిగి రోడ్డు మీద కొచ్చేసింది.
ఆమె మనసుమాత్రం అరుణ్ చేసిన అవమానాన్ని తట్టుకోలేకుండా వుంది.
అరుణ్ తనమీద ఇంత అభాండం వేస్తాడా?
వాసంతికి మతి పోతోంది!

ఆ రోజులు గుర్తొచ్చేయి!
—అరుణ్ ఇంజనీరింగ్ ఫస్టియర్ చదువు తున్నాడు.
ఆ రోజు ప్రకాశరావింకా ఆఫీసు నుండి రాలేదు.
వాసంతి బీరకాయలు చెక్కుతోంటే పక్కనే కూర్చొని కబుర్లు చెబుతున్నాడు అరుణ్.
వాసంతి వ్రేలు సర్రున తెగింది.
"బాబోయ్! రక్తం!" అరుణ్ కంగారు పడుతూ వాసంతి చేతిని పట్టుకున్నాడు.
రక్తం చుక్కలు చుక్కలుగా కారు తోంటే గబుక్కున వాసంతి వేలు నోట్లో పెట్టుకున్నాడు.
"అదేం పని?" కసిరింది వాసంతి.
సరిగ్గా అప్పుడే ప్రకాశరావు ఇంట్లోకి వచ్చేడు.
"బావగారూ! అక్కయ్య వేలు తెగింది!" అంటూ చెప్పేడు అరుణ్.
ప్రకాశరావు మాట్లాడలేదు!
"బావగారు సీరియస్‌గా వున్నారు. కాసేపున్నాక వస్తాను!" అంటూ వెళ్ళి పోయేడు అరుణ్.
"అలా వున్నారేం?" అడిగింది వాసంతి కాఫీ అందిస్తూ.
ప్రకాశరావు భార్య ముఖంలోకి చూసి "నువ్వు ఆరుణ్‌తో చనువు తగ్గించు!" అన్నాడు సీరియస్‌గా.
వాసంతి ఆశ్చర్యపోయి చూసింది.
"మీ మగబుద్ధి చూపిస్తున్నారు! అరుణ్ ఎంత పిల్లాడని!" అంది కోపంగా. "పసి వాడు మాత్రం కాదు! అతనికి పంధొ మ్మిదికి తక్కువ వుండవు! ఆవయసులో మగపిల్లలకు వచ్చే వింత ఆలోచనలు నీకు



తెలియవు!" అన్నాడు ప్రకాశరావు చిరాగ్గా.

వాసంతికి అర్థంకాలేదు

అరుణ్ మీద నింద వేయడం ఆమెకు నచ్చలేదు!

కాని తర్వాత ఆమె- ఆమెకు తెలియకుండానే అరుణ్ చర్యలు గమనించ సాగింది

జాతకం చూస్తానంటూ వాసంతి చేతిని పట్టుకున్నప్పుడు అతని చూపుల్లో తొట్రుపాటు- కాఫీ అందిస్తున్నప్పుడు చేతివ్రేళ్ళని తాకి సంతృప్తిపడే అతని చూపులు!

వాసంతి కోపం వచ్చినా నిగ్రహించుకొనేది!

తెలిసీ తెలియని వయసులో- వయసు వికసిస్తోన్న తరుణంలో పరిచయమైన స్త్రీ తనే కావటంవల్ల అతనలా ప్రవర్తిస్తున్నాడని సమర్థించుకొని తప్పుకుతిరిగేది, అతన్నొక నేరస్తుడిగా పరిగణించడానికి ఆమె మనసంగీకరించేదికాదు!

నువ్వే అరుణ్ని ఎంకరేజ్ చేస్తున్నావని ప్రకాశరావు కోపగించుకున్నప్పుడు ఏం చెయ్యాలో తోచేదికాదు వాసంతికి

"చిన్నవాణ్ని ఎలా నీచంగా అంచనా వేసి తప్పుపట్టేది?" అని బాధపడేది

అప్పుడే ప్రకాశరావుకి వూరు బదిలీ అయింది

—వాసంతి బాధగా నిట్టూర్చింది, తమ్ముడిలా చూసిన అరుణ్ తప్పుగా అంచనావేసి తనమీదే నిందవేసి నిందించటం- ఆమెకి చెప్పలేని బాధ కలిగింది. వాళ్ళ బలహీనతలు తనకేసి రుద్దడం... "ఛీ! ఏం మగాళ్ళు!" అంటూ ఛీత్కారం చేసింది ఆమె అంతరంగం.

○ ○ ○

రైల్వే జంక్షన్



తానే స్వయంగా బయల్దేరాల్సిందే! అంతకు మించి గత్యంతరం లేదు. కానీ ఈ సైక్లోన్ గాలిలో, ఈ కుండపోత వర్షంలో డ్రైవ్ చేయడం సాధ్యమవుతుందా? తన కారుకూడా ఏదయినా ప్రమాదంలో చిక్కుకుంటే? ముందిక్కడ ట్రైన్స్ వర్కింగ్ అంతా

అస్తవ్యస్తం అయిపోతుంది. తనీ పరిస్థితిలో ఆఫీసు వదలడం శ్రేయస్కరం కాదు. ఈ సమయంలో తన డ్యూటీ నిర్లక్ష్యం చేశాడని తెలిస్తే జనరల్ మేనేజర్ చాలా నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తాడు. తన కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్ పాడవటం, నార్త్ ఫ్రాంటియర్ రైల్వేకి ట్రాన్స్ఫర్— ఇలాంటివి చాలా ఎదుర్కోవాలి!

అశాంతిగా కంట్రోల్ ఆఫీస్ బయటికొచ్చి నిలబడ్డాడు రావ్

అక్కడే బెంచీ మీద ముడుచుకూర్చుని సిగిరెట్ తాగుతున్న ఖాదర్ లేచి నిలబడ్డాడు

అతనిని చూస్తే కోపం ముంచుకొస్తోంది రావ్‌కి. కానీ తను చేయగలిగిందేమీ లేదు. అసలిదంతా తనవల్లే జరిగింది

సుస్మితను సినిమాకు పంపకపోతే ఏ గొడవా ఉండేది కాదు. కాని ఆమె కోరిందల్లా చేయటం తన బలహీనత, సుస్మిత తల్లిలేని పిల్ల! తన ఉద్యోగం తాలూకూ వత్తిడి వల్ల ఇంచుమించుగా తండ్రి లేనిది కూడా! అందుకే అంత ప్రేమగా చూచుకోవడం! సుస్మిత ఒంటరితనం పోవాలంటే ఆమెకు తల్లి కావాలి! అందుకే ఈ తాపత్రయమంతా! చంద్రకళ తన కోసమే కాదు డా సుస్మిత కోసం కూడా కావాలి!

ఎదురుగ్గా ఆఫీస్ కాంపౌండ్‌లో ఉన్న పెద్ద చెట్టు గాలి వేగానికి విరిగి పడేలా ఊగిపోవటం కనిపించింది ఆ చీకట్లో రావ్ గుండెలు ఝల్లుమన్నయ్ ఇంక ఆలస్యం చేస్తే లాభం లేదు గాలి మరీ ఎక్కువయి పోతోంది.

సుస్మిత కార్లో నిర్మానుష్యమయిన రోడ్ మధ్యలో కూర్చుని ఎంత బెంబేలెత్తి పోతోందో ఏమో!

"ఖాదర్!" పిలిచాడు రావ్

"యస్సార్!"

"స్టాఫ్ కార్ 'కీ' ఇవ్వు!"

ఖాదర్ తాళం చేతులు ఇచ్చాడు

ం జరిగిన కథ ం

డివిజినల్ రైల్వే మానేజర్ రావ్ చుట్టూ ఫైల్స్, రైళ్ల గొడవలు, చంద్రకళ ఇవిగాక తన చిన్నకూతురు సుస్మిత... ఎవర్ని గురించీ తీరిగ్గా నిర్ణయం తీసుకునే సమయం లేదు- సైక్లోన్ సూచనలు- కరెంట్ పోవడం- సుస్మిత సినిమా గోల ... సినిమా ఐపోయినా తిరిగి రాలేని సుస్మిత ఎన్నాళ్లగానో చంద్రకళ మీది రావ్ ప్రేమ నిరర్థకంగా వ్యక్తం అవడం- ఈ లోగా చీకట్లో రైల్వేస్టేషన్‌లో తన ఎమర్జన్సీ పని! చిందరవందర గాలి హోరులో రైళ్ల రాకపోకలకి తన శతావధానం- సుస్మిత మీద ధ్యాస, తనభార్య పోయినప్పటి నుంచి బిడ్డ మీది గారాబం..

రావ్ మెట్లుదిగి పోర్టికోలో ఉన్న కారు డ౦౦ తెంచి లోపల కూర్చున్నాడు
గాలి తీవ్రతకు కారు ఊగుతోంది. ఈ గాలికీ, వర్షానికి కారు డ్రైవింగ్ తన ఆధీనంలో ఉంటుందా?
ధైర్యం చాలటం లేదు రావ్‌కి అయినా రిస్క్ తీసుకోక తప్పదు.
ఇంజన్ స్టార్ట్ చేశాడు
ఖాదర్ నెమ్మదిగా కారు దగ్గరకొచ్చి నిలబడ్డాడు
రావ్ అతనివంక ప్రశ్నార్థకంగా చూశాడు.
"సార్!" అతని పెదాలు కదిలినాయ్ గానీ రావ్‌కి మాట వినిపించ లేదు కిటికీ అద్దం కిందకు దించాడు
"పాపను నేను తీసుకొస్తాను! మీరిక్కడే ఉండండి!"
రావ్ ఆశ్చర్య పోయాడు
హఠాత్తుగా ఎందుకింత మంచివాడయి పోయాడితను?
తను డోర్ తెరచుకుని కిందకు దిగగానే ఖాదర్ స్టీరింగ్ దగ్గర కూర్చున్నాడు.
"లీలామహల్ అన్నారు కదూ?"
"ఇప్పుడే విలియమ్స్ ఫోన్‌లో మాట్లాడాడు. కారుకి గవర్నరుపేట బ్రిడ్జి దగ్గర యాక్సిడెంట్ అయిందట! దెబ్బలేం తగల్లేదు!" ఆదుర్దాగా చెప్పాడు రావ్
ఖాదర్ చిన్నగా నవ్వాడు,
"వెల్తా సార్! ఎంత రిస్కయినాసరే– తీసుకుని మీపాపను తీసుకొస్తాను! ఎందుకంటే నాకూ సరిగ్గాఇంతే వయసుగల పాప ఉండేది! ఆపాపకు హఠాత్తుగా ప్రాణంమీది కొచ్చినప్పుడు రైల్వేహాస్పిటల్‌కి తీసుకెళ్ళాను డ్యూటీమీదున్న లేడీ డాక్టరు నిర్లక్ష్యంవల్ల పాప ప్రాణాలు పోయాయి ఆ విషయమంతా వివరంగా వ్రాసి ఆ లేడీ డాక్టరుమీద చర్య తీసుకోవలసిందని నేను అర్జీఇస్తే మీరా కాగితం చింపి అవతల పారేసారు. ఎందుకంటే కడుపు కోతంటే ఏమిటోమీకు తెలీదు కనుక! అది మీకు తెలియాలనే నేను ఇందాక వెళ్ళనని చెప్పాను! కాని... కాని... మనసు ఉండ బట్టటంలేద్సార్-నాపాప కళ్ళముందు మెదుల్తోంది! మీకోసం కాకపోయినా- ఆపాపకోసం వెళ్ళక తప్పటంలేదు... "కళ్ళల్లో నిండిన నీటిని తుడుచుకున్నాడతను కారు నెమ్మదిగా కదిరి రోడుమీద నిండిన నీటిని చీల్చుకొంటూ ముందుకి వెళ్ళిపోయింది
రావ్ నిశ్చేష్టుడయి నిలబడి పోయాడక్కడే!

○ ○ ○ ○


విజయవాడలోని రూట్‌రిలే కాబిన్ చాలా అస్తవ్యస్తంగా ఉందారోజు
కాబిన్ ఏ యస్ ఎమ్ (అసిస్టెంట్ స్టేషన్‌మాస్టరు) విశ్వనాథం ఓసారి ఎదురుగ్గా ఉన్న పానెల్ చూసాడు


జీవం ఉట్టిపడేలాగ మురియండి
Liril
THE FRESHNESS SOAP
లిరిల్

"రాజూ! ఇదిగో- ఈ ట్రాక్సు కూడా ఫెయిలయాయ్-" అన్నాడు తోటి ఏఎస్సెమ్ రాజుతో.
రాజు ఫోనులో మాట్లాడుతున్నవాడల్లా పానెల్ దగ్గరకొచ్చి పరీక్షగా చూసాడు
"అవును! నెంబర్ ఫైవ్, ఫోర్ ప్లాట్‌ఫారాలకు సిగ్నల్ క్లియర్ అవ్వవిక!" అన్నాడతను
"అందుకే ఇలాంటి వెదర్ ఉన్నప్పుడు డ్యూటీకి రాకూడదు అన్ని రైళ్ళు పైలట్ చేయడం, *పాయింట్స్ క్లాంప్ చేయడం- పెద్ద తలనొప్పివ్యవహారం!" చిరాగ్గా అన్నాడు విశ్వనాథం
ఫోన్ మోగటం మొదలు పెట్టేసరికి విశ్వనాథమే రిసీవర్ అందుకున్నాడు
"విశ్వనాథం!" స్టేషన్‌డ్యూటీలో ఉన్న ,ఏఎస్సెమ్, వెంకటేశ్వర్రావ్ గొంతు వినిపించింది
"యస్!"
"ఫిఫ్టీఫోర్‌డౌన్ వదిలిందా!"
"ఇప్పుడే వదిలింది!"
"నెంబర్‌ఫోర్, ప్లాట్‌ఫారం తీసుకుంటున్నావా?"
"నానెత్తిమీద తీసుకుంటున్నాను" చిరాగ్గా అన్నాడు
"క్రాఫ్ పాసవుతుందేమో జాగ్రత్త!"
ఆమాటకి విశ్వనాథానికి నవ్వొచ్చింది
"లేపోతే ఏమిటి? ఇక్కడ ఎస్ అండ్ టి (సిగ్నల్ అండ్ టెలి కమ్యూనికేషన్) ఫెయిల్యూర్ ఎక్కువయిపోయి చస్తున్నాను-"
"అయితే ఏంచేద్దామంటావ్" అడిగాడు వెంకటేశ్వర్రావ్
"నెంబర్ సిక్స్‌లోకయితే పైలటింగ్ లేకుండా తీసుకోవచ్చు!"
"నెంబర్ సిక్సా! వద్దు!"
"ఎందుకొద్దు?"
"మద్రాస్ డైరక్షన్ బళ్ళన్నీ ఇక్కడే రెగ్యులేట్ చేస్తారట!
అందుకని అయిదు, ఆరు ప్లాట్‌ఫారాలు ఇరవైరెండు బోగీలున్న సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లకోసం రిజర్వు చేద్దామని ప్లాన్!"
"సరే"
పాయింట్స్ క్లాంప్ చేయించడానికని ఏర్పాటు చేయబడ్డ పాయింట్స్‌మన్ దుర్గయ్యను పిలిచాడు విశ్వనాథం

---

* రైళ్ళను ఒక ట్రాక్ నుంచి మరో ట్రాక్‌కి మళ్ళించేందుకు 'పాయింట్స్' ఏర్పాటు చేస్తారు పాయింట్స్‌ని స్టేషన్నుంచి గానీ, కేబిన్ నుంచిగానీ లివర్స్ ద్వారా ఆపరేట్ చేస్తారు ఆ పాయింట్స్‌కి ఎలక్ట్రిక్ డిటెక్షన్ అమర్చినప్పుడు అవి పాడయితే వాటిని సెట్ చేసి కదలకుండా 'క్లాంప్' అనే పరికరంతో నొక్కి పట్టడమే 'క్లాంపింగ్'



ఏంసార్ రాంగ్ హ్యాండ్ సిగ్నల్‌లాంప్‌కో మార్చుకు దుర్గయ్య లేచి దగ్గర కొచ్చాడు

'దుర్గా, రామారావ్ వెళ్ళి పాయింట్స్ క్లాంప్ వేసుకురావాలి! ఫిఫ్టీఫోర్ డౌన్ నెంబర్ ఫోర్‌లోకి పైలెట్ చేయిమంటున్నారు.

ఏం సార్! ఇంత పెద్ద గాలీ వానా కొడుతూంటే ఎవరు పోతారు? నేను పోను!"

అన్నాడు దుర్గయ్య నిర్లక్ష్యంగా అతని దగ్గర సారావాసన గుప్పుమంటోంది దుర్గయ్య సంగతి స్టేషన్లో అందరికీ తెలుసు ఎవ్వరి మాటా వినే రకం కాదు డ్యూటీకూడా సరిగ్గా రాడు అయినా గాని అతని మీద క్రమశిక్షణ చర్య తీసుకునే వారెవ్వరూ లేరు ఒకసారి నెలంతా ఆబ్సెంట్ అయి ఆ నెలలో జీతం డ్రా చేయనందుకు పేషీట్స్ చేసే గుమాస్తాని చావకొట్టాడు మరోసారి అతనిని ట్రాన్స్‌ఫర్ చేయడానికి ప్రయత్నించిన ఆఫీసర్ గదిలోకి వెళ్ళి కత్తి చూపించి ఆర్డర్స్ కాన్సిల్ చేయించాడు ఈ విషయాలన్నీ తెలిశాక అతని జోలికి ఇంకెవరూ పోలేదు

సరే! నువ్వు వెళ్ళనంటున్నావని సీనియర్ డి వో యస్ కి చెప్తాను.'

దుర్గయ్య సిగిరెట్ వెలిగించుకుని నిర్లక్ష్యంగా విశ్వనాథం మీదకు పొగవదిలాడు

రైల్వే మినిష్టరుకి కూడా చెప్పండి! అప్పుడుగానీ రంజు గుండదు."

విశ్వనాథం కంట్రోల్ ఆఫీస్‌కి రింగ్ చేశాడు

మహీధర్ ఫోన్ అందుకున్నాడు

దుర్గయ్య విషయమంతా చెప్పాడు విశ్వనాథం

'ఆల్‌రైట్! అతనిని సస్పెండ్ చేస్తున్నానని చెప్పు!" అన్నాడు మహీధర్

ఆ సంగతి చెప్పగానే దుర్గయ్య ఫెల్లున నవ్వాడు

"సస్పెండా? నీయమ్మ- నా సర్వీస్‌లో ఇప్పటికి నూట పధ్నాలుగు సార్లు సస్పెండయానని ఆ 'డి.వో.యస్. కి చెప్పు! నీయమ్మ— తుఫానులో పాయింట్లు కట్టాలంట! పాయింట్స్‌మెన్ అంటే ప్రతోడికీ లోకువే! వర్షంలో పనిచేయమంటారు గానీ రెయిన్‌కోట్లు సప్లయ్ చేయరు! రాత్రుళ్ళు చీకట్లో వాగన్ల మధ్యన దూరమంటారు గానీ టార్చ్‌లైట్లు సప్లయ్ చేయరు! దొంగనాయాళ్ళు."

ఆ మాటలు మహీధర్‌కి కూడా ఫోన్ ద్వారా వినబడుతూనే ఉన్నయ్. అయితే ఇది అతనికి కొత్తేం కాదు. ఇలాంటి పొగరు బోతులు డివిజన్‌లో మరో ఇద్దరు ముగ్గురున్నారు. వాళ్ళను చూసీచూడనట్లు పోవటమే ఉత్తమమైన మార్గమని అందరూ చెప్తూంటారు.

"సరే! స్టేషన్‌ని అడిగి ఇంకో పాయింట్స్‌మన్ ఎవరయినా ఉంటే కాబిన్‌కి పంపమనండి!"

"ఆల్‌రైట్ సర్!" విశ్వనాథం ఫోన్ పెట్టేశాడు.

ఇంకోమనిషి వచ్చి పాయింట్స్ క్లాంప్ చేసే వరకూ మెడ్రాస్ ఎక్స్‌ప్రెస్ సిగ్నల్ దగ్గర ఉండాల్సిందే!

వెస్ట్ కాబిన్ ఫోన్ చేశాడు.

"హలో!" అన్నాడు విశ్వనాథం.

"ఢిల్లీ జనతా సిగ్నల్ కొచ్చేసింది. ఫిఫ్టీఫోర్ డౌన్ ఇంకా ప్లాట్‌ఫారం మీదకు తీసుకోలేదా!"

"* పైలట్ చేయాలయ్యా బాబూ! ఇప్పుడెక్కడ వస్తుందది?"

వెస్ట్‌కాబిన్ విశ్వనాథం మాటలు వినిపించుకోకుండా తన ధోరణిలో మాట్లాడుతూనే ఉన్నాడు.


"రాయనపాడులో పాసింజెర్ వెయిటింగ్! గోదావరి రైట్‌టైమ్- దాని వెనుక జి.టి. ఎక్స్‌ప్రెస్-"

విశ్వనాథానికి వింటూంటేనే చిరాకుగా ఉంది. ఇన్ని బళ్ళు ఈ పరిస్థితుల్లో రిసీవ్ చేసుకోవడమంటే తలప్రాణం తోకకొస్తుంది.

ఈ వ్యవహారంలో ఎక్కడే పొరబాటు జరిగినా- రైలుకి ప్రమాదం— తనకు పనిష్మెంట్—

ఇంతకు ముందు ఓ రోడ్‌సైడ్ స్టేషన్లో జరిగిన అనుభవం చాలు! రాత్రి పన్నెండింటికి తనను రిలీవ్ చేయాల్సిన ఏ ఎస్సెమ్ డ్యూటీకి రాలేదు, దాంతో తనే పొద్దున్నవరకూ డ్యూటీ చేయాల్సి వచ్చింది. తెల్లారుజామున మూడింటికి నిద్ర ఆపుకోలేక కుర్చీలోనే నిద్రపోయాడు. ఆ నిద్రమత్తులో ఒక ఇంజన్ ఉన్న లైన్ మీదకు ఇంకో గుడ్స్ ట్రైన్‌కి సిగ్నల్ ఇచ్చేశాడు. దాంతో ఇంజనూ, కొన్ని

(సిగ్నల్ పరికరాలు చెడిపోయినప్పుడు రైళ్ళను లిఖిత పూర్వకమయిన అనుమతితో స్టేషన్‌లోకి తోడ్కొని రావటాన్ని పైలటింగ్ అంటారు)



ఆమెను మొదటిసారిగా చూస్తూనే తనకు మతి పోయినట్లయింది. తనంతవరకూ మరే ఆడపిల్లలోనూ చూడనంత అందం! అందానికి మించిన ఆకర్షణ.
కొద్దిక్షణాలు పెరట్లో నూతిదగ్గర నిలబడ్డ ఆమెనే చూస్తుండి పోయాడు.
ఆమె ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతోందిట! వయసులో తనకంటే రెండేళ్ళు పెద్దది!
అయితే ఈతేడాలేమీ ఆమెమీద ఆకర్షణను తగ్గించలేక పోయినయ్.
ఎలాగయినా ఆమెతో మాట్లాడాలని, పరిచయం చేసుకోవాలనీ తహతహ!
కానీ భయం!
మాట్లాడితే ఆమె ఏమంటుందో, ఎక్కువగా ఆమె వేపు చూస్తే తన తల్లి దండ్రులకు రిపోర్ట్ చేస్తుందేమో- అన్నీ భయాలే!
భయంతో పాటు ఆమె మీద కోరిక కూడా విపరీతంగా పెరిగిపోవడం ప్రారంభించింది.
రాన్రాను వాళ్ళ కుటుంబానికీ తమ కుటుంబానికీ మధ్య చనువు ఏర్పడింది. తనను ముందస్తుగా తులసే పలకరించింది ఓరోజు.
"మిగతా అందరూ సాయింత్రం ఆ గ్రౌండ్‌లో ఆటలాడుతోంటే నువ్వు ఆడవేం?"
తను సిగ్గుపడిపోయాడు.
"చదువుకోవాలి" అన్నాడు నెమ్మదిగా.
"వట్టి పుస్తకాల పురుగువన్నమాట!" నవ్వుతూ అని వెళ్ళిపోయింది.
ఆ తరువాత అనేక సార్లు ఆమె రోడ్ మీద ఎదురయినప్పుడూ, తమ ఇంటికి వాళ్ళక్కయ్యతో పాటు వచ్చినప్పుడూ- తను మాట్లాడాలని ప్రయత్నించినా,

నోటమాట వచ్చేది కాదు. ఏదో జంకు! ఈ విషయం తెలుసుకుందేమో- ఆ తరువాత హఠాత్తుగా తనను ఆటలు పట్టించడం ప్రారంభించిందామె.

"వుడ్ స్టాక్ పిక్చర్ చూశావా?" తను ఓ సాయంత్రం డాబామీద కూర్చుని చదువుకుంటూంటే పైకొచ్చి అడిగింది.

"ఊహు!"

"ఎందుకని?"

"ఇంగ్లీష్ సినిమా కదా అది!"

"స్టూడెంట్స్ అందరూ విరగబడి చూస్తూంటే ఇంగ్లీష్ సినిమా అంటావేమిటి జీవితం అంటే నీ గురించి నువ్వు చూచుకోవటం కాదు! చుట్టు పక్కల వాళ్ళను కూడా చూడాలి!" హేళనగా అంది.

తనకు ఆమె అందం చూస్తూంటే- నోటమాట రావటం లేదు.

"ఖర్మ! మాట్లాడడం కూడా చేతకాదా ఏమిటి నీకు."

"ఏం మాట్లాడను?" నవ్వుతూ అడిగాడు.

"ఫస్ట్ క్లాస్ చదువులో రావడం గొప్ప కాదు! మిగతా అన్నిట్లోనూ కూడా రావాలి!"

ఆమె ఏం మాట్లాడుతోందో తన కర్థమయేదే కాదు.

ఓ రోజు కాలేజినుంచి వచ్చి ఆమెకోసం వాళ్ళింటికెళ్ళి బయట నుంచి పిలిచాడు

"ఎవరు?" అందామె లోపలి గదిలో నుంచి.

"నేనే- మహీధర్..."

"ఒక్క నిమిషం ఆగు! డ్రస్ ఛేంజ్ చేసుకుంటున్నాను-"

తన గుండెలు వేగంగా కొట్టుకున్నయ్.

ఆమె అందాన్ని నగ్నంగా చూడాలన్న కోరిక ఊగించి వేసింది. వాళ్ళక్కవంటింట్లో ఉన్నట్లు తెలుస్తూనే ఉంది. నెమ్మదిగా ఆ గది దగ్గరకెళ్ళి తలుపు సందులోనుంచి లోపలకు చూశాడు.

జాకెట్ మార్చుకుంటూ హఠాత్తుగా తన వంక చూసిందామె. అంతే! తను వెనక్కి తిరిగి పరుగెత్తుకుంటూ ఇంటికి వచ్చేశాడు. లోపల భయం! ఆమె తన తల్లిదండ్రులతో చెప్తుందేమో! ఇప్పుడేమిటి చేయటం? ఆమెకు కనిపించకుండా చీకటి పడే వరకూ రోడ్డుమీద తిరిగి ఇల్లు చేరుకున్నాడు.

మెట్లెక్కుతోంటే ఛటుక్కున ఆమె తన కెదురుగ్గా వచ్చి నిలబడింది.

"ఏయ్! నేను బట్టలు మార్చుకుంటూంటే తలుపు సందులో నుంచి చూశావ్ కదూ?"

"ఊహు! లేదు..." తడబడుతూ మాట్లాడాడుతను.

"అబద్ధాలు చెప్పావంటే మీ అమ్మగారితో చెప్తాను-"

"ప్లీజ్! చెప్పొద్దు!" దీనంగా అన్నాడు తను.

ఆమె నవ్వేసింది.

"సరే! పోనీలేగదాని వదిలేస్తున్నాను-"

రావిశ్రీమన్నారాయణ, M.A.,

4

అనితర సాధ్యమైన
సరికొత్త సాంఘిక నవలలు

1. **బకాసురుడి బ్రదర్స్!** ...25రూ.
2. **బోగస్ బతుకులు** ....15రూ.
3. **ఇన్‌స్పెక్టర్ ఇందిర** ....15రూ.
4. **తెలుగు మోసం జిందాబాద్!**..15రూ.

ఉపవర్ణన లెందుకు? నేటి నాగరిక (?) సమాజాన్ని
పెక్కు కోణాల్లో నుంచి-ప్రేమ స్నేహం మధుర మమతానుబంధాల
ఫ్రేమ్ లోపలే అనేకమార్లు చదివించి ఆలోచించేటట్లుగా చేసే
హాస్య వ్యంగ్య ధోరణిలో ఇంతకన్న నిశితంగా, నిజాయితీగా
నిర్భయంగా వ్రాయబడిన నవలలు మీరు గతంలో చదివినామని
నిజాయితీగా భావిస్తే ఇదే మా సవాల్ ఇక మీ జీవితశేషంలో
మా ప్రచురణలు మీ పవిత్ర హస్తాలతో అంటుకోవద్దు!
నెం 1 ప్రపంచస్థాయి గెటప్ ఇవ్వబడిన పై 4 నవలలు 55రూ M.O.
చేస్తే, రిజిస్టర్డ్ పోస్ట్‌లో మీకందుతాయి లేదా 20రూ. M.O చేస్తే
40రూ. VPగా పంపబడతాయి

VARALAKSHMI PUBLICATIONS
11-2nd st., B.N.ROAD, T.NAGAR MADRAS-600 017

గమనిక 'బకాసురుని బ్రదర్స్'' వెలువడింది మిగతా 8 ఏప్రిల్‌లో వెలువడతాయి ఓ కార్డు వ్రాస్తే పూర్తి వివరాలున్న ఓ అందమైన 'స్టికర్', ఒక బ్రోచర్ మీకందుతాయి

అంతే! ఆ రోజు నుంచీ ఆమెతో మాట్లాడడం మానేశాడు. ఆమె నుంచి తప్పించుకు తిరగటం మొదలు పెట్టాడు. ఓ రోజు ఊళ్ళో ఓ సినిమా పత్రిక సినీనటులకు అవార్డ్స్ ఫంక్షన్ ఏర్పాటు చేసింది.

తమకు ఆ ఫంక్షన్‌కి పాస్‌లుదొరకడంతో అందరూ సాయింత్రం ఐదు గంటలకే అక్కడికెళ్ళిపోయారు. తను ట్యూషన్‌నుంచి ఇంటికి చేరుకొనేసరికి పొద్దుగూకిపోయింది. స్నానంచేసి పుస్తకాలు తీసుకొని డాబామీద కెళ్ళబోతుంటె తులసి ఎదురొచ్చింది.

"నువ్వు యాక్టర్స్‌ని చూడ్డానికెళ్ళలేదా?" ఆశ్చర్యంగా అడిగాడుతను.

"లేదు–" అంటూ ఇంట్లోకొచ్చేసి సోఫాలో కూర్చుంది.

తనకది మరీ విడ్డురంగా కనిపించింది. ఆమెవంకే చూస్తూ నిలబడి పోయాడు.

"మా ఇంటిలో వారందరూ వెళ్ళారు- నేనొకర్తినే ఉన్నాను" అంది నవ్వుతూ.

తను ఏమీ మాట్లాడలేదు.

"మనవాళ్ళు రావడానికి ఇంకా రెండుగంటలు పడుతుందికదూ?" ఆమే అడిగింది

"ఆ- పడుతుందనుకుంటాను-"

"అంతవరకూ ఇంటిలో ఇద్దరమే," రహస్యంగా మాట్లాడుతున్నట్లు అంది. తన గుండెలు వేగంగా కొట్టుకున్నాయ్. ఏదో భయం-

కొద్దిసేపు ఇద్దరూ నిశ్శబ్దంగా ఉండిపోయారు. ఆమె ఏదో సినిమాపత్రిక పట్టుకుని పేజీలు తిరగేయసాగింది.

ఆపని పూర్తయ్యాక సోఫాలోనుంచిలేచి బద్ధకంగా వళ్ళు విరుచుకుంది.

"అలా బట్టలు మార్చుకుంటుంటే దొంగతనంగా చూసినవాడివి, ఎదురుగ్గావస్తే అలా భయపడతావేం?" అంది కవ్వింపుగా,

తనకు చెమటలు పట్టేసినయ్.

ఆమె ఎందుకలా మాట్లాడుతోందో తెలీదు. తనను పరీక్షించడానికేమో!

తులసి గోడదగ్గిరకెళ్లి గోడకానుకొని నిలబడింది.

"ఎందుకలా భయపడుతున్నావ్?" నవ్వుతూ అడిగింది.

తను సిగ్గు పడ్డాడు.

"భయమేం లేదు." అనేసి ముఖం మీద చెమటలు చేత్తో తుడిచేసుకున్నాడు.

"మీ అమ్మతో చెప్తానన్నా?"

తనకేం మాట్లాడాలో తెలీటం లేదు.

"ఊరికే అలా అన్నాను. నిజంగా చెప్తానా ఏమిటి?" లాలింపుగా అంది.

మరి కాసేపు నిశ్శబ్దం.

తనలో అన్ని రోజుల్నుంచీ ఆమె మీద పేరుకుపోయిన కోరిక బలం పుంజుకుంటోంది. ఆమెను స్పృశిస్తే చాలన్న తపన తీర్చుకునే అద్భుతమయిన అవకాశం లభించిందని తెలుస్తూనే ఉంది.

అయినా సంశయం- భయం!

ఆమె కాటుక కళ్ళు కవ్విస్తున్నాయ్. ఆమె చిరునవ్వు కవ్విస్తోంది. ఆమె రూపం' అవయవాలు అన్నీ రెచ్చగొడుతున్నాయ్. నిశ్శబ్దంగా సమయం గడచిపోతోంది గడియారం ఎనిమిది గంటలు కొట్టింది. ఆమె చదువుతోన్న పత్రిక పక్కన పడేసింది.

"నువ్వు వట్టి పిరికివాడివి." అనేసి చివాలున వెనక్కి తిరిగి వాళ్ళింటికెళ్ళి పోయింది. తను నివ్వెరపోయాడు.

ఆ రోజునుంచీ ఆమె మీద కోరిక మరింత పెరిగిపోయింది. తనెప్పటికయినా పెళ్ళంటూ చేసుకుంటే ఆమెనే చేసుకోవాలన్నంత గాఢమయిన కోరిక.

తను కాలేజీలో చదువుతున్నప్పుడు తులసి డిగ్రీ పూర్తిచేసి చదువాపేసింది.

ఓ రోజు తను కాలేజీ కెళ్ళబోతూంటే వాళ్ళింటి గడపలో నిలబడి "ఇట్రా, మాట!" అంది.

తను గడప దగ్గరకెళ్ళి నిలబడ్డాడు.

వాళ్ళింట్లో ఎవ్వరూ లేరప్పుడు'

"ఇదిగో" అంటూ ఓ కాగితం తన చేతికిచ్చింది. "కాలేజీ కెళ్ళాక చదువుకో." రహస్యంగా అంది.

తనకు మళ్ళీ భయం మొదలయింది. ఎవరయినా చూస్తున్నారేమోనని అటూ ఇటూ చూసి ఆ కాగితం గబుక్కున జేబులో పెట్టేసుకున్నాడు.

కాలేజీకెళ్ళే త్రోవలోనే ఓ చెట్టు కింద ఆగి, ఆత్రుతగా కాగితం తీసి చూశాడు.

"మధ్యాహ్నం నటరంగ్‌కు ఒక్కర్తెనే మాట్నీ కెళ్తున్నాను" అని ఉంది. అంతే. తనకు అర్థమయింది.

తనను సినిమాకు ఆహ్వానిస్తోంది. మధ్యాహ్నం వరకు క్లాసులో అన్యమనస్కంగానే గడిపాడు. వెళ్ళాలా, వద్దా? వెళ్ళాలనే ఉంది. కాని ఎవరయినా చూస్తే? ఆ చుట్టు పక్కల ఇళ్ళవాళ్ళో, తనింటివాళ్ళో, తమ బంధువులో, ఆమె బంధువులో- ఎవరు చూసినా నానాగొడవా అయిపోతుంది. తనింట్లోనే తను చాలా గిల్టీగా తిరుగుతూండాలి.

మధ్యాహ్నం కాలేజీ ఎగ్గొట్టి నటరంగ్ వేపు బయల్దేరేడు. అదీ తన ప్రమేయం లేకుండానే, తనకు ఏ మాత్రం తెలీకుండానే జరిగిపోతోంది. లోపల సంఘర్షణ సినిమాహాలుకి అతి సమీపంగా వచ్చేశాడతను.

లోపల తన కోసం ఎదురుచూస్తూ ఉంటుంది తులసి.

హఠాత్తుగా కాళ్ళకు బ్రేకులు పడిపోయినయ్. ఎదురుగ్గా వామనమూర్తిగారు. కిళ్ళీకొట్లో సిగరెట్టు కొంటూ నిలబడి ఉన్నాడు.

మరుక్షణం వెనక్కి తిరిగి వడివడిగా నడుచుకుంటూ కాలేజీకి వచ్చేశాడు.

వామనమూర్తి తమ వీధిలోనే ఉంటాడు, ఆయనకు అందరూ తెలుసు. తననూ,

తులసినీ చూశాడంటే మరుక్షణం ఆ వార్త పెద్దవాళ్ళకు చేరిపోతుంది.
ఆ సాయంత్రం పొద్దుగూకాక తను డాబామీద చదువు కొంటుంటే తులసి వచ్చింది.
"పిరికిపంద-" అనేసి తను మాట్లాడేందుకూ్కడా అవకాశం ఇవ్వకుండా మెట్లు దిగి పోయింది.
ఆ తరువాత చాలా రోజుల వరకూ తను ఆమెకు మొఖం చూపించలేక పోయాడు.
ఆమెకు పెళ్ళి సంబంధాలు చూడడం ప్రారంభించారు.
తనలో అశాంతి రగులుకుంది.
తులసిని తనే ఎందుకు చేసుకోకూడదు? కాని ఎలా సాధ్యం అది? తనకంటే వయసులో పెద్దది. కులాలు వేరు.. తను ఇంకా చదువుతూనే ఉన్నాడు.
మరో రోజు డాబామీద అర్ధరాత్రి వరకూ చదువుకుంటూ కూర్చున్నప్పుడు చప్పుడు కాకుండా వచ్చి దగ్గర నిలబడింది.
తను ఆశ్చర్యంగా లేచి నిలబడ్డాడు.
"నాకు పెళ్ళి సెటిల్ చేశారు తెలుసా." మరింత దగ్గరకొచ్చి రహస్యంగా అంది.
"తెలీదు..."
"నీకు నేనంటే ఇష్టం ఉందా?" మళ్ళీ... గుండెలు చప్పుడు.
"ఊఁ!"
"మరి నాకు పెళ్ళి అవుతుందంటే నీకేమీ అనిపించటం లేదా?"
తనకేం మాట్లాడాలో తెలీలేదు. కొద్ది క్షణాలు నిశ్శబ్దం!

(సశేషం)

పాఠకులకి పోటీ

మీరు చదువుతున్న ఈ సీరియల్ రచయితని గుర్తు పట్టండి. ఎలా కనుక్కొన్నారో కారణాల వివరాలూ, ఆధారాలూ, మీఅంచనాలన్నీ విపులంగా రాసి, మీ పూర్తి పేరు, చిరునామాతో సహా మాకు మే నెల 20వతేదీ లోపురాసెయ్యండి. అలా రచయిత పేరు తెలుసుకున్న పాఠకునికి బహుమతిగా సంవత్సరం పాటు జ్యోతి ఉచితంగా పంపుతాం! తీర్పు మాత్రం సంపాదకులదే సుమా!



ఉన్న ఆ పార్కులో ప్రేమికులు, జంటలు ఏకాంతంగా కూర్చోటానికి తగిన పూపొదలకీ, సిమెంటు బెంచీలకీ లోటేమీ లేదు.

అయినా ఎటు వెళ్ళాలో బోధపడని వాడిలా నిలుచుని ఉన్న అతని చేతిని సుతారంగా తాకి, "ఏమిటలా నిలుచుండిపోయారు? రండి ఇట్లా" అంటూ తనే ముందు దారి తీసింది.

యూకలిప్టస్ చెట్ల మధ్య, కిందికి రాలి ఎండిన ఆకుల మీద అడుగులు వేస్తూ అవతలికి గులాబీ పొదల మాటునున్న పచ్చిక దగ్గరికి తీసుకెళ్ళింది నరేంద్రని. ఇద్దరూ గడ్డిలో చతికిల బడ్డారు.

నరేంద్ర కింద కూర్చునేందుకు పడుతున్న ఇబ్బందిని చూసి, గమనించింది మంజూష అతను వేసుకున్న డ్రస్‌ని. ప్రత్యేకంగా సెలక్ట్ చేసుకుని వేసుకొచ్చినట్టున్నాయి. అతని బిస్కెట్ కలర్ సూటు, లోపలి షర్ట్ రంగుకి మాచ్ అయ్యే స్ట్రిప్ట్ టై, నిగనిగ లాడుతున్న షూ 'టేస్ట్ బాగుంది కానీ, ఇలా పార్క్ షికార్లకి, కొంచెం ఫ్రీగా ఫీలయ్యేందుకు పనికివచ్చే డ్రెస్ మాత్రం కాదు' అనుకుంది.

వెంటనే, తన ఆలోచనలకి తనకే నవ్వొచ్చింది. 'ఇంకా పెళ్ళి కానేలేదు. అతని అలవాట్లనీ, అభిరుచుల్నీ గురించి తను ఇట్లా ఆలోచించుకోవటం, విమర్శ చేయటం ఏమిటి? అనిపించింది కాబోలు.

జేబులోంచి సిగరెట్ పేకెట్ బయటికి తీసాడు నరేంద్ర. సిగరెట్ తీసి పెదాల మధ్య ఉంచుకోబోతూ, మంజూష దృష్టి

"ఏసి అబ్జక్షన్?" అన్నాడు.


"డెఫినిట్లీ నాట్" అని గడ్డి తెంపి, ముక్కలు చేస్తూ కూర్చుంది మంజూష. నరేంద్ర కోరుకున్న అందాలన్నీ మంజూషలో ఉన్నాయి. మెడమీది నుంచీ ముందుకు పడిన ఆమె జడ గడ్డిలో పరుగుకుని ఉండటం కనిపించింది. పెళ్ళి చూపుల్లో మొదటిసారి చూసినప్పుడు, తన్ని ప్రథమంగా ఆకర్షించినది అదేనని గుర్తొచ్చింది నరేంద్రకి. సంతృప్తిగా చూస్తూ, తను ఆమెతో చెప్పదలచుకున్న విషయం ఎట్లా మొదలు పెట్టాలా అని ఆలోచనలో పడ్డాడు.

"కొత్తగా పరిచయం అయిన వారితో తెలుగులో మాట్లాడటంలో చాలా చిక్కు ఉంది."

"ఫరవాలేదు. నన్ను 'నువ్వు' అన్నా అబ్జక్షన్ లేదు. మీకన్న చిన్నదాన్నే కదూ?"

"దట్స్ గుడ్! వారం కిందట పెళ్ళి చూపుల నాడు తెలిసింది నాకు. నీ కోసం అంతకు ముందే నాలుగయిదు సంబంధాలు చూశారనీ, వాళ్ళంతా కట్నం కోరడం చేత, ముఖ్యంగా నీ పట్టుదల వల్ల ఎవర్నీ పెళ్ళి చూపులదాకా కూడా రానివ్వలేదని. ప్రథమంగా నీలో నన్ను ఇంప్రెస్ చేసిన విషయాల్లో ఇదొకటి. ఇలాంటి గట్టిమనసుతనదయిన వ్యక్తిత్వం గల అమ్మాయే నాకు కావాలి అనుకున్నాను.

రెండోది నువ్వు సైకాలజీ స్పెషలయిజ్ చేసి ఉండటం నాకు నచ్చింది. నా మనః స్థితినీ, నేనున్న పరిస్థితినీ, నా సమ



స్వల్ని అర్థం చేసుకోగలవని ఆశించాను. పెళ్ళి చూపులనాడు ఒకరినొకరం చూసు కోవటం మినహా మాట్లాడుకున్నది లేదు. నీకు నేను నచ్చానని తెలుసు. మీనాన్న గారు చెప్పారు. కానీ ఆ మాటని నీ నోటి వెంట వినాలనే........"

"మంచి పనిచేశారు. ఇద్దరం ఇట్లా కలుసు కుని, మనసు విప్పి మాట్లాడుకోవటం నాకు బాగుంది... మీరు నాకు బాగా నచ్చారు. ఎందుకు? ఏమిటి? అని కారణాలు అడగకండి....నేను చెప్ప లేను.......కొన్ని కొన్ని భావాలనీ, అర్థాలనీ మాటల్లో చెప్పటం కష్టం కదూ?" చిరుసిగ్గుతో అన్నది మంజూష. నరేంద్రకిది కొత్తగా ఉంది. సంతోషంగా ఉంది.

"పెళ్ళయి నువ్వు మా ఇంట్లో అడుగు పెట్టగానే మా ఇంట్లో వాళ్ళు నిన్ను ఏ విధంగా ఇంప్రెస్ చేస్తారో తెలీదు. అందుకనే ముందుగా నన్ను గురించి నీకు తెలియాలనే ఈ ప్రయత్నం"

ఆసక్తిగా అతని ముఖంలోకి చూస్తూ గ్రహించింది మంజూష. అతను చక్కని పర్సనాలిటీ. మంచి శరీరచ్ఛాయతో అందంగానే ఉంటాడు. కానీ అతని అందాన్ని చూసి కాదు తను ఇష్టపడింది. అతను కట్నం కోరలేదు. రెండోది మొదటి చూపులోనే మంచి పట్టుదల, ఆత్మస్థైర్యం ఉన్న మనిషిలా తోచాడు. ఎవరి సహాయం లేకుండా స్వశక్తి మీదే ఒక్కొక్క మెట్టు పైకి ఎక్కి ప్రస్తుతం ఒక ప్రైవేట్ కంపెనీ మేనేజర్‌గా ఉన్నాడు అని మధ్యవర్తి ద్వారా తెలిసింది.

ఇప్పుడు చూస్తే, నరేంద్రలో సీరియస్ నెస్ పాలు కాస్త హెచ్చుగానే ఉన్నట్లు తోస్తోంది. నవ్వితే బావుంటాడు కానీ, చిరునవ్వులు చిందటమే అపురూపంలా గుంది. ఇలా సాగుతున్నాయి మంజూష ఆలోచనలు.

నరేంద్ర మితభాషి. ఇంట్లో అయినా,

వగా మాట్లాడటం అతని అలవాటు. అందువల్లనే, ఇప్పుడు మనసులో ఉన్నది చెప్పాలనుకున్నది, మాటల్లో మంజూష ముందుంచటం కష్టంగా ఉంది. చివరికెట్లాగో మొదలు పెట్టాడు.

"మా నాన్న తరంలో మా కుటుంబం మధ్యతరగతినుంచీ, పేదరికంలోకి దిగజారింది. ఇంట్లో నేనే పెద్దవాణ్ణి. నా తరువాత ఇద్దరు తమ్ముళ్ళు, ఇద్దరు చెల్లాయిలు ఉన్నారు. నేను ఎస్సెల్సీలో ఉండగా నాన్న పోయారు. అప్పటి నుంచీ, ఒక వంక ఉద్యోగం, మరోవంక చదువు సాగిస్తూ, ఇన్నేళ్ళకి ఈ స్థితి కి వచ్చిన నన్ను చూసి అసూయపడేవాళ్ళే గాని, హర్షించేవాళ్ళు ఎవరూలేరు."

మా అమ్మ మొదలుకొని చిన్న చెల్లాయి దాకా నా ఈ ఉన్నతస్థితివల్ల వచ్చే లాభాలను అందుకొంటున్న వాళ్ళే కానీ వాళ్లెవర్లో నేనంటే కృతజ్ఞత కాదుకదా, ఆత్మీయత ఐయినా చూపాలనే జ్ఞానం పిసరంతయినా లేదు. ఇంట్లో నేను లేనప్పుడు అంతా బాగా ఖుషీగా, కులాసాగా ఉంటారు. నేను ఇంట్లో అడుగు పెట్టగానే అందరినోళ్ళు మూతపడతాయి వాళ్ళంతా ఒకటయి నన్ను వేరుగా చూసినట్లుంది. నేను ఇంటికి ఎప్పుడు వెళ్ళినా, ఎంత ఆలస్యంగా వెళ్ళినా, పట్టించుకొని విచారణ చేసే వాళ్ళెవరూ లేరు.


ఆఫీసులోను ఇదే పరిస్థితి. డిప్లమా చేత బుచ్చుకొని మెకానికల్ అసిస్టెంటుగా కంపెనీలో అడుగుపెట్టిన నేను ఇప్పటికి మేనేజర్ అయాను. ఇప్పుడు నాకింది ద్యోగులే అయినా నన్నో కొత్త మనిషిగా, ఇంకా చెప్పాలంటే- పులిలాగానో సింహంలాగానూ చూస్తారు. ఆఫీస్‌వర్క్ దాకా నేను చాలా స్ట్రిక్ట్‌గా ఉంటాను. అది నా పాలసీ, డ్యూటీ కూడాను. అంత మాత్రాన వీళ్ళందరికి నేనంటే కినుక ఎందుకు? ఏమిటో నాకేమి అర్థం కాదు. కానీ.... నాభార్యగా నాఇంట్లో అడుగు పెట్టే నువ్వు, ఈగుంపులో చేరిపోకుండా నాదానివిగా ఉండాలని నాకోరిక. చెప్పు మంజూ, నువు కోరితే, మనం విడిగా ఉండేందుకు ఇప్పటినుంచీ ఏర్పాట్లు ప్రారంభిస్తాను."

అతను తన పేరును ఉచ్చరించిన రీతిలోనే ఏదో ప్రత్యేకత,కొత్తదనం కన్పించాయి మంజూకి తనకి అతను అప్పుడే సర్వాధికారాలు ఇచ్చేస్తున్నాడు అనుకుంటే గర్వంగా ఉందామెకు.

అతని మాటలు ఏవో ఆలోచనల్ని రేకెత్తిస్తున్నాయి మంజూష మనసులో. అతని సీరియస్‌నెస్‌కి కారణం ఏమిటో కొద్దిగా బోధపడుతోంది. ఇతను కొద్దిగా ఇంట్రోవర్ట్స్ అనిపిస్తుంది. ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్సుతో బాధ పడుతున్నాడు. అందరికీ తన్ని చూసి అసూయ అనుకొంటూన్నాడు కాని, మిగతావాళ్ళని చూసి అసూయతో బాధ పడుతున్నది ఇతనే అనిపిస్తుంది.

తనకు అతనిస్తున్న విలువచూస్తే, అతని మనసుకు శాంతిని, సంతోషాన్ని కలిగించే దారి చూపగల శక్తి తనకొక్క దానికే ఉన్నదనిపించింది మంజూషకి.

ం ం



నరేంద్ర సమస్యని, సైకాలజీ సహాయం లేకుండానే అర్థం చేసుకోవటానికి మంజూషకున్న తెలివి తేటలు చాలు. నరేంద్ర తమ్ముళ్ళిద్దరిల్లో ఒకతను ఇంజనీరింగ్ ఫస్ట్‌క్లాసులో పాస్‌అయి, స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డులో, ఇంజనీర్‌గా ఉన్నాడు చెల్లెళ్ళిద్దరిలో ఒకరు కాలేజీలో, ఇంకొకరు హైస్కూల్లో ఉన్నారు. అందరూ ఫస్ట్ క్లాసులు, రాంక్ హోల్డర్లే. ఈ వివరాలన్నీ నరేంద్ర పెళ్ళి చూపులకి రాకముందే మంజూషకి తెలుసు.

అవన్నీ గుర్తు చేసుకొని ఆలోచిస్తే, నరేంద్రబాధ ఏమిటో తెలుస్తోంది. తల్లితోసహా ఇంట్లో వాళ్ళందరికీ ఇతనంటే భయము, గౌరవం కూడాను. తండ్రిపోయిన బాధలోనే, ఇందరి బాధ్యత చిన్నవయసులో తను మోయవలసి వచ్చిందన్న ఉక్రోషంవల్ల అతను అందరికీ కాస్తదూరంగా, ఒంటరిగా ఉండటం అలవాటు చేసుకున్నాడు. తను ఎవ్వరిసహాయం లేకుండా, అష్టకష్టాలు పడి పైకి వచ్చేడు. తన పుణ్యమా అని తనతమ్ముళ్ళకి అలాంటిబాధలేదు. ఏ లోటులేకుండా, ఏచీకూ చింతా లేకుండా శ్రద్ధగా చదువుకుని క్లాసులు తెచ్చుకుంటున్నారు. ఈవిషయంకూడా, అతని మనసులో ఎక్కడో అంతర్గతంగా దాగి ఉండి బాధిస్తూ ఉండాలి.

తనంతట తానే చుట్టూ ఇనుప తెరలు దించుకొని, అవతలి వారు తనకి దూరంగా ఉన్నారని తప్పు పడుతున్నాడు.

"నేను మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడుగుతాను. ఏమీ అనుకోకుండా జవాబు ఇస్తారు కదూ?"

"ష్యూర్ తప్పకుండా అడుగు"

"ఆఫీస్‌లో మీ గది ముందర కాచుకు కూర్చొని, మీరు బెల్ కొట్టగానే పరిగెత్తి వచ్చే అటెండర్ ఒకడు ఉంటాడు"

"ఊ..."

రామాయణంలో పిడకల వేటలాగా ఇదేమిటి?' అని మనసులో అనుకున్నా, పైకి మాత్రం "ఏమో గుర్తులేదు. పేరు పెట్టి పిలిచే అవసరం రాదు కదా?;..."

"అతను మీ దగ్గర ఎన్నేళ్ళనించీ పని చేస్తున్నాడు?"

"అయిదు సంవత్సరాలు అయి ఉంటుంది ఏం?"

"మీ ఆఫీస్ లో స్టాఫ్ ఎందరున్నారు?"

"వర్క్-షాప్‌లో ఇరవయి మంది, ఆఫీస్‌లో పన్నెండుగురు ఉన్నారు"

"లేడీస్ ఉన్నారుగా?"

"ఇద్దరు టైపిస్టులూ, ఒక డ్రాఫ్ట్స్‌మన్ ఉన్నారు లేడీస్"

"వెరీ గుడ్...అందరి పేర్లూ అడగను. అమ్మాయిల పేర్లు గుర్తుంటే చెప్పండి"

ఆలోచనలో పడ్డాడు నరేంద్ర.

"ఒకమ్మాయి పేరు సువర్చల అనుకుంటాను...మిగతా ఇద్దరి పేర్లు ఏవో ఉన్నాయి. గుర్తు లేదు."

"ఓకే మిగతా వారిలో పెళ్ళయిన వాళ్ళెందరు? కా వాళ్ళెందరు?"

"ఏమో ఈ స్టాటిస్టిక్స్ నేనెప్పుడూ సేకరించలేదు. నెలనెలా ఫస్ట్‌కి ఎవరికి ఎంత జీతం ఇచ్చేదీ తెలుసు. ఎక్వొంటెంట్ చెక్స్ రాసుకొస్తే సంతకాలు పెట్టాలి కదా?"

"ఉహు బావుంది! మీ సబార్డినేట్స్ గురించిన పర్సనల్ వివరాలు తెలుసుకోవాలనే ఆసక్తి మీకు అంతగా లేదనుకుంటాను."

పెదవి విరిచాడు నరేంద్ర. "ఉహు టైం ఎక్కడుంది?"

రంగు చీరలంటే ఇష్టం?"

"ఏమో! నేనెప్పుడూ అంత పరిశీలనగా చూడలేదు. మా నాన్నగారున్నప్పుడేమో గానీ, నేను సంపాదించటం ప్రారంభించిన తర్వాత, ఆవిడ అడిగినప్పుడల్లా డబ్బివ్వటం మాత్రమే తెలుసు. తనే వెళ్ళి తెచ్చుకుంటుంది. ఆవిడే అనేమిటి మా ఇంట్లో అందరూ అంతే! ఎవరికి డబ్బు కావలసినా, అడగ్గానే ఇవ్వటం వరకే నా పని. ఎవరికోసం, నెలనెలా ఎంత ఖర్చు చేస్తున్నదీ, అకౌంటు మాత్రం ఖచ్చితంగా వ్రాస్తాను. వాళ్ళు నాకు చెప్పరు."

"మీ పెద్ద చెల్లికి వయసెంతుంటుంది?"

"సరిగ్గా చెప్పలేను. అమ్మ మాత్రం పెళ్ళీడు కొచ్చింది- సంబంధాలు చూడకుంటోంది. ముందు నా పెళ్ళి అవందీ నేనే పట్టించుకోపటం లేదు?"

"మీ హాబీ లేమిటి?"

"హాబీలా? అలాంటివేమీ లేవు నాకు. అయినా హాబీలకు టైం ఎక్కడుంది?"

"ఉహు, అంత బిజీగా ఉంటారా?"

"ఉదయం ఎనిమిది గంటలకి ఆఫీసుకు వెళితే మళ్ళీ రాత్రి ఎనిమిదింటికే బయట పడేది. ఏ బోర్డ్ మెంబర్ ఇన్‌స్పెక్షనో ఉంటే, పదీ, పన్నెండూ అయినా ఆశ్చర్యం లేదు."

"అబ్బ! ఇంత రొటీన్ బోర్ అనిపించదూ?"

"బోరా? ఎందుకు? నాకు ఇంట్లో కన్నా ఆఫీస్‌లో, నా గదిలోనే బావుంటుంది. ఊపిరి సలపనంత పని చేస్తుంటేనే సంతృప్తిగా ఉంటుంది. ఆదివారం

కూచుని రానిదే నాకు మనశ్శాంతి ఉండదు. నిద్రపట్టదు.''

''నా ప్రశ్నలతో మిమ్మల్ని బాగా విసిగించేస్తున్నాను కదూ? సారీ! రండి వెళదాం. అటువయిపు మెయిన్ రోడ్‌లో మంచి రెస్టోరెంటు ఉంది''

''అవును, కానీ కాస్త దూరం అనుకుంటాను. ఎలా?...''

''మీ కారుండనివ్వండి. స్కూటర్లో వెళదాం. కారులో షికారు అంటారు కానీ, ఏమిటో నాకు మాత్రం అంతగా నచ్చదు. టూవీలర్స్‌లో వెళితే చూసినంతగా చుట్టూ ప్రపంచాన్ని చూడలేం. మీకు 'జావా' ఉండాలి కదూ?''

''అవును. కారు ఆఫీస్‌ది''

నరేంద్ర, మంజూష, జూబిలీ రెస్టో కండిషన్డ్ ఫేమిలీ రూం లోకి వెళ్ళారు. బేరర్ చిరునవ్వుతో మంజూషకి విష్ చేసి నిలుచున్నాడు. ఆర్డర్ చేయటం అయింది.

నరేంద్ర ముఖంలో ప్రశ్నార్థకాన్ని గమనించి, "చాలా సార్లు ఇక్కడికి వస్తూ వుంటాం కదూ! కొద్ది పరిచయం ఉంది. అతను గ్రాడ్యుయేట్. పాపం బ్రాహ్మణుడు అయినందుకు, ఏ రిజర్వేషన్లలో ఛాన్స్ లేక, ఉద్యోగం రాక, ఈ పనిలో చేరాడు. ఒక రోజుమా అన్నయ్య అడిగితే చెప్పుకుని బాధ పడ్డాడు."

నరేంద్రకిది వింతగా ఉంది. "ఒక మామూలు హోటల్ బేరర్ గురించిన వివరాలు తెలుసుకునేంత ఆసక్తి ఎట్లా కలిగిందిమెకు?" అనిపించింది.

విలువైన పుస్తకాలు

1 డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ - 20/-
2 ప్రైవేట్ ఫోటో ఆల్బమ్ (144 పేజీలు) 30/-
3 సెక్స్ అట్లాస్ (320) ఇలస్ట్రేషన్స్ - 20/-
4 కామశాస్త్రం 25/-
5 (68) బెడ్‌రూమ్ ఫోటోస్ 25/-
6 టైలరింగ్ అండ్ కటింగ్ - 20/-



పోస్టేజ్, పాకింగ్‌లకు పుస్తకానికి 7-50చొ॥ పంపాలి

CHOICE INDIA (C-15)
4 Ansari Road Delhi-110002

ఇద్దరూ ఆమ్లెట్లు తిని టీ తీసుకుంటు న్నారు.

"ఈ మధ్య పేపర్లో చూసే ఉంటారు. జపాన్‌లో ఓ కొత్త రకం జబ్బు మొద లయిందట, 'వర్కొహాలిజమ్' అని. ఇది 'ఆల్కహాలిజమ్' లాంటిదే, ఆల్కహాలిక్స్, ఆల్కహాల్ లేకుండా ఎలా నిలువలేరో, పై రకం వాళ్ళు 'వర్క్' చేయకుండా ఉండలేరు. రోజుకు రెండు మూడు గంటలు మాత్రమే విశ్రాంతి తీసుకుని మిగతా కాలమంతా పని కల్పించుకుని అయినా చేస్తుంటారు. వీళ్ళకి తమ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి ఏ మాత్రం ఉండదన్న మాట. స్వంత కుటుంబంలో సభ్యులతో అయినా సరే కొన్ని నిముషాల కన్నా ఎక్కువ సమయం గడపటం అన్నా, మాట్లాడటం అన్నా ఇష్టపడరట. ఈ జబ్బు నివారణ కోసం చాలా గవర్నమెంటు ఆఫీసుల్లో వర్కింగ్ అవర్స్ తగ్గించి, పని వేళల్లో తప్ప మిగతా సమయంలో ఆఫీసు గదులన్నీ, అవసరం అయితే ఇంకా ఉన్న వాళ్ళని బయటికి తరిమేసి అయినా భద్రంగా తాళాలు వేయాలని, నిర్ణయించబోతు న్నారట."

"యూ మీన్......" కోపంగా ఉంది నరేంద్ర స్వరం.

"నో సారీ! అయిడింట్ మీన్ ఎనీథింగ్. తొందర పడకుండా ఆలోచించండి మీరే. చుట్టూ తెరలు బిగించుకుని, లోపల కూచుంటే, దగ్గరికి ఎవరొస్తారు? అవ సరం అయిన వాళ్ళు, అవసరం అయి నప్పుడు మాత్రమే లోపలి కొచ్చి, తమ పని ముగించుకుని వెళ్ళిపోతారు. ఈ స్థితిలో ప్రేమ, స్నేహం, లాంటి అను భూతులు అభివృద్ధి అయ్యే వీలు ఎక్క డుంది?

అయిదు సంవత్సరాలనించీ మీ దగ్గర పని చేస్తున్న మీ పర్సనల్ అటెండర్ పేరు గుర్తు లేదని, మీరు బుద్ధెరిగి నప్పట్నించీ చూస్తున్న అమ్మకి ఏరంగు చీరెలు ఇష్టమో తెలీదని మీరు అన్న ప్పుడు, నాకు ఎంత ఆశ్చర్యం కలి గిందో చెప్పలేను.

ఒక మనిషి మరో మనిషిలా ఉండటమూ, ఒకరి మనస్తత్వం ఇంకొకరిదిలా ఉండ టమూ అసాధ్యం. మన చుట్టూ ఉన్న వాళ్ళకూ, మనకూ ఎన్నో తేడాలు, తారతమ్యాలు ఉండొచ్చు. కానీ ఆఫ్టరాల్ మనందరం మనుషులమే కదండీ. కుటుంబం అయినా, పనిచేసే ఆఫీసులో అయినా మనందరంకలిసి ఒక సంఘంగా బ్రతుకుతున్నాం కదా?

నదిలో కొట్టుకొచ్చిన ఆడ మనిషి ముందు జనం మూగారు. వారిలో ఫ్రెంచి రచయిత వాల్టేర్ వున్నాడు.

ఆడ మనిషికి ప్రాణం వుందా లేదా అని తికమక పడుతున్నారు.

"ఆమె చేతిలో చిన్న బంగారు వస్తువు వుంచండి. చేతులు మూసుకోకపోతే చనిపోయినట్టే" అన్నాడు వాల్టేర్.

వుప్పులూరి వినయకరావు, హైద్రబాద్-16


"మనం చేస్తున్న ప్రతీ పనికీ, డబ్బు రూపంగానే విలువకట్టి, లెక్కలు వేస్తూ పోయి, ప్రతిఫలం మాత్రం అభిమానం, ఆప్యాయత, ఆత్మీయతల రూపంలో లభించాలి అనుకోవటం ఏం న్యాయం? కృతజ్ఞత చూపించటమే ముఖ్యం అనుకుంటే, 'అనుబంధం' అన్న మాటకి ఎలువ ఏం ఉంటుంది?"

మంజూష మాటలు ఒక వయిపు నరేంద్ర మనసుని బాధిస్తూనే ఉన్నా, మరోవంక, అతని ఆలోచనలకి కొత్త పంథాని సూచిస్తున్నాయి. ఇది నరేంద్రకి తెలుస్తూనే ఉంది.

ఇన్నాళ్ళు కళ్ళు మూసుకుని, అందరికీ దూరంగా ఉండిపోయింది నేనేనా అనిపించింది. ఈ పరిస్థితిలోంచి నా పంజరంలోంచి బయటపడి స్వేచ్ఛగా రెక్కలొచ్చిన పక్షిలా ఎగరగల శక్తి నాకు లేదా? అని తానే ప్రశ్నించుకుంటున్నాడు.

నరేంద్ర ముఖంలో మారుతున్న రంగులు గమనిస్తూనే ఉంది మంజూష. తనలో కలిగిన ఆవేశాన్ని అణుచుకొని, "అయామ్‌సారీ ఇఫ్‌యుఆర్ హర్ట్. మనకింకా పెళ్ళి కాలేదు. అయినా ఒక స్నేహితురాలికి మల్లే మీరు మీగురించి చెప్పుకున్నారు. నేనూ స్నేహభావంతోనే నాకు తోచింది చెప్పాను. నో హార్డ్ ఫీలింగ్సు. కమాన్,రండి వెళదాం. చాలా టైమ్ అయింది." అని లేచి నిలబడింది మంజూష.

ఆలోచనల్లో పడి ఏం చేస్తున్నదీ కూడా తెలియనట్లు, తన చేతినిచాచి మంజూషకి అందించాడు నరేంద్ర. చిరునవ్వుతో అందుకుని, అతన్ని కుర్చీలోంచి లేపి, తను ముందు నడుస్తూ, అతన్ని వెంట తీసికెళ్ళింది.



ప్రణయ వీచికలు

మూలం : బార్బరా కార్ట్‌లాండ్

స్వేఛ్ఛానువాదం : వాసిరెడ్డి సీతాదేవి

అదే సమయంలో మరో వ్యక్తి పిస్టల్ చేతిలో ఉన్న వ్యక్తిని కిందపడేసి, అతనిమీద పడ్డాడు. సీత మెరుపులా వెళ్లి కిందపడ్డవాని చేతిలోని పిస్టల్‌లాగేసుకొన్నది ఇదంతా కొద్దిక్షణాల్లోనే జరిగిపోయింది. చుట్టూ వున్నవాళ్ళు జరిగిందేమిటో అర్థంచేసుకోడానికి మరికొన్ని క్షణాలు పట్టింది.

కిందపడ్డవాడు ఇంకా లేవలేదు.

అతన్ని పడేసినవాడు లేచి గోలగా అరుస్తున్నజనంలో కలిసి పోయాడు. అతన్ని ఎవరూ సరిగా చూడలేదు.

సీత చేతిలో పిస్టల్ ఉన్నది. ఆమె శిలా ప్రతిమలా నిలబడి ఉన్నది.

లెఫ్టినెంట్ కార్‌స్టన్ సీత చేతిలోని పిస్టల్ తీసుకున్నాడు. ఆమెను చెయ్యి పట్టుకొని మెట్లపైకి నడిపించుకు పోయాడు. ఆమె యంత్రంలా అతన్ని అనుసరించింది.

నిజాంను చంపబోయిన వ్యక్తిని సెక్యూరిటీవారు బయటకు లాక్కెళ్లారు.

నిజాం ఆమె అరవగానే పక్కకుజరిగి ఆమెను చూసాడు. ఆతర్వాత జరిగిందంతా నిర్వికారంగా చూస్తూ నిలబడి పోయాడు.

నిజాం చిరునవ్వుతో సీతను సమీపించాడు.

"థ్యాంక్యూ మిస్ ఆరాన్, నన్ను చంపడానికి వచ్చినవ్యక్తిని అందరికంటె ముందు నువ్వే గమనించావు, హడావుడిలో మరెవరూ గమనించలేదు. నా ప్రాణాలను కాపాడావు."అన్నాడు నిజాం.

ఆమెకు ఏం చెప్పాలో తెలియలేదు.

నిజాంను చూస్తూ ఉండిపోయింది.

నిజాం ఏనుగు దగ్గర కెళ్ళాడు.


నిజాం ఏనుగును ఎక్కి వెళ్ళిపోయారు.

జనంలో కలకలం ఇంకా పూర్తిగా తగ్గలేదు.

నిజాంను ఎవరు హత్య చేయబోయారు?

ఎందుకు? హంతకుడ్ని కింద పడేసిన వాడెవడు.

అతను మళ్లీ ఎందుకు కన్పించలేదు? ఆ పిల్ల సమయానికి చూడకపోతే మన నిజాం ఈ పాటికి నిర్జీవంగా పడి ఉండేవాడు



ప్రతి బొమ్మా అర్థమై చావట్లేదండీ!
అక్కడ్నుంచి కదుల్తారా లేదా?!

అన్నీ సందేహాలే!
సీత పైమెట్టుదగ్గరకు వచ్చింది.
అక్కడే నిల్చుని ఉన్న రెసిడెంట్ కార్టరీ అంతా గమనించాడు.
"మిస్ ఆరాన్! సమయానికి రెసిడెన్సీ పరువు నిలబెట్టారు. మీరు ఎంతో చురుగ్గా సమయానికి చూడకపోతే చాలా ఘోరం జరిగిపోయేది. రెసిడెన్సీలో నిజాం చంప బడటం అంటే మనం ఎంతో అప్రదిష్టపాలయ్యే వాళ్ళం: ఇండియా అంతటా మన మీద జనం తిరగబడే వాళ్ళేమో చెప్పలేము." అంటూ ఆమెను మెచ్చుకున్నాడు.
సీత ఇబ్బందిగా నిల్చుంది.
అంత పెద్దవాడు అంతగా పొగడటం ఆమెకు ఎలాగో ఉంది.
ఆమె పేలవంగా నవ్వింది.
"మిస్ ఆరాన్ షాక్ తిన్నట్టుగా ఉన్నది. ఆమెను ఆకుర్చీలో కూర్చోబెట్టండి. షామ్

o జరిగిన కథ o

సీతకి ప్రమాదం జరగబోయేలోపలే తన అజ్ఞాత మిత్రుడి సందర్శనం జరిగింది. అతను బంధిఖానాలోంచీ, ఆంగ్ల సైనికుల నుంచీ కాపాడి బయటకు చేర్చి రక్షించాడు. ఇరువురి మనోభిప్రాయాలు ప్రణయ వీచికలయ్యాయి. అతనికి బ్లంట్ చర్యల గురించి చెప్పింది. అందరి ఆశ్చర్యాల మధ్య సీత బాబాయిని చేరుకుంది. బాబాయికీ తనకీ ఒకరినొకరు అర్థం చేసుకునే స్థితి ఏర్పడింది.

అక్కడికి నిజాం తన సిబ్బందితో బయలుదేరి వచ్చాడు. ఆ సమయంలోనే నిజాంవేపుకి తుపాకీ గురిపెట్టాడెవరో. అది సీత చూసి కేక పెట్టింది.

పైన్ ఇవ్వండి." అన్నాడు రెసిడెంట్ సైన్యాధికారితో.

ఆమె షామ్‌పైన్ తాగి గ్లాసుబల్లమీద పెట్టింది.

అప్పటికి షాక్ నుంచి తేరుకున్నది.

తను ఎందుకంత షాక్ అయింది?

నిజాంమీద జరగబోయిన అఘాయిత్యానికా?

కాదు!

తన నేస్తం- తన ప్రియుడు- తనను రెండుసార్లు ప్రాణాపాయంనుంచీ కాపాడినవాడు- అపాయంలో ఉండటాన్ని గమనించింది. అందుకే మరీ షాక్ అయింది. తను అంత చురుగ్గా పరిగెత్తి పిస్టల్ ఎందుకు లాక్కుందో తనకే తెలుసు. అందరూ నిజాంను రక్షించడానికనే అనుకొన్నారు.

"మిస్ ఆరాన్! మీరు నిజాంను చాలా జాగ్రత్తగా గమనిస్తూ ఉండటం మంచిదయింది. నేను రక్షకభటులకు ఎప్పుడూ చెబుతూ ఉంటాను- పెద్దవాళ్ళకి అపాయం ఎప్పుడూ జనంలోనుంచే వస్తుందనీ, చాలా అప్రమత్తతతో ఉండాలనీ అయినా వాళ్ళు తగిన జాగ్రత్తలు తీసుకోరు అన్నాడు మిస్టర్ బర్నెస్.

సీత సమాధానంగా పేలవంగా నవ్వింది.

ఆమె ఆలోచనలన్నీ తన అజ్ఞాత మిత్రుడి చుట్టూనే తిరుగుతున్నాయి.

అందరూ నిజాంను రక్షించినందుకు ఆమెను పొగిడేస్తున్నారు.

ఆ పొగడ్తలు వింటూంటే ఆమెకు ఇబ్బందిగా ఉంది. మనసు చివుక్కుమంటున్నది తను ఇదంతా చేసింది నిజాంకోసం కాదని ఆమెకు తెలుసు. అందుకే ఆమెకు అక్కడ్నుంచి పారిపోవాలని ఉన్నది.

"అతను హిందువు అయి ఉండాలి" అన్నాడు రెసిడెంట్ మిస్టర్ బర్నెస్‌తో.

సీత చివ్వున తలెత్తి చూసింది ఆశ్చర్యంగా.

"అవును సర్! ఒక గ్రూప్ ముస్లిమ్‌లకు వ్యతిరేకంగా ఉద్యమం లేవదీయడానికి ప్రయత్నిస్తున్నారు. అన్ని విషయాలూ పోలీసులు అతని నుంచి రాబట్టగలరనే అనుకొంటున్నాను."

"అన్ని విషయాలూ తెలుసుకోవడం అంత తేలిక అని నేను భావించను."

"కొన్ని అయినా తెలుస్తాయి సర్!"

రెసిడెంట్ సాలోచనగా తల పంకించాడు.

రెసిడెంట్, అతని అంగరక్షకులూ వెళ్ళిపోయారు.

"మిస్ ఆరాన్! మీరు వెళ్ళి రెస్టు తీసుకోండి." అన్నాడు బర్నెస్.

సీతకు బర్నెస్ దగ్గిర చనువు ఏర్పడింది. ఆమె రెసిడెన్సీకి వచ్చినప్పటి నుంచీ ఆమెకు కావాల్సిన వసతులు అతనే చూస్తున్నాడు.

"అతన్ని అరెస్టు చేశారా?" సీత అడిగింది.

"ఎస్!"


P సాంబశివరావు

"అతని ద్వారా తెలిసిన విషయాలు నాకు కూడా చెబుతారా?"
"అలాగే!"
"అతను నిజాంను చంపటానికి ప్రేరణ ఎక్కడ్నుంచి వచ్చిందో కూడా చెప్పాలి."
"అలాగే! నాకు తెలిసింది చెబుతాను"
సీత వెళ్ళి మంచం మీద వాలగానే నిద్రలోకి జారిపోయింది.
మిస్టర్ హార్వే నిజాం పాలెస్‌కు వెళ్ళాడు.
పొద్దు వాటారింది.
సీత బద్ధకంగా కళ్ళు తెరిచింది.
బర్నెస్ లోపలకు వచ్చాడు బెల్ కొట్టి.
సీత లేచి కూర్చుంది.
అతన్ని చిరునవ్వుతో ఆహ్వానించింది.
"ఎలా ఉన్నారు?"
"చాలా సేపు నిద్రపోయాను. బద్ధకంగా ఉంది"
"నిన్ను చూస్తుంటే నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది."
"ఎందుకూ?" సీత అంతకంటే ఆశ్చర్యంగా ప్రశ్నించింది.
"నిన్నా, ఇవ్వాళా జరిగిన సంఘటనలు సామాన్యమైనవి కావు, అయినా నువ్వు ఎంతో నిబ్బరంగా ఉన్నావు. ఒక ఆడపిల్ల, ఇంత చిన్న వయసులో, ఇలాంటి పరిస్థితుల్లో ఇంత నిబ్బరంగా ఉండటం అపూర్వం." అన్నాడు బర్నెస్ ఆమె కేసి ప్రశంసా పూర్వకంగా చూస్తూ.
సీత చిరునవ్వు నవ్వింది.
"నీకో వార్త చెప్పడానికి వచ్చాను."
"ఏమిటది?" దాదాపు ఎగిరి గంతేసినట్టే అడిగింది సీత.
"హంతకుడ్ని గురించేనా?" అతను చెప్పేదాకా వేచి ఉండే ఓపిక లేనట్టుగా మళ్ళీ అడిగింది.
"అవును! ఇలాంటి విషయాలు రహస్యంగా ఉంచాలి. అయినా నువ్వు నిజాంను రక్షించావు. అందుకే నీకు చెప్పాలనుకొన్నాను."
"థ్యాంక్యూ! చెప్పండి! ప్లీజ్!"
"అతను హిందువు. ముస్లిమ్స్‌కు వ్యతిరేకంగా పని చేస్తున్న రహస్య దళానికి సంబంధించిన వాడు అతను. నిజాంను చంపమని నాయకులు అతన్ని పంపించారు."
"అయితే నాయకులు ఎక్కడుంటారు."
"అతను చెప్పడం లేదు. ఎంత హింసించినా చెప్పడంలేదు. వీళ్ళందర్నీ రెచ్చగొట్టిన వాడు ఒకడు ఉన్నాడు."
"ఎవరతను?"
"ఈ దేశంవాడు కాడు." (సశేషం)

ధనమా? దేవుడా?

'ధనం' నీకు యజమానిగా ఉండి, నిన్ను పరిపాలించుటకన్న అది నీకు దాసుడుగా ఉండి నీకు పరిచర్య చేయుట నీకుమేలు. ధనానికి అమ్ముడుపోయిన వారనేకులు. ఒకడు సర్వలోకమును సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొనుటవలన వానికేమి ప్రయోజనము?

క్రైస్తవ మతస్థులను హింసించిన 'నీరో' చక్రవర్తి ధనం సమృద్ధిగా కలిగి యున్నా, ఇంకా ఎక్కువగా దానిని సంపాదించి అనుభవించుటకు తన మనస్సంతా దానిమీదే కేంద్రీకరించాడు. తన రాజ భవనం చుట్టూ ఒక మైలు పొడవున శోభాయమానమైన వరండాలను నిర్మించ మని ఆజ్ఞాపించాడు. అతని కిరీటం విలువ ఐదు లక్షల రూపాయలు. అతని గుర్రాలన్నీ వెండితో అలంకరింపబడి యుండేవి. ఒకసారి ధరించిన దుస్తులను మరియొక్క సారి ఎన్నడూ ధరించేవాడు కాదు. ప్రజలను పీడించి వారి శక్తికి మించిన పన్నులు విధించి, ఆ ధనాన్ని సమకూర్చేవాడు. ఇంత ధనం సమకూర్చుకున్నా, ఎంత వైభవంగా జీవించినా, వాడు సంతృప్తి ఎరుగని వ్యక్తి, ఎప్పుడూ చిటచిటలాడుచూ, అంతా పోగొట్టుకున్న బికారివలె ఎంతో వ్యసనముతో నిండి యుండేవాడు ఇంత అపారమైన ఐశ్వర్యం కలిగియున్న, దేవుని గూర్చి ఆసక్తి, ఆకలి లేనివాడు. కాబట్టి ఆ ఐశ్వర్యం అది అందించిన ఆనందం దానిని సంతృప్తి పరచనందున ఆత్మహత్య చేసుకొని మరణించాడు. ధనవంతులు కావలెననే వెర్రి ఆపేక్ష కూడ ఆత్మీయ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. లోకం అంతా సంపాదించుకొని పరలోకం పోగొట్టుకొనుట ఎంత బుద్ధిహీనత, ధనముతో దేవునిని ఎవ్వరూ సంపాదించలేదు.

ఉచితం !!	ఉచితం !!!
కరుణామయుడైన యేసుక్రీస్తు జీవిత చరిత్ర, మానవాళికి ఆయన అందించిన కమనీయ బోధలు తెలియజేసి, మనలను ఉత్తమ మార్గములో నడిపించే ఉపయోగకరమైన పుస్తకం ఉచితంగా కావాలనుకుంటే, ఈ రోజే మీ చిరునామా మాకు వ్రాయండి పోస్టు ఖర్చు మేమే భరించి ఉచితంగా పుస్తకం పంపుతాము.	**డా॥ ఎన్. జాన్ డేవిడ్,** పోస్టుబాక్సు నెం. 14, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా.



ఆ యింట్లో మనిషి

వసుంధర

"ఆ అమ్మాయి బాగుందికదూ?" అన్నాడు శాస్త్రి.

"కొంతకాలంనుంచి ఆ అమ్మాయే కాదు- ఏ అమ్మాయైనా బాగానే కనబడుతోంది నాకు-" అన్నాడు శర్మ.

"ఆ అమ్మాయి అందరమ్మాయిల్లా లేదు. పొడవాటి వాలుజడ. హంసలాంటి నడక. ఒక్కసారి ఇటు తిరిగి మొహం చూపిస్తే బాగుండును-" అన్నాడు శాస్త్రి

"ఆమె నెమ్మదిగానే నడుస్తోంది కావాలంటే ముందుకు వెళ్ళి ముఖం చూడవచ్చునుకదా-" అన్నాడు శర్మ.

"మనం ముందుకు వెళ్ళినా ఆమెను

చేయడం మర్యాదకాదు'' అన్నాడు శాస్త్రి
"అవును- నేను మరిచేపోయాను. మనం మర్యాదస్తులంకదూ-" అన్నాడు శర్మ
"అందుకే ఇందాకట్నుంచి ఆమె వెనక్కు తిరుగు తుందేమోనని ఆశగా ఎదురు చూస్తూ మన స్పీడు తగ్గించాను. ఆమె ఎప్పటికీ వెనక్కు తిరగటం లేదు—''
"అయిడియా—" అన్నాడు శర్మ
"మంచిది చెప్పాలి-" అన్నాడు శాస్త్రి
"అర్ధం చేసుకొనే శక్తి నీలో లోపిస్తే తప్ప- నేనెప్పుడూ మంచి అయిడియాలే ఇస్తాను-" అన్నాడు శర్మ
"ఈ విషయంమీద ప్రస్తుతం కామెంట్ చేయదల్చుకోలేదు ఎందుకంటే నాకు నీ అయిడియా వినాలనుంది-" అన్నాడు శాస్త్రి
"నేను ఆ అమ్మాయిని స్పీడుగా దాటించుకుని వెళ్ళిపోతాను నువ్వు మాత్రం ఆ అమ్మాయి వెనుకే, దగ్గరగా నెమ్మదిగా నడుస్తూండు. కాసేపాగి చప్పట్లు కొట్టు ఆమె వెనక్కు తిరుగు తుంది—"
"అప్పుడామె నా చెంప పగుల గొడు తుంది-"
"నువ్వు చప్పట్లుకొట్టింది నన్ను పిలవ డానికనిచెప్పు- ఈలోగా నేనూ వస్తాను'' అన్నాడు శర్మ,
శాస్త్రి శర్మను కౌగిలించుకున్నంత పని చేయగా శర్మ వారించి -"మనిద్దరిలో ఒకరు ఆడా, ఒకరు మగా అయుంటే ఎంత బాగుండేది! "అన్నాడు
"నేను ఆడదానిగా పుట్టటం నాకిష్టంలేదు నువ్వు ఆడదానిగా పుడితే -మహాను నేను మగాడిగా భరవాలేదు కానీ- ఆడదానిగా నీరూపం నేను భరించలేను" అన్నాడు శాస్త్రి,
"నువ్వా అమ్మాయిని చూడాలనుకుంటే- ఇప్పుడు నువ్వన్నమాటలు వెనక్కు తీసేసుకోవాలి సరిగ్గా మూడంకెల టైము ఒకటి... రెండు... "
"వెళ్ళు నాది పొరపాటు '' అన్నాడు శాస్త్రి
మిత్రులిద్దరూ అనుకున్న ప్రకారమే చేశారు అంతా అనుకున్నట్లే జరిగింది. ఆ అమ్మాయి వెనక్కి తిరగ్గానే శాస్త్రి షాక్ తిన్నట్లు వులిక్కి పడ్డాడు
ఆమె అతన్ని సమీపించి- "అరే- నువ్వు శాస్త్రివి కదూ-" అంది హిందీ యాస తెలుగులో.
"అవునండి మీరు మీరు"అని ఆగి పోయాడు శాస్త్రి అప్పటికి శర్మవచ్చి అతన్ని చేరాడు ఆమెను చూసి అతనూ తెల్లబోయాడు
"ఓహో శర్మకూడ ఇక్కడే ఉన్నాడా" అన్నదామె,
"అవునండి నేనెముందు వెళుతూంటే అతన్ని పిలిచాను మీరు వెనక్కు తిరిగారు-" అన్నాడు శాస్త్రి
"అలాగా- నాకు బాగానే ఏమరయ్యారు మీరు నాతో రండి'' అన్నదామె ఉత్సాహంగా
శర్మ ఏదో అనబోయాడు. కానీ ఆమె అతణ్ణి మాట్లాడనీయకుండా- "చూడండి బాబులూ- మీకే పనులున్నాసరే అన్నీ మానుకొని నాతో రావలసిందే- అయినా మీరు ఏపనీ లేకుండా తిరుగు తుంటారని

నాకు తెలుసు-" అన్నది.

ఆమె పేరు నందిత. ఆమె ఉత్తరహిందూస్థానీ వనిత. వయసు యాభై కిపైనే ఉంటుంది బయటకు పంజాబీడ్రస్సులో వచ్చిన మూలాన వెనుకనుంచీ చూసి మిత్రులిద్దరూ పొరబడ్డారు

కొన్నాళ్ళు వీళ్ళు ఆమెకు పక్క ఇంట్లో ఉండేవారు. ఆమె చురుకైనది, చొరవైనది ఆమెకు నలుగురు పిల్లలు ముగ్గురు మగ ఒకఆడ మగ పిల్లలు ఆమె మాట వినేవారు కాదు అందరికీ తెలుగు బాగా వచ్చును నందిత తన పనులను నోటి మంచితనంతో ఇతరుల చేత చేయించుకునేది తరచుగా ఇంట్లోనే ఉండే శాస్త్రి, శర్మలను ఆమె అప్పుడప్పుడూ భోజనం పెట్టి మంచిచేసుకుంది. వాళ్ళచేత తన ఇంటిపనులు చాలా చేయించు కొనేదామె పట్టుకుంటే ఓ పట్టాన వదలదామె ఆమెకు భయపడే మిత్రులిద్దరూ ఇల్లుమారారు. ఇప్పుడు అనుకోకుండా ఇద్దరూ ఆమె పాలబడ్డారు.

"నీ మూలంగానే ఇదంతా" అన్నట్లు శర్మ శాస్త్రి వంక చూశాడు

"కాదు అసలిదంతానీ అయిడియా మూలంగా-" అన్నట్లు శర్మవంక శాస్త్రి చూశాడు

కానీ ఇద్దరూ కూడా కిక్కురుమనకుండా ఆమెను అనుసరిస్తున్నారు

నందిత తిన్నగా కూరల బజారుకెళ్ళింది ఇద్దరికీ చేరో సంచీ ఇచ్చింది. అవి చేతి సంచీలు అనడానికి వీల్లేదు గోనెసంచీల్లా ఉన్నాయి

"రిక్షాలో తిరిగి వద్దామనుకున్నాను ఆ అవకాశం తప్పింది" అంది నందిత

అంటే ఈ గోనెసంచీలు మోస్కొని ఆమె ఇంటిదాకా వెళ్ళాలి శాస్త్రికీ, శర్మకూ పైప్రాణాలు పైనే పోయాయి. నందిత కాయగూరల బేరం మొదలు పెట్టిందంటే ఓ పట్టాన తెమలదు ప్రతి చోట భారీ ఎత్తున యుద్ధం చేస్తుంది. వంద గ్రాముల సరుకు కొనేటప్పుడే ఆమె గీసి గీసి బేరమాడుతుంది కేజీల లెక్కన అంటే ఇంక చెప్పనవసరం లేదు ఆమెతో పాటు ఇద్దరూ కూరల బజారులో ఓ దుకాణం నుంచి మరో దుకాణానికి తిరగాల్సి ఉంటుంది,

'రిక్షా వద్దనుకుంటే ఏలా? నీవు రిక్షా లోనే వెళ్ళాలి" అన్నాడు శాస్త్రి చాటుకున్న అతడి బుర్రలో ఏదో మెరిసింది


"వద్దు బాబులూ ఈ రోజుల్లో రిక్షా వాళ్ళను నమ్మడానికి వీల్లేకుండా ఉన్నది మొన్ననే ఓ రిక్షావాడు......"

"అవునండి... అది నేనూ విన్నాను. కానీ ఈ రిక్షావాడు అలాంటి వాడుకాదు. చాలా మంచివాడు"అన్నాడు శాస్త్రి ఆమె వాక్ప్రవాహానికి అడ్డుపడుతూ.

"ఈ రిక్షావాడంటున్నావు ఇక్కడేవరూ రిక్షావాడు లేడే" అన్నది నందిత ఆశ్చర్యంగా

"వాడిక్కడలేడండి బజార్లో ఉంటాడు. వాడిని మేము పోలీసుల బారి నుంచి తప్పించాము మా ఋణం తీర్చుకోవాలని ఊరికే సరదాపడిపోతున్నాడువాడు" అన్నాడు శాస్త్రి సమయానికి నోటికి వచ్చిన అబద్ధం చెబుతూ.

నందిత మాట్లాడ లేదు అంతా కలిసి బజారు చేరుకున్నారు అక్కడ శాస్త్రి కాస్త దూరంగా ఉన్న ఓ రిక్షావాడి



దగ్గరకెళ్ళి "నీకు పదిహేను రూపాయలిస్తాను దూరంగా కనబడుతున్న ఆ అమ్మగారితో బజారంతా తిరిగి ఆ తర్వాత ఆవిణ్ణి కూరలతో ఇల్లు చేర్చాలి-" అన్నాడు

రిక్షావాడు వెంటనే- "బాబ్బాబు — ఆ అమ్మగారికి రిక్షా కట్టానని తెలిస్తే మా యూనియన్ వాళ్ళు నా ప్రాణాలు తీసేస్తారు—నన్ను ప్రలోభ పెట్టకండి—" అన్నాడు శాస్త్రి ఎంత చెప్పినా వాడు వినలేదు అక్కడేఉన్న మరో అయిదారుగురు రిక్షావాళ్ళను కూడా అడిగి చూశాడు. సందిత ఆ బజార్లో చాలా పలుకుబడి సంపాదించిందని శాస్త్రికి అర్థమయింది

అతను దిగులుగా సందితను సమీపించాడు

"ఏంచేసివచ్చావు? నీ వాటంచూస్తే రిక్షా వాళ్ళను బేరమాడి వచ్చినట్లు కనబడుతోంది-" అన్నది సందిత

"అబ్బే-అదేంలేదు. నేను నా రిక్షావాడి గురించి వాకబుచేశాను ఏమయిందో వాడి జాడ ఎక్కడా లేదు"- అన్నాడు శాస్త్రి.

శర్మ ప్రశ్నార్థకంగా శాస్త్రి వంక చూశాడు తమ ఋణం తీర్చుకోవాలని సరదాపడిపోతున్న ఆ రిక్షావాడిని చూడాలని అతనూ సరదాపడ్డాడు శాస్త్రి వుద్దేశ్యమేమిటో అతడికి అంత బాగా అర్థంకాలేదు


సందిత వాళ్ళిద్దర్నీ బజారంతా తిప్పింది. రెండు గోనెసంచులూ నింపింది. ఒక సంచీ శాస్త్రికి, ఒక సంచీ శర్మకు! ఇద్దరూ వాటిని భుజాలమీదకు ఎక్కించారు ముందు సందిత . . ఆ వెనక వాళ్ళు. .

నీటుగా, దాబుగా ఉన్న ఓ ఇద్దరు యువకులు- భుజాలమీద కూరల బస్తాలు వేసుకుని—సందిత వెనక నడుస్తూంటే ఆ దృశ్యం చూడముచ్చటగా ఉంది శాస్త్రి, శర్మ మటుకు- తమ ముఖాలు ప్రజల

కళ్ళబడకుండా దాచుకున్నా.
దారిలో ఎవరో నందితను పలకరించారు
"మీ అబ్బాయిలా?"
"మా అబ్బాయిలకింత బుద్ధికూడానూ... ఒకప్పుడు మా పొరుగున ఉండేవారు తెలివైనవాళ్లు మర్యాదస్తులు. ఏపనిచేయడానికీ నామోషీపడరు..." అంటూ నందిత శాస్త్రి, శర్మలను ఆకాశానికెత్తేసింది. కానీ భుజంమీద బరువు వాళ్ళను భూమిలోకి కృంగదీసేస్తోంది.
"అలాగా-ఓసారి మా ఇంటికి పంపిస్తారూ?" అన్నదామె.
"దేనికి?"
"మా యింటి కొట్టు గదిలో ఎలక చచ్చిన వాసన వస్తున్నది. వారం రోజుల్నించి పనిమనిషి రావడంలేదు ఇంట్లో ఎవ్వరూ ఆ గది శుభ్రంచేయడానికి ఒప్పుకోవడం లేదు. మగ పిల్లలకు నామోషీ – ఆడ పిల్లలకు అసహ్యం ఆయనకు చిరాకు, నాకు భయం-" అన్నదామె
"నీకేం భయంలేదు. వీళ్లు నేను గీచిన గీటు దాటరు. నేను పంపిస్తాను–" అన్నది నందిత.
అవతలామె పేరు కృష్ణవేణి. మనిషి యాభైకి పైబడిన దానిలా ఉంది ఆమె ఎంతసేపూ ఆడపిల్లల పెళ్ళిళ్ళగురించే మాట్లాడుతోంది అందువల్ల ఆమె ఇంట్లో పడుచుపిల్లలున్నారని శాస్త్రి, శర్మలకు అనిపించింది. ఆమెతో వెళ్ళాలనే వాళ్ళు అనుకున్నారు.
కృష్ణవేణి నందితతోపాటు వచ్చి వాళ్ళను తన ఇంటికి తీసుకుని వెళ్ళింది. గుమ్మంలోనే ఆడపిల్లలిద్దరూ ఎదురయ్యారు వాళ్ళకు. ఒకమ్మాయికి ఎనిమిది, మరో అమ్మాయికి పది–ఏళ్లుంటాయి
"ఈ పిల్లల పెళ్ళిగురించేనా మీరుమాట్లాడింది?" అన్నాడు శాస్త్రి.
"అవును-నాకు ముందుచూపు ఎక్కువ." అన్నది కృష్ణవేణి.
"హతోస్మి-" అనుకున్నాడు శర్మ,
ఇద్దరూ కొట్టు గదిలోకి వెళ్ళారు వాసన భరించడం కష్టంగా ఉన్నది వాళ్ళకు అయినా భరించి గదిని శుభ్రం చేశారు అప్పుడు వాళ్ళకు దొరికింది ఒకమూల. చచ్చిన ఎలక, ఆ పక్కనే ఒక మనిషి చెయ్యి కూడా ఉన్నది!

○ ○ ○

"మన కష్టానికి తగిన కూలి దొరికింది-కానీ ఈ చేతిని ఏం చేసుకుంటాం?" అన్నారు శర్మ.
"కృష్ణవేణి ఈ చేతిని చూసి హడలిపోయింది. తక్షణం ఇది పట్టుకుని ఇంట్లోంచి పొమ్మని వేడుకుంది. దీన్ని ఏం చేయాలి?" అన్నాడు శాస్త్రి.
"అసలీ చేయి వాళ్ళింట్లోకి ఎలా వచ్చిందో?" అన్నాడు శర్మ.
"హత్య!" అన్నారు శాస్త్రి.
"అంటే హంతకుడెవరు?"
శాస్త్రి ఆలోచిస్తూ-" అసలు హతుడెవరో ముందు తెలుసుకోవాలి!" అన్నాడు.
ఇద్దరూ పార్కులో ఓ మూల కూర్చున్నారు. అప్పుడు గుడ్డలో చుట్టబడ్డ ఆ చేతిని పరీక్షగా చూశారు. చేతిమీద పచ్చబొట్టు ఉన్నది. ఎవడో రాజు!
వాడిపేరు రాజు. ఆ పేరు స్పష్టంగా చేతిమీద ఉన్నది.
"ఆ చేయి ఎవరిది? ఆ ఇంట్లోకి ఎలా వచ్చింది?"



"ఈ ప్రశ్నలకు సమాధానం తెలుసుకుని ఏం చేస్తాం?" అన్నాడు శర్మ.

"అయిడియా!" అన్నాడు శాస్త్రి.

"ఏమిటది?"

"మనింటి కెదురుగా ఇద్దరమ్మాయి లున్నారు గుర్తుందా రమ, ఉమ!"

"ఊ"

"ఈ చేతిని వాళ్ళింట్లో పడేద్దాం-"

"అప్పుడు-?"

"ఏం జరుగుతుందో నువ్వే చూస్తావు!"

ఇద్దరూ ఇంటికి వెళ్ళారు. అదృష్టవశాత్తూ ఎదురింటికి తాళం పెట్టి ఉంది. శాస్త్రి, శర్మ ఆ ఇంటిచుట్టూ ప్రదక్షిణం చేశారు. బెడ్రూం కిటికీ తలుపు తీసి ఉంది. శాస్త్రి తన చేతిలోని చేతని కిటికీ లోంచీ గిరవాటు పెట్టాడు.

ఇద్దరూ ఇంటికి వెళ్ళిపోయారు.

"ఏం జరుగుతుందంటావ్?" అన్నాడు శర్మ.

"ఆడపిల్లలిద్దరూ ఇంట్లోకి రానీ- అప్పుడేం జరుగుతుందో చూడు!"

"ఏం జరుగుతుందో ముందు నువ్వే చెప్పు. నీ ఊహాశక్తి ఎంత గొప్పదో నేను చెబుతాను-" అన్నాడు శర్మ.

"నా ఊహాశక్తి గొప్పతనానికి నీ సర్టిఫికెట్ అవసరం లేదు కానీ- ఇప్పుడు టైమెంతయింది?" అన్నాడు శాస్త్రి.

"వాచీ చూడకుండా ఊహించి చెబుతాను" అన్నాడు శర్మ. "అసలు నీ కిప్పుడు టైమెందుక్కావలసొచ్చిందో చెప్పు-" అన్నాడు.

"ఆ ఉమ, రమలు- ఇప్పుడిప్పుడే ఇక్కడికి రారేమోనని అనుమానం కలిగింది నాకు-" అన్నాడు శాస్త్రి.

"ఎందుకని?"

"నువ్వు గమనించావో లేదో- ఈ మధ్య వాళ్ళు రోజూ రాత్రి ఎనిమిది దాకా ఇంటికి రావడం లేదు-" అన్నాడు శాస్త్రి.

(సచిత్ర మాసపత్రిక)


యాజమాన్యం, తదితర వివరాలు

ఫారం 4 (8వ నిబంధన ప్రకారం)

ప్రచురణ స్థలం	:	హైదరాబాదు
ఎంత కాలానికొకసారి	:	నెలకొకసారి
ముద్రాపకుని పేరు	:	పి. రామకృష్ణ
జాతి	:	భారతీయుడు
విలాసం	:	1-8-4/1/1 చిక్కడపల్లి, హైదరాబాదు-500 020.
ప్రకాశకురాలి పేరు	:	శ్రీమతి వి. లీలావతి
జాతి	:	భారతీయురాలు
విలాసం	:	1-8-519/11 చిక్కడపల్లి, హైదరాబాదు-500 020.
సంపాదకురాలి పేరు	:	శ్రీమతి వి. లీలావతి
జాతి	:	భారతీయురాలు
విలాసం	:	1-8-519/11, చిక్కడపల్లి, హైదరాబాదు-500 020.
పత్రిక యజమానురాలు	:	శ్రీమతి వి లీలావతి

పై విషయాలు నాకు తెలిసినంతవరకు వాస్తవమేనని తెలియజేస్తున్నాను.

1-3-84 హైదరాబాదు (సం) వి. లీలావతి



"అంతవరకూ ఏం చేస్తున్నారు"

"సేల్స్ గరల్స్..."

"ఎక్కడ?"

"భారతీ క్లాత్ హౌస్‌లో!"

శాస్త్రి నెమ్మదిగా- "ఆ చెయ్యి చూశా రంటే పడుచులద్దరూ మనింటికే పరుగున వస్తారు. రమ ఇక్కడే ఉండిపోతుంది. నువ్వూ ఉమా కలిసి వాళ్ళింటికి పోదురు గాని..." అన్నాడు

"నేను వెళ్ళను. నువ్వే వాళ్ళింటికి వెళ్ళు"

"ఏం?"

"ఆ యింట్లో ఓ ముసల్ది ఉంది-"

"వ్వాట్?" ఆశ్చర్యపడ్డాడు శాస్త్రి- "నే నెప్పుడూ చూడలేదే!"

"ఆ యింటికేసి ఎప్పుడు చూసినా నాకా ముసల్దే కనబడుతుంది. అందుకే ఆ యింటికేసి చూడ్డం మానేశాను. నా అనుమానం నీకూ ఆ ముసల్దే కనబడుతోందని. ఇందాకా నందితను చూసి పడుచుపిల్ల అనుకున్నట్లు"

"ఏయ్ శర్మా! అనవసరంగా నా మీద అభాండాలు వేయకు. నందిత పడుచుపిల్ల అని వెనుకనుంచి చూసి ఇందాకా నాతో పాటు నువ్వూ పొరబడ్డావు. అవునా, కాదా?"

"అవన్నీ- ఇప్పుడెందుకు- రమ, ఉమ మనింటికి పరుగున వస్తే- ఉమ ఇక్కడే ఉండిపోతుంది. నువ్వూ, రమా కలిసి ఆ ఇంటికి వెళ్ళండి-"

"మరి ఆ ఇంటిలో ఓ ముసల్ది ఉందన్నావు..."

"అందుకే..."

"అవునూ- ఇప్పుడా ముసల్ది ఏమయిం దంటావ్?" అన్నాడు ఉలిక్కిపడి.

"అవును... ఇల్లు తాళం వేసి ఉంది. ఆ ముసల్ది ఏమై ఉంటుంది?"

"ముసల్ది ఆరోగ్యంగా ఉందా!" అనడిగాడు శాస్త్రి

లేదు..." అన్నాడు శర్మ. "ఆవిడ ఆరోగ్యంతో మనకేం పని."

"ఆవిడ ఆరోగ్యవంతురాలు కాదనుకో- వాళ్ళావిడను ఇంట్లోనే వదిలి తాళంపెట్టి బయటకు వెడుతూ ఉండి ఉండవచ్చు."

శర్మ ఉలిక్కిపడి "అయితే మనం విసిరిన చెయ్యి ఆ ముసలావిడ కళ్ళబడిందేమో?" అన్నాడు.

శాస్త్రి కూడా కంగారు పడ్డాడు. "అనుకున్న దొకటి...అయినది ఒకటి..."

"ఇప్పుడేం చేయాలి?.... ఆవిడ ఆచెయ్యి చూసి జడుసుకుని ఇంట్లోంచి బయట పడే దారిలేదు- గుండెలవిసిపోయి..."

శాస్త్రి చటుక్కున లేచి "తప్పు మనది... దాన్ని వెంటనే సరిదిద్దుకోవాలి..." అన్నాడు.

"ఏంచేద్దాం?"

"ఆ ముసలావిడ ప్రాణాలు రక్షించాలి"

మిత్రులిద్దరూ లేచారు. ఇంటి తలుపులు తీద్దామనుకోగా ఈలోగా ఎవరో తలుపు తట్టారు. శర్మ వెళ్ళి తలుపు తీసి హతాశుడై పోయాడు.

ఎదురుగా నందిత ఆ వెనుకనే కృష్ణవేణి ఇద్దరూ గదిలోపకు వచ్చేశారు

శర్మ ఏదో అనేలోగానే "ఆ చెయ్యేం చేశారు బాబూ!" అన్నది కృష్ణవేణి.

"అవతల పారేశాం-" అన్నాడు శాస్త్రి చిరాగ్గా.

"కొంపముంచేశారు" అన్నది కృష్ణవేణి.

ఏదో అనబోయి ఆగిపోయాడు శాస్త్రి.

"ఆ చెయ్యి కావాలి— అర్జంటుగా—" అన్నది కృష్ణవేణి.

"ఆ చెయ్యి గురించి ఇప్పుడే తెలిసింది. ఇచ్చాడట. ఇంట్లో వాళ్ళెవరికీ చెప్పకుండా వారం రోజులు- చెప్పి మరో వారం రోజులూ అది ఇంట్లో ఉంచుకుంటే- మాకు శుభయోగం ప్రారంభమవుతుందట. ఆ విషయం నాకేం తెలుసూ! ఇప్పుడే ఆయన ఇంటికి వచ్చి ఈ విషయం చెప్పారు. నేను నందిత గారింటికి వచ్చి అక్కణ్ణించి మీ అడ్రసు తెలుసుకుని ఆవిణ్ణి కూడా వెంటబెట్టుకుని ఇలా వచ్చాను-" అన్నది కృష్ణవేణి.

'మనిషి చెయ్యి ఆ సన్యాసికెలా వచ్చింది? హత్యచేసి ఉండాలి. హత్యచేసిన వాడు హంతకుడు... హంతకుడంటే నేరస్థుడు... నేరస్థుడిచ్చిన వస్తువు దాచారు మీరు...అది పెద్ద నేరం...'

శాస్త్రి ఇంకా ఏదో అనబోతుండగా-

"ఈ మాత్రం సందేహాలు నాకూ వచ్చాయి. ఆయన అన్నీ చెప్పారు. ఆ సన్యాసి హంతకుడు కాడు. ఆయన మా ఆయన కిచ్చింది మనిషి చెయ్యి కాదు. శవం చెయ్యి. అదే శవం కాలు ఒకటి పోలీస్ కమిష్నర్ గారికి కూడా మంత్రించి ఇచ్చాడట..." అన్నది కృష్ణవేణి.

శాస్త్రికి ఇంక మాట రాలేదు. పోలీసులు కూడా తమకు మేలు జరుగడం కోసం మంత్రించిన శవాల మీద ఆధారపడితే ఇంక నేరాల నెవరాపగలరు?

"ఆ చెయ్యి పోయించండి-" అన్నాడు శర్మ.

"ఎలా పోయింది? ఎక్కడ పోయింది!" అంది కృష్ణవేణి.

"ప్రశ్నలు తరవాత- మీరు చాలా బుద్ధిమంతులు. త్వరగా వెళ్ళి ఆ చెయ్యి

ఎక్కడ పాగేశారో అక్కణ్ణించి తీసుకు రండి-" అంది నందిత.

"బాబూ- ఇప్పుడా చెయ్యికోసం నీకాళ్లు పట్టుకోమన్నా పట్టుకుంటాను. మా ఆయన ఆ చెయ్యిలేకుండా ఇంటిలో అడుగుపెట్టొద్దన్నారు.-" అన్నది కృష్ణవేణి

అతడి జేబులో మారుతాళాల గుత్తి ఉన్నది. దానిని ఉపయోగించి ఇద్దరూ ఎదురింటిలో ప్రవేశించారు. తిన్నగా బెడ్రూంవైపు నడిచారు. అక్కడ గదిలోనికి తొంగిచూసి నివ్వెరపోయారు. బెడ్రూంలో మంచంమీద ఓముసల్దిపడు కొని ఉన్నది. ఆమెపైన ఒక మొండి చేయి పడివున్నది. ముసలిదానిలో చలనంలేదు.

"చచ్చిపోయింది-" అన్నాడు శాస్త్రి.

'చచ్చిపోయిందా- మనం చంపేశామా?"

"అవన్నీ తర్వాత ఆలోచిద్దాం ముందా చెయ్యి తీసుకునివెళ్ళి కృష్ణవేణికి అందించాలి. ఈచెయ్యి చూసి జడుసుకుని ముసల్ది చనిపోయి ఉంటుంది" అన్నాడు శాస్త్రి.

○ ○ ○ ○ ○

"ముసల్దివాళ్ళ కేమవుతుందో?" అన్నాడు శర్మ.

"వాళ్లు అనాధ శరణాలయం పక్షులు. ముసల్ది వాళ్ళకు చుట్టం కావడానికి వీల్లేదు" అన్నాడు శాస్త్రి.

"ఏది ఏమైనా ఆమెకూ వాళ్ళకూ ఏదో అనుబంధముండి తీరాలి. లేకుంటే వాళ్ళామెను తమతో ఉంచుకోరుకదా!" అన్నాడు శర్మ.

"నిష్కారణంగా మనవల్ల ఆ ముసల్ది చచ్చిపోయింది. వాళ్ళింటికిరాగానే ఆవిడకోసం ఎంత గోల చేస్తారో ఏమో?"

రు. 25,000 బహుమతులు గెలవండి. ఎంట్రీ ఫీ లేదు! ఉచిత పోటీ

10	15	8
9	11	13
41	7	12

(మాదిరి మొత్తం : 33)


మొదటి బహుమతి : రాజ్‌దూత్ మోటార్ సైకిల్, కలర్ టి. వి, లేక- 7000 రు. రొక్కం. (ఏదో ఒకటి)

కన్సొలేషన్ బహుమతి: 101 మిక్సర్ కమ్ గ్రైండర్ సగం ధరకే వ్యాపార అభివృద్ధి పథకంపై. ప్రమోటర్లదే తుది నిర్ణయం.

కాగితంపై 9 ఖాళీ గళ్లకు పై విధంగా గీయండి. 8 నుంచీ 16 వరకు అంకెలని వుపయోగిస్తూ, ఎటు కూడినా మొత్తం 36 రావాలి. ఒక అంకె ఒకసారే వుపయోగించాలి. మొదట చేరిన ఎంట్రీకి రిస్ట్ వాచీ బహుమతి. 15 రోజులలోగా ఎంట్రీలు చేరాలి.

NEWYORK TRADERS (721) Post Box No. 5382, Delhi-110053.

అన్నాడు శాస్త్రి.
"ముందు వాళ్ళ రియాక్షన్ చూద్దాం. దాన్నిబట్టి మనం వాళ్ళకెలా సాయ పడాలో నిర్ణయించుకుందాం" అన్నాడు శాస్త్రి. మిత్రులిద్దరూ ఎదురింటివేపే చూస్తూ కూర్చున్నారు. రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో రమ, ఉమ ఇంటికి వచ్చారు. తలుపు తాళం తీసుకుని వెళ్ళారు.
"సరిగ్గా అయిదునిముషాల్లో వాళ్ళు కంగారుగా బయటకు వస్తారు" అన్నాడు శర్మ.
"అయిదు కాదు ఆరు..." అన్నాడు శాస్త్రి.
"ఎందుకని?"
"నువ్వు అయిదని ఎలా చెప్పగలిగావు అలాగే ఆరు అన్నాను నేను..."
"సరే చూద్దాం ఎవరి ఊహ నిజమౌతుందో!"
టైము సరిగ్గా ఆరు నిముషాలు కాగానే శాస్త్రి తలెత్తి చూశాడు. అప్పటికీ ఎదురింటి తలుపులు తెరుచుకోలేదు.
"వెధవ్వాచీలు..." అన్నాడు శర్మ.
"అటు చూడు..." అన్నాడు శాస్త్రి. శర్మ అటు చూశాడు. సరిగ్గా అప్పుడే ఎదురింటి కిటికీ తలుపులు మూసుకున్నాయి.
"అరే- ఆశ్చర్యం... ఆ ఆడపిల్లలింకా పడకగదికి వెళ్ళ లేదా- ఎంత ధైర్యంగా తలుపులు వేసేసుకుంటున్నారు?" అన్నాడు శాస్త్రి.
"ఛీ- నేను ఆశ్చర్యపడింది అందుకు కాదు" అన్నాడు శర్మ.
"మరి-?"
"ఆ కిటికీ తలుపులు వేసిందెవరో నువ్వు చూడలేదా"
"లేదు-"
"ఆ ముసల్ది..."
శాస్త్రి కెవ్వుమన్నాడు. అతడు తమాయించుకున్నాక శర్మ నెమ్మదిగా-
"నేను, ఉమ ఇక్కడే ఉండిపోతాం. నువ్వు రమతో కలిసి వాళ్ళింటికి వెళ్ళు-" అన్నాడు.
"ఇప్పుడు నువ్వు శృంగారం గురించి ఆలోచిస్తున్నావా?"
"అది కాదు- మంచంమీద ముసల్ది నిజంగానే చచ్చిపడుంది. అందులో ఏమీ సందేహం లేదు-"
తక్షణం వెళ్ళి నిజం తెల్సుకుని రావాలని ఇద్దరు అనుకున్నారు. అనుకున్నదే తడవుగా ముందుకు వెళ్ళి ఎదురింటి తలుపు తట్టారు.
"ఎవరూ?" అన్నది ఓ కంఠం.
"నేను శాస్త్రిని..." అన్నాడు శాస్త్రి. కొద్ది క్షణాల్లో తలుపులు తెరుచుకున్నాయి రమ చిరాగ్గా వాళ్ళిద్దరి వంకా చూసి-
"ఇలా రాత్రివేళ ఆడపిల్లల ఇంటి తలుపులు తడితే- ఇరుగూ పొరుగూ ఏమనుకుంటారు?" అన్నది.
"ఈ ఇంట్లో ఓ ముసల్ది ఉన్నదని శర్మ అంటాడు శవం ఉందని నేనంటాను. నిజం తెల్సుకోవడం కోసం ఈ యింట్లోకి వచ్చాం. మేము రావడం ఎవరు చూడలేదు..." అన్నాడు శాస్త్రి. ఆ మాటలు వింటూనే రమ తలుపులు వేసి- "శవం ఉన్నదని ఎవరు చెప్పారు. మీరు చూశారా?" అన్నది ఇద్దర్నీ ఉద్దేశించి.



“నేను చూశాను. పరీక్షించాను ...” అంటూ శాస్త్రి జరిగింది క్లుప్తంగా చెప్పాడు.

“అయిపోయింది. అంతా అయిపోయింది...” అంది రమ వెంటనే ఏడుపు కంఠంతో.

“ఏమయింది?” అన్నాడు శర్మ కంగారుగా.

“ఆ శవం గురించి ఎవరికీ తెలియకూడదనుకున్నాం, మొదటి రోజునే మీరు పట్టేశారు. ఇంక మాకు అదృష్టం లేదు...” అన్నది రమ దిగులుగా.

ఆ శవాన్ని వాళ్ళకు ఓ సన్యాసి ఇచ్చాడట. అది మంత్రించబడ్డ శవమట. వారం రోజులు ఉంచుకుంటే వాళ్ళ జాతకాలు మారిపోతాయట. కానీ ఇంట్లో శవం ఉన్నట్లు వాళ్ళకు తప్ప ఇంకెవ్వరికీ తెలియకూడదట.

“తెలియకుండా ఎలా ఉంటుంది? శవం వాసన వేయదూ?” అన్నాడు శర్మ.

మళ్ళీ ముసల్ది ఎలా వచ్చింది. “శర్మ పొరపాటుపడి ఉండాలి...” అంటూ అప్పుడే అక్కడికి ఓ ముసల్ది ప్రవేశించింది.

“సన్యాసి దానికేవో పసరులు పూశాడు. వాసన వేయదట. దీనికి మేము వెయ్యి రూపాయలు చెల్లించాం. అతిరహస్యంగా నిన్న ఓ రాత్రివేళ ఆయన ఇది మా ఇంటికి చేర్చాడు ...” అన్నది రమ.

“మరైతే నీ యింట్లోని ఆ ముసల్ది ఎవరూ? మేము ఇంట్లో శవం చూశాము. అప్పుడు ఇంకెవ్వరూ లేరు. ఆ తర్వాత మీరిద్దరూ లోపలకు అడుగు పెట్టారు.”

మిత్రులిద్దరూ ఆమెవంక ఆశ్చర్యంగా చూస్తుండగా— ఆమె తల మీద విగ్గునూ, ముఖానికున్న మాస్కునూ తొలగించి ఉమగా మారిపోయింది.

“ఇద్దరం ఆడ పిల్లలం. అందుకని ఈ ఇంట్లో ఓ ముసల్ది ఉన్న భావం కలిగించడం కోసం నేను వీథివైపు వచ్చేటప్పుడు ఇలా కనబడుతూ ఉంటాను. అందుకే మా జోలికి ఎవరూ రావడంలేదు....”

అన్నది ఉమ.

"అయితే ఒక ఉపాయం" అన్నాడు శాస్త్రి. తను రమవైపు నడుస్తూ "శవం ఇంటిలో ఉన్నట్లు మీ ఇద్దరికి తెలుసు. మేమూ మీవాళ్ళమైతే మనమంతా ఒక్కటే కదా- అందుకని ఈ వారం రోజులూ మనం కలసిమెలిసి ఏకకుటుంబంగా జీవిద్దాం. ఆ విధంగా మీకూ మాకూ ప్రయోజనం సిద్ధిస్తుంది-"

"ఈ వారం రోజులూ కుదరదే- కనీసం మనం నెల రోజులైనా ఆగాల్సుంటుంది రిజిస్ట్రాఫీసులో పెళ్ళి చేసుకోవాలంటే! లేదా గుళ్ళో పెళ్ళితో సరిపెట్టుకుందామన్నా లగ్గ సరి రోజులు- కనీసం రెండు వారాలు ఆగాలి..." అన్నది ఉమ వెంటనే.

శాస్త్రి కోపంగా- "చరిత్రలేని మీ వంటి వాళ్ళు కూడా పెళ్ళిళ్ళ గురించి మాట్లాడితే మా బోటి బ్రహ్మచారులే మైపోవాలి?" అన్నాడు.

"చరిత్ర గురించి మాట్లాడేరంటే మిమ్మల్నిద్దర్నీ చరిత్రలోకి పంపించేసి- మీ శవాన్ని ఆ సన్యాసికి అమ్మేసి చెరో వెయ్యీ సంపాదించుకుంటాం-" అన్నది రమ కోపంగా.

"మీరు చెప్పిన సన్యాసి దగ్గరకే నేనూ వెళ్ళాను. ఆయన నాకో శవం వేలు ఇచ్చి జేబులో ఉంచుకుని తిరిగితే- ఆడపిల్లలు దాసోహం అంటారని చెప్పాడు. అందులోని నిజం పరీక్షించాను. అంతా అబద్ధమని ఇప్పుడే తేలిపోయింది. నా మాట విని మీరు మీ ఇంట్లో శవాన్ని వదుల్చుకోండి" అన్నాడు శాస్త్రి.

"అంటే నువ్వూ నాకులాగే చెప్పకుండా ఆ సన్యాసి వద్దకు వెళ్ళి మంత్రించి వేలు తెచ్చుకున్నావన్నమాట-" అన్నాడు శర్మ తన జేబులోంచి వేలుతీస్తూ.

మిత్రులిద్దరూ ఆశ్చర్యంగా ఒకరినొకరు చూసుకుని-" ఇక మీదట మన మధ్య రహస్యాలుండనే కూడదు-" అనుకున్నారు. వాళ్ళిద్దరూ వెళ్ళబోతూంటే- "ప్లీజ్-ఆ శవాన్నెలా వదుల్చుకోవాలో చెప్పరూ?" అన్నారు ఆడపిల్లలిద్దరూ.

ఆ శవం సగౌరవంగా స్మశానంలో తగులబెట్టబడింది. ఆ యింట్లో ఓ ముసల్ది ఉంటున్న విషయం చాలా మందికి తెలుసు అంతా ముసల్దే పోయిందనుకున్నారు.

అటుపైన రమ ఉమల ఇంటిలో ఏ ముసల్దీ కనబడలేదు. అయినా అవసరం లేదు శాస్త్రి, శర్మ ఆడపిల్లల్ని అర్థం చేసుకొందుకు ప్రయత్నిస్తూ ప్రస్తుతానికి వాళ్ళకు తిరుగులేని అంగరక్షకులుగా ఉంటున్నారు.

Edited & Published by V. Leelavathy Raghavaiah at 1-8-519/11 Chikkadapalli, Hyd-20. & Printed by P. Ramakrishna at Ragha Printers 1-8-4/1/1, Chikkadapalli, Hyderabad-20.

ఉచితం!



ఆకర్షణీయమైన
దువ్వెన
ఈ ప్రత్యేక ప్యాక్ పై



నైసిల్
తెచ్చుకోండి
చెమటకాయల బాధ
మరిచిపోండి

స్టాకు పరిమితం,
నిర్ణీత స్థలాలలో
మాత్రమే లభ్యం

మంచి ఆరోగ్యానికి
మూలస్థానం
గ్లాక్సో

HTB GLL 109(



త్ర మనోభావాలకు అందమైన భాషలు ఎన్నెన్నో.
ందులో విమల్ ఒకటి.

చీరలు
జార్జెట్ • షిఫా
వాయిల్ • టిష్యూ